TELUGU

VOLUME THIRTY THREE

# The Voice of Truth

# సత్యవాణి

## International


మోసికొనుపోతగు గ్రంథాలయము
పేజీ. 13

సంపూర్ణ సూర్య గ్రహణము
పేజీ. 28

నేడు రేపటికి నిన్నయగును
పేజీ. 30

సంఘు చరిత్రావలోకనము
పేజీ. 44

ఆరాధన అనగా యేమి?
పేజీ. 63





వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, తూ॥గో॥జిల్లా., ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

ఒక్క మాట :

"యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను"

## STAFF :

***Editors*** : Jerry Bates
Louis Rushmore

***Layout Editors*** : Betty Burton Choate

***Typesetting*** : Akash Printers

***Computer Consultant*** : Joshua Gootam

***Promotion*** : Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon

***Associate Editors for Foreign Editions*** :
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand

## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
Woodson
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam

The Voice of Truth International is published by Churches of Chirst, under the non-profit World Evangelism Foundation, U.S.A.

**వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్**

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***

Reader'srequests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.

**THE CHURCHES OF CHRIST SALUTE YOU (Romans 16:16).**

## VOICE OF TRUTH INTERNATIONAL VOLUME - 33

# విషయ సూచిక


**బైబిలు**

మోసికొనుపోతగు గ్రంథాలయము 13

బైబిలు 19

సర్వ సంపూర్ణమైనది. 21

బైబిలు అనబడు ఈ గ్రంథము 23

సర్వ సత్యము బయలుపరచబడినది. 25

119వ దావీదు కీర్తన 90

**దేవుడు**

దేవుని ఉనికి యొక్క ప్రత్యక్షత 83

దేవుడు మనకు తోడు 27

సంపూర్ణ సూర్య గ్రహణము 28

నేడు రేపటికి నిన్నయగును 30

దేవుని నేనెందుకు నమ్ముదును? 81

**యేసు క్రీస్తు**

ఆయన కనబడెను 32

భిన్నమైన యేసు 34

యేసును వెంబడించుట 36

యేసు చనిపోగా యేమి జరిగెను? 80

ఒకడు యేసు ప్రభువును ఎట్లు స్వీకరించును? 38

**క్రీస్తు సంఘము**

మొదటి క్రీస్తు సంఘము 40

సంఘ చరిత్రావలోకనము 44

సంఘములన్నీ మంచివేనా? 48

భేదమును వివేచించుట 50
ద్రాక్షావల్లి, తీగెలు 52
సువార్త 84
క్రీస్తు బోధలో నిలిచి యుందము 85

క్రైస్తవ జీవితం

క్రైస్తవుడెవరు? 55
వాక్యమును ప్రకటించుట 86
మంచి సలహా 87
సువార్తతో వెళ్ళు 88
క్రైస్తవుడని పేరునుబట్టి ఏకమవుదము 92
పెద్ద పేరు 89
ఇవి ఎవనికి లేకపోవునో...... 57
చిరకాలము నేను యెహోవా మందిరములో ... 59
ఆరాధన అనగా యేమి? 63
పరలోక రాజ్య పౌరులు 67

రక్షణ

ఒక సమరయ స్త్రీ యొక్క ప్రభావము 69
సమరయులు సువార్తకు లోబడుట 71
గారడీవాడైన సీమోను 73
సమరయులు 76
ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసిన యెడల ... 94

**Editorials**

Placing Membership 3
Would You Ask Jesus to Leave? 7
Letter to Parents 10



# Placing Membership

**Louis Rushmore**

Some accommodative language doesn't appear in Scripture despite corresponding to biblical topics. For instance, though the word "trinity" doesn't appear in the Bible, what it represents is certainly taught in the Holy Writ-God the Father, God the Son and God the Holy Spirit (Matthew 28: 19; Acts 2:32-33; I Peter I :2). The phrase "youth ministry" isn't in the Bible either, but many passages in both testaments address youth (Deuteronomy 6:2, 5-9; I Timothy 4: 12; 2 Timothy 2:22; Ephesians 6:4) - their responsibilities and especially parental responsibilities toward them.

"Placing membership" is another phrase that simply is absent from the pages of inspiration. Yet, it is apparent that each Christian has an obligation to a local congre-gation, as we will see. Someone converted by the Gospel might be assumed to be a new member of a local congregation of the Lord's church with which he or she has had contact leading up to his or her baptism. However, such an assumption or even knowledge of a member of the church moving into a community is not auto-matically acknowledged by either the individual or the local church.

It seems that some members of the church desire to get lost in the crowd and conceal themselves in anonymity when relocating to a new area of the country. Perhaps they want to be amenable to no eldership. They may consider themselves members at large - whatever that

may be - but it is not a biblically defensible position. Maybe this sort of Christian does not want to shoulder any responsibility that would be 'associated with a congregation. Brother Wayne Price refers to such ones as "suitcase Christians" (3), while brother Gus Nichols calls them "driftwood" (14).

Placing membership "... means to identify oneself with the local congregation. The phrase, of course, is not found in God's Holy and Divine Word, but the principle is certainly there" (Miller 4). In times past, the churches of Christ in America gave letters of recommendation to its members moving out of their communities, and churches of Christ entertaining the extension of membership to a new arrival from elsewhere would inquire of one's previous congregation. That was not only a prudent practice for those religiously enthusiastic about the practice of Christianity, but it was a biblically substantiated practice. We should be doing those things now, too.

If all members would follow such a policy, the first eldership would know that they were no longer. responsible for these sheep, while the second eldership would know that their job of watching after the welfare of their sheep was greater now. But at least both would know which sheep were in their flock! (Price 3).

In the first century, "often the disciples carried letters of commendation (Acts 18:27)" (Miller 4). "... Paul declared that some people need letters of commendation (2 Corinthians 3:1-3)" (Nichols 14). The apostle Paul, upon his first visit to Jerusalem following his conversion, needed a recommendation to the Jerusalem church. He found it in the person of Barnabas (Acts 9:26-27).

The apostle Paul was essentially attempting to place membership with the local congregation in Jerusalem. ***"And when Saul had come to Jerusalem, he tried to join the disciples; but they were all afraid of him, and did not believe that he was a disciple"*** (Acts 9:26 NKJV). "It is interesting that the word used in the original for 'cleave' in Matthew 19:5 is the same word used for 'to join' in Acts 9:26 and it means to 'become glued.' If Paul desired to 'become glued' to the local congregation, shouldn't we, as well?" (Miller 4).

Regarding Acts 9:26, brother Dub McClish noted, "This passage describes the attempt by Saul of Tarsus to 'place membership' with the Jerusalem Church ..." (677).

There are numerous additional biblical principles from which we can know that Christians **ought** to place membership with a local congregation. Brother Dennis Gulledge notices some of these in this following excerpt.

> What is meant by the expression "place membership" as it pertains to a local congregation? We must admit that we cannot find that expression in the Bible. It may be for this reason that some think it an unscriptural concept. Is it? In Romans 16: I, Paul wrote, "I commend to you Phoebe our sister, who is a servant of the church in Cenchrea." ... Her sphere of activity was "the church of Cenchrea." She did not represent the "church at large" or "the church universal." The church in Cenchrea was a congregation of God's people in a specific locality, being a harbor town nine miles west of Corinth .... Paul addressed the church at Philippi saying, "Paul and Timothy, servants of Jesus Christ, To all the saints in Christ Jesus who are in Philippi, with the bishops and deacons" (1:1). Saints are members who work together in that given locality. Bishops are elders or overseers ofthat local church (I Timothy 3: 1-7). Deacons are qualified servants in that congregation (I Timothy 3:8-10) .... Churches of Christ who have qualified men should have a plurality of elders overseeing the work of that congregation (Acts I :23; Titus I: 5). These bishops are to shepherd the local flock. They do not have jurisdiction over any other congregation (Acts 20:28) ... .Is placing membership in a local church necessary? It is indeed! Is it scriptural? Absolutely! The New Testament teaches that we are to be in a congregation, subject to the leadership of the elders, involved in that work and supportive of the Lord's cause in that place. (4-5).

**Acts 20:28** instructs elders to **shepherd** the flock that is among


them, but how can they do that if they are unsure who are the sheep for which they are responsible to God? The sheep have a responsibility to their elders (Hebrews 13:7), and the shepherds have a responsibility to give an account for those sheep (Hebrews 13:17) to the Chief Shepherd (I Peter 5:4). "...It's hard at times for them [elders] to even figure out WHO is in their flock, and who isn't" (Price 3).

Furthermore, "if there isn't some way of identifying who's in the local family and who is not, how can we appoint elders and deacons, select teachers ... ?" (Futrell 2). Afterall, church leaders and workers are supposed to be selected from among the members of a local congregation (Acts 6:3).

Placing membership, though the specific phrase is not in Scripture, is nevertheless most assuredly taught directly and indirectly. Placing membership is taught in so many words as well as in principle so that no Christian ought to be without membership in one ofthe churches of Christ.

## *God's Plan* for Saving Man

| | | |
|---|---|---|
| **Divine Love** | : | John 3:16 |
| **God's Grace** | : | Ephesians 2:8 |
| **Christ's Blood** | : | Romans 5:9 |
| **Holy Spirit's Word** | : | Romans 1:16 |
| **Sinner's Faith** | : | Acts 16:31 |
| **Sinner's Repentance** | : | Luke 13:3 |
| **Sinner's Confession** | : | Romans 10:10 |
| **Sinner's Baptism** | : | Acts 22:16 |
| **Christian's Love** | : | Matthew 22:37 |
| **Christian's Work** | : | James 2:24 |
| **Christian's Hope** | : | Roman 8:24 |
| **Christian's Endurance** | : | Revelation 2:10 |



# Would You Ask Jesus to Leave?

**Jerry Bates**

We read in Luke 8:26-39 of an interesting episode in the life of Jesus. Jesus and His disciples disembarked from a boat on the Sea of Galilee after spending a terror-filled stormy night during which the disciples thought they were surely going to die. However, Jesus spoke and calmed the winds and the seas. After arriving in the country of the Gadarenes, one of the first people they met was a man possessed by many demons. This man lived in the tombs and apparently possessed super-human strength, since he broke the chains with which people sometimes bound him. Jesus healed the man and allowed the demons to go into a herd of swine, which caused the herd, about 2,000 head (Mark 5: 13), to run off a cliff into the sea and drown.

While we might wonder why this occurred, who were the demons or have other questions, I want us to briefly look at the response of the people. After seeing what had occurred, we find that the people were afraid and wanted Jesus to leave the country. The Scriptures tell us that after the people saw the healed man sitting with Jesus, clothed and in his right mind, they were afraid (8:35, 37). They were not afraid of thousands of animals killing themselves. They were not afraid of a demon possessed man who lived naked in the tombs, However, what did frighten them was this possessed man clothed and in his right mind (8:35). What frightened them was that this man who was evil, became good, What frightened them was the

holy, not the unholy. As a matter of fact, they were so afraid they wanted Jesus to leave. There is no mention of any rejoicing over the good fortune of the healed man. No mention appears in the text of any amazement at the great rower of Jesus.

We might think that the people would rejoice over the rower of Jesus even over the evil spirits. Likely, this man was not the only demon rossessed man. Almost certainly, there were many people amicted with various ailments; however, Instead of bringing their sick to Jesus, they asked Him to depart (8:37).

While most would find these actions completely inexplicable, this should not surprise us. Unfortunately, this is how mankind usually responds to God and His righteousness. In the Garden of Eden, Adam freely walked with God until he and Eve sinned. The Jewish leaders wanted to kill Jesus, even though He had done nothing wrong. Jesus was condemned because He spoke against the evil of the religious people andspoke of God's love and forgiveness for everyone.

The same is true even in our modem world. We have become too comfortable with evil. Societies around the world are filled with violence, drug and alcohol abuse, broken homes, and diseases caused by immorality. Yet, we do not blush and are not afraid. However, let someone write or speak out in the name of Christ or let him point out that sin is the problem and righteousness is the solution, and the community wants him to be quiet. He is castigated for being unloving and intolerant. The world is afraid of righteousness and wants the man of God to be quiet. Consequently, we as Christians are often afraid to speak against evil.

Even though Jesus obviously could have stayed in Gadara and forced the people to accept Him. He did not do that. He willingly left, but He did not leave without a witness. The man who had been healed begged to go with Jesus, but Jesus commissioned him to *"go and tell what great things the Lord has done/or you"* (Luke 8:39). He traveled throughout the whole province of Decapolis publicizing his good news. Apparently, this man was very successful in his preaching, because sometime later, Jesus returned to the region, and this time, the people were eager to hear Him (Luke 8:40).

We are today in a similar situation. Jesus has left the earth, but He has not left the world without a witness. No, we cannot personally tell what Jesus has done like the man in our narrative could. Nevertheless, we can and must tell the story of Jesus. Jesus has given us the Great Commission to go and preach the Gospel to every creature (Matthew 28:18-20; Mark 16:15-16). [fHis servants do not tell the story of the cross, who will?

Too often, Christians are intimidated by the world and are reluctant to tell others about what Jesus has done. I cannot imagine this man being intimidated. Undoubtedly, he spoke with enthusiasm and conviction. He had been suffering unimaginably, but now he was whole as a result of the power of Jesus. [ feel sure that everyone heard of his good fortune. We have not been suffering physically, but we all suffer something far more serious, the guilt and bondage of sin. Why are we reluctant to tell how we have been delivered from a fate far worse than this man's affliction? If we are reluctant to tell others, perhaps we pave failed to truly understand the meaning of Calvary. The demons who afflicted this man were terrified of the punishment that awaits them (James 2: 19). Without Christ, we all await the same fate. However, through Calvary, we have been set free. A proper understanding and appreciation of this gift should move us to tell the world about what Christ has done. May we all fulfill our commission as this man fulfilled his commission!





# A Letter to Parents

JC Choate

**Dear Daddy and Mother,**

Your children were given to you out of God's goodness and mercy. You did not have to do as Hannah did; you did not promise to give your child to God, but even so, that should be your aim.

It is your responsibility to ***"train up a child in the way he should go, and when he is old, he will not depart from it"*** (Proverbs 22:6). Do you realize that now, while they are young, 'the foundation for their lives is being built" The things they learn to do and to love now, they will do and love later. That is why it is so important we make religion such a major part of their lives so that if it were taken away, they would have only a shell left.

In so many cases today, both parents have full-time jobs outside the home. Do you feel that your work takes up so much time that you do not have any left to spend studying God's Word with your children? In the short evening hours there is dinner to prepare, laundry to be done, homework to be supervised, sports practice and activities that take large blocks of time, and on and on and on. Where is the time for heart-to-heart talks or for family Bible study? Which is more important? So many times the work can wait,"but that is not true with the children. They will grow lip and soon feel that they know all about life, but theirs are lives without real knowledge of God and dedication to Him. Then, your influence for good will be gone; you will have lost your

chance to raise a soul for God.

Who is to blame if a child is brought up in a home where religion is never mentioned except for Sundays and Wednesday nights (maybe), and then he goes unprepared to the worship services? Do you talk with your children about what they have learned in Bible class? Do you help them with memory verses? If there is a conflict between some school activity and an activity of the church, which is put first? Do you constantly talk with them about sports or some video game that they are playing, showing by your emphasis that those things are uppermost in your mind, and that their development in spiritual things is only incidental?

By your example and through heart-to-heart talks with them, do you teach your children that loving God and putting Him first must not only be their focus in life, but that it is their safeguard in the dangerous world in which they live? If they learn how important it is to live pure lives as teenagers, not to be involved with drugs or immoral relationships, they will be protected from many of Satan's temptations and the terrible consequences of falling prey to them. It is vital that Christian parents equip their children with a strong spiritual emphasis so that they will not be attacked and overcome by the worldliness all around them.

Are you, as parents, safe-guarding your children from becoming fiiends with others who will mfluence them in all the wrong ways? It is one thing if you, as parents, try to help your children aid troubled peers by allowing them to experience Christian homelife, taking them with your children to Bible classes and Bible camps, but don't let your children go unsupervised into their broken world. That lack of parenting can result in eternal disaster.

Are you teaching your children from an early age not only to always put God first in their lives but also to look toward marriage with one who is a faithful part of the Lord's church? Is it after the children grow to be men and women, marry unbelievers (many times) and finally, in numerous cases, drift away from God and the church that we realize our mistake? Oh, but then it is too late, and all our prayers, tears and regrets can seldom undo the eternal harm that

has been done. Yes, sometimes that non-Christian mate can be won to Christ, but often the opposite happens. The Christian's falling away from God will likely mean that their children, their children and their children will never be a part of God's family! How many generations may be doomed eternally because parents failed to teach their children of the grave importance of marrying only in the Lord?

Even in Christian homes, what percentage of children leave the church and God when they leave for college or go out on their own? Statistics say the number is about two-thirds, and only a small percentage of them ever come back. What reasons do they give for such monumental changes in their lives?

**First,** their exposure to religion has seemed shallow to them; so make sure that your children learn that dedication to God is the very heart of life.

**Second,** parents must combat the atheistic teachings children learn in school, that evolution and all of its lies are the answers to nullify every belief in God and the Bible. Evolution is a total lie, scientifically, but parents must study the subject thoroughly with their children so that they can be protected.

**Third,** sexual immorality promoted as "normal" in every form of entertainment and among their peers can become their way of life, too. Urgent teaching must be done to guard against this tragedy.


**Fourth,** their closest relationships may be in the world, not in the church. As a result, they go with the world.

So many times children do not realize how important religion is, and if the truth is not instilled in them while they are young, they may never be faithful Christians. So, for your children's sake and yours, won't you see to it that God is the central part of your home life? Remember, their souls are at stake.



# మోసికోను పోతగు గ్రంథాలయము
# (THE PORTABLE LIBRARY)

*- Joshua Gootam*



ప్రియ మిత్రులారా ! ఈ దినమున మనము మోసికొను పోదగు ఒక గ్రంథాలయమును గూర్చి నేర్చుకొనబోవు చున్నాము. మీరు ఎక్కడకు వెళ్ళినను మీ వెంట ఒక గ్రంథాలయమును మోసికొనుపోవుట వీలగునా? విజ్ఞాన పూరితమయిన గ్రంథములతో సమకూర్చబడినట్టినది గ్రంథాలయము గనుక అది ఎట్లు సాధ్యమగునో యని మీరు తలంచవచ్చును. అయితే బైబిలు అను ఒక పరిశుద్ధ గ్రంథము కలదు. అది దానికదియే ఒక గ్రంథాలయమై యున్నది. అది ఇహలోక సంబంధమైన విజ్ఞానముతో కాక పరలోక సంబంధమైన విజ్ఞానముతో కూడ నిండియున్నది. అయితే అది మోసికొను పోతగు గ్రంథాలయమని యెట్లనబడునో మనము ఇప్పుడు తెలిసికొందము.

## గ్రంథముల సంపుటి


బైబిలు అను పదమునకు 'గ్రంథము' అని యర్థము. అది నిజానికి అరువది ఆరు పుస్తకముల సంపుటియై యున్నది. మీరు బైబిలు అను పదమును తప్పక వినియే యుందురని నేను అనుకొను చున్నాను. ప్రతి క్రైస్తవుడు దానిని తనదిగా

చేసికొని, దాని ప్రకారము నడువ నెంచుకొనిన ఒక గ్రంథమిది. అది యించుమించు నాలుగు వేల సంవత్సర ముల కంటె పాతదైయున్నది. బైబిలుకు సాటియైన గ్రంథమీ ప్రపంచమందు లేదు. ఉండబోదు కూడ! అందున్న అరువది ఆరు పుస్తకములు పాత నిబంధన, క్రొత్త నిబంధనయని రెండు ముఖ్య విభాగము లుగా చేయబడినవి. చదువరులకు వీలుగ ప్రతి పుస్తకము అధ్యాయములుగను, అధ్యాయములు వచనములుగను విభాగింపబడినవి. కాలపరీక్ష లన్నిటి యందు ధృఢముగ నిలచినట్టి గ్రంథము బైబిలు. దాని తరువాత అనేక గ్రంథ ములు వచ్చి వెడలిపోయినను బైబిలు మాత్రము అట్లే నిలచి యున్నది. అది ఎన్నడును కాలమునకు భిన్నముగా లేదు.

## మానవుని తృష్ణ తీర్చును

బైబిలును దాని బోధనలను ఎరిగినవారు, దాని యందు బహుగా విశ్వాసముంచెదరు. మరియే గ్రంథము కూడ జవాబు చెప్పలేనట్టి కొన్ని మానవ సమస్యలకు బైబిలు జవాబులిచ్చుచున్నది. మానవుడు విమర్శనాత్మకమైనవాడు. అతడు విచారణ చేయువాడు. అందుకనే "నేనెవరిని?" "ఎక్కడ నుండి వచ్చితిని?" "ఎక్కడకు పోవుచున్నాను?" యని తన ఆలోచనల కతడు ఎల్లప్పుడు జవాబు కనుగొనాలని కాంక్షించుచూ యుంటాడు. ఒకడు ఇట్టి ఆలోచనలను తన జీవితాంతము వరకూ చేసినను జవాబు కనుగొనలేకపోవచ్చును. ఒకడు ప్రకృతిని దాని స్వభావమును పరిశోధించవచ్చును. అయినను తన ప్రశ్నలకు సరియైన జవాబును మాత్రమతడు ప్రకృతిలో కనుగొనలేడు. అయితే బైబిలు ఒక్కటి మాత్రమే మానవుని జన్మ, ఆది, అంతములను గూర్చి అతనికి చెప్పుచున్నది. అంతేకాదు, దినములు ఎంత చెడ్డవైనను చిరకాలము జీవించు కోరిక గలవాడు మానవుడు. చావు అనిన భయపడువాడు మానవుడు. అతని కోరికలు నెరవేరని యెడల, భూప్రాణు లన్నింటి కంటె నిరాశ చెందువాడు మానవుడు. అందుకే ఒకడు తన జీవిత కాలమంతయు దేవుని యెడల నమ్మక ముగా నున్న యెడల అతడు చనిపోయినను తిరిగి బ్రతుకునని బైబిలు బోధించుచున్నది.

మానవుని ప్రతి సమస్యకు బైబిలు నందు జవాబు కలదు. బైబిలు వంటి దివ్యమైన గ్రంథమును వ్రాయుట మానవునికి నిజముగా సాధ్యము కాదు. అందువలననే బైబిలును సమ్మతించు వారు అది దేవుని వాక్యమని నమ్ముదురు. నిజానికి అది దేవుని వాక్యమైయున్నదని బైబిలు తనను గూర్చి చెప్పుకొనుచున్నది. దానిని నలువది మంది పదహారు వందల సం॥ల కాలములో లిఖించినను, దాని లేఖకులు దాని గ్రంథకర్తలమని ఎన్నడు ఆరోపణ చేసియుండలేదు. నిజానికి వారందరు దేవుని మాటలను వ్రాసినట్లు



నుడివిరి. బైబిలును లిఖించినవారిలో యొకడగు పేతురు ఏమి చెప్పుచున్నాడో ఇప్పుడు విందము. "ఏలయనగా, ప్రవచనము ఎప్పుడును మనుష్యుని యిచ్ఛను బట్టి కలుగలేదు గాని, మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపించ బడిన వారై దేవుని మూలముగ పలికిరి" (2 పేతురు 1:21). అందువలననే బైబిలు విశ్వాసి అతడు విశ్వాసము వలన ఆది దేవుని వాక్యమై యున్నదని తను అంగీకరించుచున్నట్లు చెప్పును. ఏలయనగా "విశ్వాసమనునది నిరీక్షింప బడు వాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్న వనుటకు ఋజువునైయున్నది" (హెబ్రీ 11:1).

**లేఖకులు వేర్వేరు, తలంపు ఒక్కటే**

గనుక ప్రియ మిత్రులారా! అతని విశ్వాసము గ్రుడ్డిది కాదు గాని, అనేక పునాదులపై ఆధారపడినట్టిదై యున్నది. బైబిలు లేఖకులందరు ఒకే కాలము నందు జీవించినవారు కాదు. వారు వివిధ స్థలములలో, కాలములలో జీవించిన వారు. ఒకడు మరియొకడు వ్రాసినదానిని గాని, వ్రాయబోవు దానిని గాని ఎరిగి యుండలేదు. వారిలో కొందరు రాజులు, కొందరు గొర్రెల కాపరులు, కొందరు జాలరులు, ఒకడు వైద్యుడు, మరియొకడు ద్వేషింపబడిన సుంకరి. వారు వివిధ కోణముల ద్వారా అనేక అంశములను గూర్చి వ్రాసిరి. అయినను వారి వ్రాతలను మనము ఏకీభవించిన వారు ఒకే ఒక ముఖ్యాంశమును గూర్చి వ్రాసినట్లు అనగా పాపబంధకముల నుండి మానవుని విమోచనను గూర్చి వ్రాసినట్లు

తెలిసికొనగలము. అందేవిధమైన స్వవిరుద్ధ సంగతులు లేక బ్రహ్మాండమైన ఏకీభావము కలదు. దాని బోధనలను గూర్చి ఒకవేళ నేటి మానవులు తడబడ వచ్చునేమో గాని అది మాత్రము దేవుని వాక్యమే అయియున్నది. బైబిలు లేఖకులు విభిన్న కాలములలో జీవించినను, వారిని నడిపించిన "ఆత్మ" మాత్రము మార్పు లేనిదై యున్నదనుట నమ్మదగినది. అది దేవుని ఆత్మయే! ఏలయనగా వివిధ కాలములలో జీవించిన నలువది మంది పురుషులు దైవావేశము లేకయే అట్టి బ్రహ్మాండమైన ఏకీభావము గల గ్రంథమును తయారు చేయుట అసాధ్యము.

**విజ్ఞాన శాస్త్ర ప్రకారము, బైబిలు యదార్థమైనది.**

చాలా కాలము వరకు భూమి బల్లపరుపుగా నుండెనని ప్రజలు భావించిరి, 15వ శతాబ్దములో కొలంబస్ అనునతడు భూమి గుండ్రముగా నున్నదని చెప్పగా అతడు హేళన చేయబడెను. అటు తరువాత "మెజెల్లన్" అనునతడు భూమి చుట్టు పయనించిన తరువాతనే భూమి అంతరిక్షములో వ్రేలాడు నొక గోళమని జనులు విశ్వసించిరి. అయితే దీనికి కొన్ని వేల సంవత్సరములకు ముందే "దేవుడు భూమండలము మీద ఆసీనుడై యున్నాడు" అని ప్రవక్తయైన యెషయా బైబిలు నందు వ్రాసెను. (యెష 40:22). మహాజలముల మీద ఆయన (అనగా దేవుడు) "మండలమును నిర్ణయించెను" అని రాజైన సొలోమోను బైబిలు నందు లిఖించెను (సామె 8:27). భూమి గుండ్రముగా నున్నదని మనుషులు తెలుసుకొనుటకు కొన్ని వేల సం॥లకు ముందే ఈ సంగతులు బైబిలు నందు వ్రాయబడెనని మరచిపోకుడి.

అదే విధముగా భూమి దేనిపై ఆధారపడి యున్నది యను అంశమును గూర్చి కూడ అనేక సిద్ధాంతములుద్భవించెను. "అట్లాసు అనునతడు భూమిని తన భుజములపై మోయుచుండె నని కొందరు భావించిరి. మరికొందరు అయిదు ఏనుగులు దానిని మోయు చున్నట్లు తలంచిరి. అయితే "దేవుడు శూన్యముపై భూమిని వ్రేలాడదీసెను" అని బైబిలు చెప్పుచున్నది (యోబు 26:7). నేటికింకను మానవులు కనుగొనుచున్న వందల కొలది, అట్టి వైజ్ఞానిక సంగతులు ఈ గ్రంథమందిమిడి యున్నవి.

దూరదర్శిని సహాయము వలన ఖగోళ శాస్త్రము నేడు బహుగా అభివృద్ధి చెందినది. ఆకాశ నక్షత్రములు లెక్కింపనగునని ఒకప్పుడు మానవులు తలంచిరి. అయితే ఈ దూరదర్శిని సహాయము వలన ఆకాశ నక్షత్రముల సంఖ్య లెక్కింపతరము కాదని ఋజువైనది.

ఇది క్రీస్తుకు పూర్వము 1600 సం॥ల క్రితమే ఆకాశ నక్షత్రములు లెక్కింపనలవి కానివని మోషే బైబిలు నందు వ్రాసిన సంగతిని మనకు జ్ఞప్తికి తెచ్చుచున్నది.

దీనిని మీరు బైబిలులో ఆదికాండము 15వ అధ్యాయము 5వ వచనములో చదువగలరు. బైబిలు నందలి ప్రవచనముల నెరవేర్పును బట్టి అది దేవుని వాక్యమని విశ్వసింపతగినది. ఆయా రాజ్యములను గూర్చియు, జనాంగములను గూర్చియు, పట్టణము లను గూర్చియు వందల కొలది ప్రవచనములందున్నవి. ఈ ప్రవచన ములు వాటి నెరవేర్పుకు కొన్ని వందల సంవత్సరములకు ముందే చెప్పబడినను, అవి అక్షరాల నెరవేరెను.

పాత నిబంధన ప్రవచనముల నెరవేర్పే 'యేసుక్రీస్తు'. పాత నిబంధనలోని అనేక మాదిరులు క్రీస్తును సూచించు చున్నవి. ఆయన జననము, జీవనము, మరణము, పునరుత్థానము లను గూర్చిన ప్రవచనము లన్నియును ఖచ్చితముగా నెరవేరినవి. నిజానికి యేసు క్రీస్తు బైబిలునకు ఆదియు అంతమునై యున్నాడు. క్రీస్తును గూర్చిన ఆఖరి ప్రవచనము 450 సం॥లకు ముందే వ్రాయబడినందున అది నెరవేరేసరికి 450 సం॥ల కంటే పాతదైయుండెనన్న మాట. వాటిలో కొన్ని 7,8,9,10 వందల సం॥లకు పైగా యున్నపుడు నెరవేరినవి. అందుచే దానిని ప్రవచించిన వ్యక్తి తన ప్రవచన నెరవేర్పును గూర్చి ఇసుమంత యును కూడా తన పలుకుబడిని ఉపయోగించుకొన వీలు లేకున్నది. గనుకనే దేవుడు తన సేవకుల ద్వారా పలికిన సంగతులపై సమస్తాధికారమును ఆయన మాత్రమే కలిగియుండెననుట బహు నమ్మతగినది.

**బైబిలు అభివృద్ధి చేయ తగని గ్రంథము.**

మానవుని పనులెన్నడును పరిపూర్ణ ములు గావు. నేటి తన యంత్రములు రేపటి తరములో మార్చబడుచున్నవి. నిన్నటి శాస్త్రీయ గ్రంథములు, నేటి పరిహాస గ్రంథములాయెను. అయితే బైబిలు నందు సరిదిద్దవలసిన సంగతులు ఏమియును లేవు. నేటి ఆధునిక విజ్ఞానము ప్రబలక కొన్ని వందల సంవత్సరములకు ముందు నుండే బైబిలు ఈ లోకమందు కలదు. అది అభివృద్ధి చేయతగని గ్రంథము. గనుక అది తప్పక భగవత్కృషియే అయి యుండవలెను. దేవుడు సర్వ జ్ఞాని యగుటచే ఆయన విజ్ఞానమును మనము అభివృద్ధి చేయలేము.

**బైబిలు సంఘటనలు చారిత్రాత్మకము గాను, భౌగోళికముగాను కూడా యదార్థమైనవి**

బైబిలు యదార్థతను గూర్చి మనము అనేక సంగతులను చెప్పుకొనవచ్చును. మోసికొనపోతగు గ్రంథాలయమైన మీ బైబిలులో అగాధమైన విజ్ఞానము ఎంతయో కలదు. మానవునికి నైతిక ఆత్మీయ శక్తి సామర్థ్యములను ఒసగునది బైబిలు. మానవుడు జ్ఞానవంతుడు అది అతనికి నీతిమార్గమును గరపించు

చున్నది. అపోస్తలుడైన పౌలు ద్వారా, బైబిలు తనను గూర్చి ఏమి చెప్పుకొను చున్నదో వినుడి.

"దైవజనుడు సన్నద్ధుడై, ప్రతి సత్కార్యమునకు పూర్ణముగ సిద్ధపడి యుండునట్లు, దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజన కరమై యున్నది" (2 తిమోతి 3:16-17). మానవుడు రోగములను బాధలను అనుభవించువాడు. అది తనకొక గొప్ప వైద్యుని గూర్చి బోధించు చున్నది. మానవుడు పాపాత్ముడు. అది అతనికి దయార్ద్రకరుడైన రక్షకుని గూర్చి బోధించుచున్నది. మానవుడు భక్తి పూరితుడు. అది అతనికి నిజమైన దేవుని నారాధించు విధానమును గరుపుచున్నది. దేవుడు ఆత్మ గనుక ఆయన నారాధించు వారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెను.

అంతేకాదు, అన్ని కాలములలో నుండు మానవులందరికి ఉపయోగపడు సమాచారము బైబిలునందున్నది. మీరు నిరుత్సాహపడిన యెడల అది మీకు ధైర్యమునిచ్చును. బలహీనులైన వారికి అది బలమునిచ్చును. దుఃఖపడువారిని అది ఓదార్చును. నిరాశ చెందినవారికి అది నిరీక్షణ నొసగును. మరణించిన వారికది సమాధి యనంతరము నిత్య జీవమును క్రీస్తు ద్వారా నొసగును. అందువలననే భూమి మీద నుండు ప్రతి మానవునికి బైబిలు అవుసరమైయున్నది. అది వర్తమాన భూత భవిష్యత్కాలములలో మానవునికి దారి జూపు దివ్యజ్యోతియై యున్నది. మీరు దానిని విశ్వసించి లోబడిన యెడల ఇహ లోకము నుండి పరలోకమునకు తీసికొనిపోవు మార్గమది.


దేవుడు ఎల్లప్పుడు మంచివాడు. ఆయన చిత్తానుసారముగ నుండిన ప్రతి మానవుని అవుసరములను ఆయన తీర్చును. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ఆయన మాటలే ఆత్మయు జీవమునై యున్నవని చెప్పెను. బైబిలు మానవునికి దేవుని గూర్చియు, క్రీస్తును గూర్చియు, పరిశుద్ధాత్మను గూర్చియు బోధించు చున్నది.

బైబిలునందలి ఆశ్చర్యకరమైన సంగతులను గూర్చి మనమెంతయో చెప్పుకొనవచ్చును. అది మానవునికి బయలుపరచబడిన దేవుని చిత్తము. గనుక మిత్రులారా! మీరు విజ్ఞాను లగుటకు దానిని పఠించుడి. పాప విమోచన నొందుటకు దానిని నమ్మి **లోబడుడి, దాని పఠనము నిజానికి లాభదాయకమైన ఆనందమును, సహాయకరమైన హెచ్చరికయునై యున్నది. మోసికొనుపోతగు గ్రంథాలయ మైన మీ బైబిలు యదార్ధమని అది** నమ్మతగినదని మరచిపోవద్దు సుమీ!

**– జాషువా గూటం**

# బైబిలు
# (The Bible)

***- N.B. Hardeman***




చరిత్ర కాల నిర్ణయమును బట్టి ఆదికాండము మొదటి అధ్యాయము నుండి ప్రకటన గ్రంథము ఆఖరి అధ్యాయము వరకు 4100 సంవత్సరము లాయెను. మొదటి లేఖకుడగు మోషే మొదలుకొని ఆఖరి లేఖకుడగు యోహాను వరకు 1600 సంవత్సరములు. ఇక్కడ 4000 సంవత్సరముల చరిత్రను నలువది మంది లేఖకులు 1600 సంవత్సరముల కాలములో లిఖించుట జరిగినది. వీరు క్రీస్తుపూర్వము 1500 సంవత్సరముల నుండి క్రీస్తుశకము 100వ సంవత్సరము వరకు జీవించిన వారు. ఈ మనుష్యులెవరు? అని మనం అడుగవచ్చును. వారు కాలేజీ ప్రొఫెసర్లా? కాదు. మహాపండితుల గృహములలో జన్మించినవారా? కానే కాదు! గాని వారెవరు?

ఈ లేఖకుల పూర్వీకులు ఐగుప్తు దేశములో చాలాకాలము బానిసలుగా యుండినవారే. వారు ఐగుప్తు యొక్క మండుటెండలో కొరడాలు ఝుళిపించు చుండగా కష్టపడి చెమటోడ్చినవారే, వారు ఉల్లి, వెల్లుల్లి తినుచు సగటున మూడు మాసములు పనిచేయునవకాశము కల్గిన వారు. వారి సంతతియగు ఇంచుమించు ఆరు లక్షల మంది (స్త్రీలు, పిల్లలుగాక) ఎఱ్ఱసముద్రమును దాటి, భయంకరమైన అరణ్యమార్గమున నలుబది సంవత్సరములు పయనించి, పైనుండి దేవుడు కురిపించిన మన్నాను తినుచు నలుబది సంవత్సరములు పయనించిరి. చివరకు వారు వాగ్దానము చేయబడిన 7000 చదరపు మైళ్ళు గల చిన్న దేశములోనికి ప్రవేశించిరి. అక్కడ వారు జీవిస్తు, జీవనము గడుపుచు తమ కథనమును వ్రాసిరి.

వారు గతాన్ని గూర్చి స్టడీ చేయుటకు గొప్ప గ్రంథాలయములు కలిగినవారు కాదు. అనుదిన వార్తలను విశ్లేషించి తమకు అందించే దైనిక వార్త పత్రికలు వారికి లేవు. టెలిఫోన్లు, కేబుళ్ళు టెలివిజన్లు వారికి లేవు. రేడియోలు అంతకుముందే లేవు. వారు విద్య లేని పామరులు. పెద్దగా చదువు సంస్కారములు కలిగినవారు కాదు. ఈ గ్రంథాన్ని వ్రాయుటలో వారు కలిసి పనిచేసే అవకాశం యేమిలేదు. వారందరు సర్వసాధారణమైన అంశములను గూర్చే వ్రాసారు. ఉదా : మానవుడు, అతని ఆది, విధి, గమనము మొదలగునవి. ఆ నలుబది మంది 66 పుస్తకములు వ్రాస్తూ 4100 సంవత్సరముల చరిత్రను అందులో లిఖించిరి. వీటన్నిటిలోను స్వవిరుద్ధ సంగతి యేమిలేదు. చరిత్ర విషయంలో గాని, నైతికతలోగాని చిన్న పొరబాటు లేకుండా వారు వ్రాసారు.


ఒక అంశాన్ని గూర్చి ఇద్దరిని వ్రాయమంటే వారు కొన్ని స్వవిరుద్ధ సంగతులు తప్పక వ్రాస్తారు. అనేక సంవత్సరముల మట్టుకు ఒకడు ఏదైనా వ్రాస్తే, తాను మధ్యలో మనసు మార్చుకొని, అంతకుముందు వ్రాసిన తప్పులను సవరించుట కద్దు. అయితే బైబిలు లేఖకుల విషయంలో అట్టిదేదీ జరుగ లేదు. దీనిని గూర్చి మనం ఎట్లు చెప్పుకొనగలము? దానికి ఒకే ఒక్క జవాబున్నది. దేవుని మనుష్యులు దేవుని ఆత్మచే నడిపింపబడినవారై ఆ గ్రంథమును వ్రాసిరి, గ్రంథకర్త దేవుడు, లేఖకులు దైవావేశ మానవులు.

– యన్.బి. హార్డిమన్



# సర్వసంపూర్ణమైనది
# (All Sufficient)

***- Roger A. Rush***



దేవునితో మానవుడు జీవించ దగునట్లు అతని సిద్ధపరచుటకు బైబిలు సర్వసంపూర్ణమైనది (2 తిమో 3:15-17). బైబిలు సర్వ సంపూర్ణ మనుటలో మానవుడు పాపక్షమాపణ పొందుటకు, నీతి గల జీవితమును జీవించుటకు, నిత్య జీవన సిద్ధపాటుకు కావలసినదంతా బైబిలులో యున్నదని అర్థము. మానవుడు ప్రతి సత్కార్యమును చేయుటకు అది అతని సిద్ధపరచును. దేవునితో మనకు గల సంబంధ విషయమై ఇంకా కావలసినది అందులో యేమీలేదు గనుక దేవుని నుండి క్రొత్త బయల్పాటు యేమి అవసరం లేదు.

బైబిలు సర్వ సంపూర్ణము గనుక ఏదైనా క్రొత్త బయల్పాటు వుంటే, అది కావలసిన దాని కంటే ఎక్కువ, దోషసహితం, అనవసరం, లేఖనములకు మించి నాకు క్రొత్తగా దేవుడు బయలుపరిచాడని ఎవడు చెప్పుకొనినా అట్టివానిని మనం శంకించవలసినదే, వాని విషయం జాగ్రత్తగా యుండాలి. దేవుని దరవున యిర్మీయా ఇట్లు హెచ్చరించాడు : "సైన్యముల కధిపతి యగు యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు - మీకు ప్రవచనములు ప్రకటించు ప్రవక్తల మాటలను ఆలకింపకుడి, వారు మిమ్ములను భ్రమ పెట్టుదురు" (యిర్మీ 23:11). మరియు "స్వేచ్ఛగా నాలుకలనాడించు కొనుచు దేవోక్తులను ప్రకటించు ప్రవక్తలకు నేను విరోధిని; ఇదే యెహోవా వాక్కు. మాయా



స్వప్నములను ప్రకటించి వాటిని చెప్పుచు అబద్ధముల చేతను మాయా ప్రగల్భముల చేతను నా ప్రజలను దారి తొలగించు వారికి నేను విరోధినై యున్నాను. ఇదే యెహోవా వాక్కు" (యిర్మీ 23:32).

లేఖనములకు వేరై దేవుడు తమతో మాట్లాడుచున్నారని చెప్పుకొనేవారు నేడు కొందరున్నారు. గాని వారి ప్రగల్భాలను బైబిలు సమర్థించుట లేదు. కొన్ని ప్రశ్నలను మనం గమనించాలి. ఈ క్రొత్త బయల్పాటులు బైబిలులోని సంగతులకు విరుద్ధముగా ఉంటాయి. ఎందువలన? క్రొత్తగా బయల్పాటు కలిగినదని చెప్పే వాని సంగతులు ఇంకొక అట్టి వానితో ఎందుకు విభేదిస్తాయి? ఈ క్రొత్త బయల్పాటులకు దేవుడే ఆధారమైతే అవన్నీ సమన్వయము కలిగియుండును గదా? క్రొత్త బయల్పాటులు ఎందుకు కావాలి? మనం సర్వసన్నద్ధులమై యుండగా, ఇంకా యేమి తక్కువ? జీవముకు భక్తికి కావలసినవన్నీ ఆయన మనకనుగ్రహిస్తే, మనకింకేమి కావాలి? (2 పేతురు 1:3).

బైబిలుపై నిర్మింపబడని విశ్వాసము నిలువబడదు. "కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును" (రోమా 10:17). బైబిలు సర్వసంపూర్ణమై యున్నది. దేనినైనా బైబిలు ఆమోదించుట లేని యెడల దానిని మనం విసర్జించాలి. మనం దేవుని కొరకు మాట్లాడితే దేవుని వాక్యాన్నే మాట్లాడాలి (1 పేతురు 4:11). నీ విశ్వాసము సర్వ సంపూర్ణమైన దేవుని వాక్యమును బట్టి యున్నదా? లేక ఆధునిక అబద్ధ ప్రవక్తల మాటలను బట్టి యున్నదా? దేవుని వాక్యమును బట్టి యుంటే నీవు నిలబడతావు. మానవుల మాటలను బట్టి యుంటే కూలబడతావు.

**- రోజర్ ఎ. రష్**

# బైబిలు అనబడు ఈ గ్రంథము

# (This Book called the Bible)

*- Charles Box*



"పుస్తకములు అధికముగా రచింపబడును, దానికి అంతము లేదు" అని సొలొమోను చెప్పాడు (ప్రసంగి 12:12). అయిననను గ్రంథములన్నింటి కంటే వేరుగా యున్న గ్రంథమొకటి కలదు. ఈ గ్రంథము దేవునిచే ముద్రింపబడి భద్రపరచబడి యున్నది. "ఆకాశమును భూమియు గతించును గాని, నా మాటలు ఎన్నటికిని గతింపవు" అని యేసు చెప్పెను (మత్తయి 24:35). భద్రపరచబడి, సంరక్షింపబడుచున్న ఈ గ్రంథము, బైబిలు, అది దేవుని యొక్క ఆత్మావేశ వాక్యము. అందువలన ఆ గ్రంథమును చదువవలసిన బాధ్యత మనపై యున్నది. దానిని సరిగా విభజించి విశ్వసించి దాని బోధలకు మనం లోబడవలెను.

**బైబిలును అర్థము చేసికొనగలమా?** అవును తప్పక అర్థము చేసికొనగలము. దానిని గూర్చి కొన్ని సూక్ష్మ సంగతులు తెలిసికొంటే మనకు సహాయకరముగా


యుండును. బైబిలులో పాత నిబంధన, క్రొత్త నిబంధన యని రెండు ముఖ్య భాగములున్నవి. నిజానికి వాటిలో 66 పుస్తకములున్నవి. అవన్నీ ఒకే కథనమును గూర్చి చెబుతాయి. అందలి వర్తమాన మేమనగా, "క్రీస్తు వచ్చుచున్నారు, క్రీస్తు వచ్చారు, క్రీస్తు మరలా రాబోవుచున్నారు". పాత నిబంధనలో 39 పుస్తకములు, క్రొత్త నిబంధనలో 27 పుస్తకములున్నవి.

**పాత నిబంధనను అర్థము చేసికొనగలమా?** అవును! పాత నిబంధనలోని 39 పుస్తకములను 4 విభాగములుగా మనం చేయవచ్చును. 1) **ధర్మశాస్త్రములోని** 5 పుస్తకములు. ఆదికాండము, నిర్గమ కాండము, లేవీయ కాండము, సంఖ్యా కాండము, ద్వితీయోపదేశ కాండము. 2) **చరిత్రలోని 12 పుస్తకములు** – యెహోషువ, న్యాయాధిపతులు, రూతు, 1,2 సమూయేలు, I,II రాజులు, 1,2 దినవృత్తాంతము, ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు. **3 పద్య కావ్యములు,** యోబు, కీర్తనలు, సామెతలు, ప్రసంగి మరియు పరమగీతములు 4) ప్రవచన గ్రంథములు. 17–యెషయా, యిర్మియా, విలాపవాక్యములు, యెహెజ్కేలు, దానియేలు, హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జెకర్యా మరియు మలాకీ గ్రంథములు. ఆత్మావేశ ఈ చరిత్ర యదార్థము మరియు నమ్మతగినది.

క్రొత్త నిబంధనను అర్థము చేసికొనగలమా? అవును! క్రొత్త నిబంధనలోని 27 పుస్తకములను నాలుగు భాగములుగ చేయవచ్చును. **1) సువార్తల రికార్డు,** మత్తయి, మార్కు లూకా, యోహాను సువార్తలు క్రీస్తు యొక్క జీవిత చరిత్ర తెలియజేయును. **2) అపొస్తలుల కార్యముల గ్రంథము** క్రీస్తు సంఘ స్థాపనను, పాపక్షమాపణను తెలియజేయును. 3) **21 పుస్తకములు క్రైస్తవ జీవన విధానమును** గూర్చి తెలియజేయును. మరియు 4) **ప్రకటన గ్రంథము** దేవుని ప్రజల నిత్య విజయమును తెలియజేయును.

దేవుని వాక్యాన్ని నేర్చుకొనుటకు సమయమును వెచ్చించుము. దాని బోధలను బట్టి జీవించుము, మరణించుము. ఈ జీవితానంతరము పరలోకమున కేగుము. బైబిలు యదార్థము. దాని బోధలను నీవు నమ్మవచ్చును. వాటిపై ఆధారపడ వచ్చును. దాని బోధనలననుసరించుట వలన నీ యాత్మ క్షేమముగా యుండును.

**– చార్ల్స్ బాక్స్**



# సర్వ సత్యము బయలుపరచబడినది
# (All Truth has been Revealed)

*- B.J. Clarke*

దేవుడు వారికి క్రొత్త సంగతులను బయలుపరచెనని మతశాఖల బోధకులు అప్పుడప్పుడు చెప్పుకొంటారు. చార్ల్స్ రస్సెల్, జడ్జి రూథర్‌ఫోర్డ్ అను వారు "యెహోవా సాక్షులమని" పిలువబడే మతశాఖ ముఖ్య నాయకులు. వారికి దేవుడు క్రొత్త సంగతులను బయలు పరచెనని చెప్పుకొన్నారు. జోసఫ్ స్మిత్ అనువాడు ఒక కొండచరియలో పాతిపెట్టబడిన పలకలను తీయుమని దేవదూత అతనికి బయలుపరచెనని చెప్పుకొన్నాడు. ఆ పలకలలోని వర్తమానమును బట్టి అతడు మోర్మన్ సంఘమును స్థాపించాడు. అతడు మోర్మనుల గ్రంథమును (Book of Mormons) రచించాడు. ఇటువంటి గుంపుల వారనేకులు దేవుడు వారికి మాత్రమే ఈ క్రొత్త సంగతులను బయలుపరచెనని చెప్పుకొందురు.

అయితే అనేక లేఖన భాగములు ఇట్టి అభిప్రాయములను ఛిన్నాభిన్నము చేసి, అవి పనికిమాలిన అబద్ధములని నిరూపించాయి. యేసు చనిపోవక ముందు ఆయన శిష్యుల కిట్లు చెప్పారు: "నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేకములు కలవు. గాని ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యము లోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమీ బోధించక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును" (యోహాను 16:12-13).

ఈ లేఖనమును బట్టి దైవిక సంబంధమైన సర్వ సత్యమును పరిగ్రహించుటకు అపొస్తలులు నియమింపబడిరి. 'సర్వసత్యము' అను మాటను గమనించ గోర్తాను. యేసు సర్వ సత్యమును తన అపొస్తలులకు బయలు పరచెదనని వాగ్దానము చేసినందున, ఆ సర్వ సత్యము లోని ఏ చిన్న అంశము ఇంకొకడికి బయలపరచబడదు.

నేడేమైన సత్యము బయలుపరచ బడెనంటే, అపొస్తలులకు సర్వ సత్యము బయలు పరచబడలేదన్న మాట! అయితే అపొస్తలులందరు మరణించేసరికి సర్వ సత్యము బయలు పరచబడి యుండె నన్నమాట. లేని యెడల యేసు ప్రభువు అబద్ధికుడగును.

ఘన జీవముకు భక్తికి కావలసిన వాటినన్నిటిని దేవుడు మనకు దయ చేసియున్నాడు (2 పేతురు 1:3). పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ మనకున్నది (యూదా 1:3). మరియు "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది" (2 తిమో 3:16-17). దేవుని బిడ్డయైనవాడు ఆయనకు ప్రీతికరముగా జీవించుట ఎట్లో పరిపూర్ణముగ బోధించు గ్రంథమును ఆయన మనకిచ్చియున్నారు!

తాము దేవుని నుండి నేరుగా వర్తమానము నందుకొనుచున్నామని చెప్పువారు, అపొస్తలులవలే వారు చెప్పే దానిని నిరూపించాలి (మార్కు 16:20; హెబ్రీ 2:3-4).

"మా సువార్త మాటతో మాత్రమే గాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయంతతోను మీ యొద్దకు వచ్చియున్నదని" థెస్సలోని కయులకు పౌలు వ్రాసెను (1 థెస్స 1:5). నేడు తమతో దేవుడు మాట్లాడుచున్నాడని చెప్పుకొనేవారు మాటతోనే చెబుతారు గాని క్రియ చేసి స్థిరపరచరు. పెంతెకొస్తు నాడు అపొస్తలుల వర్తమానమును స్థిరపరచిన పరిశుద్ధాత్ముడు నేటి అబద్ధ బోధకుల వర్తమానమును ఎందుకు స్థిరపరచడు? నిజం యేమంటే మొదటి శతాబ్దములో జరిగిన అద్భుతములు ఆగిపోయినవి. దేవుని పరిపూర్ణ సత్య గ్రంథము లిఖించబడినప్పుడు అద్భుతములు, బయల్పాటులతో ఇక పని లేదు (1 కొరింధీ 13:8-13; ఎఫెసీ 4:8-16).

ఈనాడు విశ్వానము జనింప చేయబడాలంటే, మొదటి శతాబ్దములో క్రొత్త నిబంధనలో రికార్డు చేయబడినవి చాలు (యోహాను 20:30-31). సర్వ సత్యము బయలుపరచబడియున్నది! !


**- బి.జె. క్లార్క్**



# దేవుడు మనకు తోడు

## (God is With Us)

*- P.I. Sabbathi*



"ఏలయనగా మనకు శిశువు పుట్టెను... మనకు కుమారుడనుగ్రహింపబడెను. ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు. ఆలోచనకర్త. బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి... సమాధానకర్తయగు అధిపతి. అని ఆయనకు పేరు పెట్టబడును" (యెషయా 9:6). "కన్యక గర్భవతియై కుమారుని కని, ఆయనకు ఇమ్మానుయేలు అను పేరు పెట్టును" (యెషయా 7:14). "ఇమ్మానుయేలు అను పేరునకు దేవుడు మనకు తోడు అని అర్థము" (మత్తయి 1:23).

"దేవుని పొందు ధన్యకరము" (కీర్త 73:28). "ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందును" (మత్తయి 18:20). "నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో ఉన్నాను" (మత్తయి 28:20). "...నేను వారిలో నివసించి సంచరింతును; నేను వారి దేవుడనై ఉందును" (2 కొరింథీ 6:16).

"ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసినయెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము" (ప్రకటన 3:19,20). "...మిమ్మును మీరే పరీక్షించుకొనుడి; మీరు భ్రష్టులు కాని యెడల యేసుక్రీస్తు మీలో ఉన్నాడని మిమ్మును గూర్చి మీరే ఎరుగరా?" (2 కొరింథీ 13:5).

- ప్రభుదాస్ సబ్బతి

# సంపూర్ణ సూర్యగ్రహణము
# (The Total Solar Eclipse)

***- David R. Kenney***

సూర్యునికి భూమికి మధ్యగా చంద్రుడు వచ్చినప్పుడు సూర్యగ్రహణం సంభవించును. అయితే సూర్యునికి చంద్రునికి మధ్యగా భూమి వచ్చినప్పుడు చంద్రగ్రహణం సంభవించును. ఈ గ్రహణములు వేర్వేరుగా యుండును. కొన్ని సంపూర్ణమైనవి. మరి కొన్ని పాక్షికమైనవి. ప్రతి సంవత్సరము 2 నుండి 5 గ్రహణములు సంభవించును. అయితే భూమి యొక్క వర్తులాకార చలనము వలన అవన్నీ మనకు కనబడవు. 2017లో ఆగష్టు 17న సంభవించినది సంపూర్ణ సూర్యగ్రహణము. గతంలో 1979లో అమెరికాలో సంపూర్ణ సూర్యగ్రహణము సంభవించెను. తదుపరి సూర్యగ్రహణం 2024 ఏప్రియల్ 8వ తేదీనాడు సంభవించును. నేను నేరుగా ఈ సూర్య గ్రహణములను వీక్షించక పోయినను వాటి ఛాయా చిత్రములను చూచి, ఆశ్చర్యకరమైన దేవుని సృష్టి క్రమమును గూర్చి ఆయనను స్తుతించాను.

సూర్యుడు, చంద్రుడు, భూమి మొదలగు గ్రహములన్నియు ఒక కక్ష్యలో (Orbit) చలించును. చంద్రుడు భూమి చుట్టూ గంటకు 2288 మైళ్ల వేగముతో తిరుగును. భూమి అయితే సూర్యుని చుట్టూ గంటకు 67,000 మైళ్ల వేగముతో తిరుగును. సూర్యుడు పాలపుంత నక్షత్ర వీధి (Milky Way) చుట్టూ గంటకు 483,000 మైళ్ల వేగముతో తిరుగును. చంద్రుడు భూమి చుట్టూ ఒకసారి తిరగడానికి 28 రోజులు పట్టును. సూర్యుని చుట్టూ భూమి ఒకసారి తిరగడానికి 365.25 రోజులు (365 1/4) పట్టును. పాలపుంత నక్షత్ర వీధి చుట్టూ సూర్యుడు ఒకసారి భ్రమించ డానికి 2 కోట్ల 25 సంవత్సరములు పట్టును!

ఈ గ్రహములన్నిటికి వాటి వాటి స్పీడు, కక్ష్య వేర్వేరుగా యుండును. ఇవన్నీ ఒకదానితో నొకటి సమన్వయము కలిగి చలించును. వీటి చలనమును గూర్చి ఆలోచించునప్పుడు నా చేతి గడియారము జ్ఞాపకమునకు వచ్చు చున్నది. నా చేతి గడియారములో మూడు ముళ్లున్నవి. ఒకటి గంటలది, ఒకటి నిమిషములది, మూడవది సెకనులది. ఈ మూడు ముళ్లు వేర్వేరు వేగములతో చలించును. సూర్య చంద్ర గ్రహణముల వలె ఈ మూడు ముళ్లు ఒక సమయంలో ఒకే చోట సమకూడును. మధ్యాహ్నా

కాలమందు, మరియు మధ్యరాత్రి యందు ఇది జరుగును. ఈ ఆకాశ మండల గ్రహముల గతిమార్గము (Trajectory), గడియారపు ముళ్ల కంటే చాలా క్లిష్టమైనది. దానిని మనం గ్రహించు కొనుట చాలా కష్టము. అయినను పరమండలి దేవుడు ఈ విశ్వాన్ని సృష్టించి చలింప చేయుచున్న విధానము ఆశ్చర్యము. మానవ ఊహాతీతము.

విలియం పేలే అనునతడు సృష్టిలో యున్న ఈ క్రమమునుపయోగించి దేవుని ఉనికిని గూర్చి వివరించెను. అతడును, మరియు అనేకులును ఈ గడియార ఉదాహరణను తరచు వినియోగించారు. అంత సున్నితముగా పని చేయుచున్న గడియారమునకొక నిర్మాణకుడెట్లుండెనో అట్లే అంతకన్నా క్లిష్టమైన ఈ విశ్వ గడియారమును తయారుచేసిన సృష్టికర్త యొకడున్నాడు, ఆయనే దేవుడు!

"ఆయన అదృశ్య లక్షణములు అనగా ఆయన నిత్యశక్తియు, దేవత్వమును జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటబడుచున్నవి. గనుక వారు నిరుత్తరులై యున్నారు. మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు, కృతజ్ఞతా స్తుతులు చెల్లింపను లేదు గాని వారు తమ వాదముల యందు వ్యర్థులైరి" యని పౌలు చెప్పాడు (రోమా 1:20-21). వీక్షించడానికి అనేకులు ఆసక్తి చూపిన సూర్యగ్రహణం సృష్టికర్త యొక్క ఉనికికి ఆయన అదృశ్య లక్షణములకు ఒక నిదర్శనం.

అయినను కొందరు ఆయనను చూచుటకు నిరాకరిస్తారు. అది విచారకరం. ఆయన యొక్క శక్తి కండ్ల ఎదురుగా కనబడుచున్నను వారు ఆయనను నిరాకరిస్తారు. "కండ్లుండియు చూడని వారి కంటే గ్రుడ్డివారు ఉండరు" అను నానుడి వీరి విషయములో సత్యము. 2017లో సంపూర్ణ సూర్యగ్రహణమును వీక్షించిన వారనేకులు ఆశ్చర్యచకితులైరి. దేవుని యొక్క నిర్మాణ క్రమము వలన సూర్యగ్రహణం లేక చంద్రగ్రహణము ఎప్పుడు సంభవించునో అది ఏయే ప్రాంతములలో ఎంతసేపు ఉండునో కొన్ని సంవత్సరములకు ముందే మనం చెప్పేయవచ్చును. ఆయన నిర్మించిన ఈ బ్రహ్మాండమైన విశ్వమంతటిలోను ఒక్క సెకను కూడ తప్పుగా చలించదు. ఈ నిర్మాణ క్రమము ఇంత విజ్ఞానముతో కూడియున్నందు నను, ఇంత సున్నితముగా నిర్మించబడి నందునను, దాని నిర్మాణకుడొకడున్నా డని నమ్మక తప్పదు. మన దేవుడు గొప్పవాడు!

– దేవిడ్ కెన్నీ

# నేడు రేపటికి నిన్నయగును

## (Today will be Yesterday Tomorrow)

***- Willard Collins***



కాలము ఎంత వేగముగా పయనించుచున్నదంటే ఈ రోజు రేపటికి నిన్న అగును! ఈ మార్పుకు పెద్దంత సమయము కూడ పట్టదు. మన జీవము బహు స్వల్పము మాత్రమే.

ఒక చర్చి బిల్డింగ్ ఎదుట పెద్ద బోర్డు మీద ఈలాగు వ్రాయబడిన దానిని గమనించాను : **"నేడు రేపటికి నిన్న అగును!"**. ఈ సత్యమును బట్టి మనలో ప్రతివాడు తన జీవితాన్ని ఈ రోజే మంచిగా జీవించాలి. అయితే రేపటిని గూర్చి ఆందోళన జెందుచు కొందరు నేటి

తమ జీవితాన్ని పాడుచేసి కొనుచున్నారు.

2వ ప్రపంచ యుద్ధ సమయములో నా మిత్రుడొకడు తన భార్య యొక్క ప్రతి దిన ఆందోళనను బట్టి విసిగిపోయానని చెప్పాడు. ఆ యుద్ధ సమయములో అమెరికా ప్రభుత్వము ప్రతి యువకుని తప్పకుండా ఆర్మీలో చేరాలని కోరేది. ప్రతి ఉదయాన్న నా మిత్రుడు తన ఆఫీసుకు బయలుదేరేసరికి తన భార్య అతనికి ఆర్మీ నుండి పిలుపు ఆ రోజే వస్తాదేమోనని భయాందోళన చెందెడిది. నీవు సైన్యములోనికి పిలువబడ్తావు గనుక ఈ రోజే మనం సంతోషముగా యుందాము. నీకు గుడ్‌బై చెప్పడానికి కూడా వారు మనకు సమయం ఇయ్యరు అని వాపోయేది.

ఆమెతో పడలేక నా మిత్రుడు తానే స్వయంగా సైనిక దళంలో చేరాలని నిశ్చయించుకొన్నాడు. తన ఆందోళనను బట్టి ఆమె భర్త విసిగిపోయాడని చివరకు గ్రహించింది. గాని చివరకు అతనికి సైన్యంలో చేరవలెననెడి పిలుపు ఎన్నడు రానే లేదు!

**మనం ఒక్కొక్క రోజు యొక్క విలువ తెలిసికొని ఆ రోజే మంచిగా జీవించాలని, విలువతో కూడిన జీవితాన్ని జీవించాలని యేసు ప్రభువు బోధించారు!** "రేపటిని గూర్చి చింతింపకుడి; రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును, ఏనాటి కీడు ఆనాటికి చాలును" (మత్తయి 6:34). అపో.పౌలు కూడ "దేనిని గూర్చి చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి" యని తెలియజేసాడు (ఫిలిప్పీ 4:6).

మనలో ప్రతివాడు ఒక్కొక్క రోజు చొప్పున బ్రదుకుచున్నాము. మన జీవితం అంతా ఒక్క రోజులోనే రాదు. అది ఒక్కొక్క రోజు చొప్పున వచ్చును. "రేపు ఈ రోజు అయ్యే వరకు అది మనది కాదు. అందువలన నేటి పనులు ఈ రోజే చెయ్యి, నేటి శోధనలను ఈ రోజే పోరాడు; నీవు చూడలేని సంగతులను గూర్చి ఆలోచించుచు నిన్న నీవు ఈ రోజు బలహీనపరచుకొనవద్దు" అని ఎ.యమ్. బర్టన్ అను ఒక పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీ డైరెక్టర్ చెప్పాడు.

నేడు రేపటికి నిన్న కాబోవుచున్నది గనుక మనలో ప్రతివాడు ప్రతిరోజు తన జీవితాన్ని అవలోకనం చేసికొనాలి. దేవుని చిత్తాన్ని బట్టి మనం మన జీవితాన్ని కొలత వేసుకోవాలి. యేసుక్రీస్తు దేవుని చిత్తాన్ని గూర్చిన మాదిరిని గూర్చి తన శిష్యుల కిట్లు చెప్పారు : "నన్ను పంపినవాడు నాకు తోడైయున్నాడు; ఆయన కిష్టమైన కార్యము నేనెల్లప్పుడు చేయుదును గనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదు" (యోహాను 8:29).

**– విల్లార్డ్ కోలిన్స్**

# ఆయన కనబడెను

## (And He Appeared)

*- Cecil May Jr.*



I కొరింథీ 15:3-4లో సువార్త అనగా యేమిటో చెప్పబడెను : "అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి బొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను" (I కొరింథీ 15:3-4). సువార్తలో మూడు సత్యములున్నా యంటారు గాని నిజానికి నాలుగు వున్నాయి. క్రీస్తు చనిపోయెను, సమాధి చేయబడెను, మూడవ దినమున తిరిగి లేచెను, కనబడెను. యేసును చూచిన అనేకులను గూర్చి I కొరింథీయులలో వ్రాయబడెను. ఆయన తిరిగి లేచి కనబడెను గనుక "ఈ యేసును దేవుడు లేపెను; దీనికి మేమందరము సాక్షులమని" అపొ, పేతురు పెంతెకొస్తు నాడు ప్రకటించగలిగెను" (అపొ.కా. 2:32).

అపొస్తుల కార్యముల గ్రంథమును వ్రాయుచు యేసు వారికి తన్ను తాను సజీవునిగా కనబరచుకొనెను అని లూకా

చెప్పాడు. "ఆయన శ్రమ పడిన తరువాత నలువది దినముల వరకు వారి కగుపడుచు దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించుచు, అనేక ప్రమాణము లను చూపి వారికి తన్ను తాను సజీవునిగా కనబరచుకొనెను" (అపొ.కా. 1:3). ఖాళీ చేయబడిన సమాధియు, ప్రత్యక్షసాక్షుల సాక్ష్యములు ఆయన పునరుత్థానమును గూర్చిన అనేక ప్రమాణములలో కొన్ని.

యేసు పునరుత్థానము యొక్క సాక్షులలో యున్నవారు ఆయనతో కలసి ప్రయాణించి, భుజించి, సంభాషించి, నిద్రపోయి కలిసి తిరిగినవారు. వేషము ధరించుకొన్నవాని నెవనినైనను వారు ఇట్టే గుర్తించగలరు. ఆయన తిరిగి లేస్తాడని వారు నమ్మలేదు సరిగదా ఆయన మరణానంతరము భయముతో నిండుకొనియుండిరి. గాని తిరిగి లేచిన ప్రభువును చూచిన తరువాత వారంతా మార్పు జెంది గొప్ప ధైర్యవంతులైరి.

ఒక పనికత్తె యెదుట వణకిపోయిన పేతురు, ఆయనను ఎరుగనని బొంకిన పేతురు, క్రీస్తు పునరుత్థానము తరువాత సమాజ మందిరపు అధికారులను సవాలు చేసాడు : "మనుష్యులకు కాదు మేము దేవునికే లోబడవలెను గదా. మీరు మ్రానున వ్రేలాడ చేసి సంహరించిన యేసును మన పితరుల దేవుడు లేపెను" అని అతడు చెప్పెను (అపొ.కా. 5:39-40).

క్రైస్తవులను అమితముగా హింసించు చున్న సౌలు పునరుత్థానుడైన యేసును చూచిన తరువాత, అపొస్తలుడైన పౌలుగా మారెను. మరీ ముఖ్యముగా క్రీస్తు సువార్తను ప్రకటించుటకు ఎంతో కృషి సల్పెను. తానే హింస పొందినవాడా యెను. అయినను అతడు రోమా సామ్రాజ్య మంతటికి క్రీస్తు సువార్తను చాటెను. అతడు థెస్సలోని కయలోయున్న సంఘమునకిట్లు వ్రాసాడు : "సహోదరు లారా, మీ యొద్ద మా ప్రవేశము వ్యర్థము కాలేదు గాని, మీరెరిగినట్టే మేము ఫిలిప్పీలో ముందు శ్రమపడి, అవమా నము పొంది, యెంతో పోరాటముతో దేవుని సువార్తను మీకు బోధించుటకై మన దేవుని యందు ధైర్యము తెచ్చుకొంటిమి" (I థెస్స 2:1-2).


సందేహించుచు భయకంపితులైన 12 మంది అపొస్తలులును, క్రైస్తవులను ఘోరముగా హింసించిన సౌలు, పౌలుగా మారి హింసింపబడినను క్రీస్తు పునరుత్థానము వలన వారిలో ఈ మార్పు సంభవించెను. వారు గొప్ప ప్రభావితులైన సువార్తికులైరి. క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుచు మరణమును సయితము లెక్కచేయని వారైరి. వారిలో ఇంత గొప్ప మార్పుకు కారణమేమి? వారు తిరిగి లేచిన యేసును చూచిరి. యేసు వారి కగుపడెను. "ఈ యేసును దేవుడు లేపెను. దీనికి మేమందరము సాక్షుల మని" చెప్పగల్గిరి (అపొ.కా. 2:32).

– సీసెల్ మే

# భిన్నమైన యేసు

## (Jesus was Different)

*- Gary C. Hampton*



ఆయా మతాలలో యున్నవారు శక్తివంతమైన వ్యక్తిత్వము గలవారి యందు తమ నమ్మకమునుంచుదురు. అయితే అట్టివారందరి కంటే యేసు భిన్నమైనవాడు. ఆయన వంటి వాడింకెవ డును లేడు.

యేసు **దేవుడు మనతో యున్నవాడు** (ఇమ్మానుయేలు). మరియు గర్భము ధరించినది పరిశుద్ధాత్మ దేవుని వలన కలిగెనని, అది యెషయా 7:14 యొక్క నెరవేర్పని దేవుని దూత యోసేపుకు తెలియజేసెను (మత్తయి 1:18-25). ఆ శిశువు ఆది నుండి దేవుని యొద్దనున్న వాక్యమైన దేవుడని యోహాను మనకు వివరించియున్నాడు. "ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, ఆ వాక్యము దేవుడై యుండె నని" అతడు తెలియజేసాడు (యోహాను

1:1). ఆయన దేవుని మహిమను ప్రత్యక్ష పరచుచు మనుష్యుల మధ్య నివసించెను. ఆయన కృపా సత్య సంపూర్ణుడుగా తండ్రి వలన కలిగిన అద్వితీయ మహిమను మనకు కనుబరచెను (యోహాను 1:14).

మన నాయకుడు భౌతిక శక్తులను తన అదుపులో యుంచుకొనెను. ఏలయనగా సృష్టి అంతకు కర్త ఆయనే. "సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు" (యోహాను 1:3). ఆయన గలిలయ సముద్రము మీద ఒక నావలో శిష్యులతో ప్రయాణించుచుండగా చెలరేగిన తుఫానును గద్దించి, నిమ్మళ పరచెను. "ఆయన దోనె అమరమున తలవాల్చుకొని నిద్రించుచుండెను. వారాయనను లేపి బోధకుడా, మేము నశించిపోవుచున్నాము, నీకు చింత లేదా అని ఆయనతో అనిరి. అందుకాయన లేచి గాలిని గద్దించి నిశ్శబ్దమై ఊరకుండు మని సముద్రముతో చెప్పగా గాలి అణిగి మిక్కిలి నిమ్మళమాయెను" (మార్కు 4:36-41).

మన ప్రభువు తన శత్రువుల నిమిత్తమై ప్రాణమర్పించుట మట్టుకు తన ప్రేమను ప్రదర్శించెను (రోమా 5:6-11). ఆయన శిష్యులు కూడ అట్లే చేయవలెనని ఆజ్ఞాపించెను (మత్తయి 5:44). సిలువ మీద వ్రేలాడుచు ఆయనను ఎగతాళి చేయుచు హింసించుచున్న వారి కొరకు "తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు గనుక వీరిని క్షమించుమని ప్రార్ధన చేసెను" (లూకా 23:34).

ఆయనను అప్పగించిన ఇస్కరియోతు యూదా యేసు నిర్దోషియని గ్రహించు కొనెను (మత్తయి 27:4). పిలాతు కూడ అట్లే భావించెను (లూకా 23:14-15). ఆయనతో సిలువ వేయబడిన దొంగలలో యొకడు ఆయన నీతిమంతుడని గుర్తించెను (లూకా 23:39-41).

మన రాజైన యేసుకును మిగతా మత నాయకులకును ఉన్న తేడా యేమంటే ఈయన పాపముల నుండి రక్షించును. "ఆయన మనలను ప్రేమించుచు తన రక్తము వలన మన పాపముల నుండి మనలను విడిపించువాడు" (ప్రక 1:5-6).

బాప్తిస్మము పొందుట ద్వారా మనం దేవుని కుమారులమవుదుము (గలతీ 3:26-27). నిత్యజీవమును గూర్చిన వాగ్ధానమును ఆయన నెరవేర్చెను (1యోహాను 2:24-25).

మిగతా వారందరి కంటే యేసు భిన్నమైనవాడని ఎన్నడు సందేహించకు. అందువలన మనం ఆయనను వెంబడించుటకు వెనుకాడ కూడదు!

**- గేరీ హేంప్టన్**

# యేసును వెంబడించుట

## (Following Jesus)

*- Wayne Barrier*



తాము యేసును వెంబడించుచున్నా మని అనేకులు నమ్ముదురు. ఈ లోకంలో యేసును వెంబడించుట కంటే ఉత్తమమైన నిర్ణయము ఇంకొకటి యుండదు. నిత్య జీవమునకు మార్గము యేసు ద్వారానే యున్నది (యోహాను 3:15,16; 14:6). యేసు నడిపించే మార్గము అతి శ్రేష్టమైనదే అయినను అది సులువైన మార్గము కాదని చెప్పబడినది. యేసు చెప్పిన ఈ మాటలను గమనిం చుము : "ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దాని పోగొట్టు కొనును; నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని దక్కించు కొనును" (మత్తయి 16: 24-25).

యేసు మన నుండి విశిష్టమైన నిశ్చయతను కోరుచున్నారు. ఒక వ్యక్తి యొక్క నడిపింపు, సలహాలు, బోధలు మొ॥గు వాటి కంటే ఎక్కువ ఆయన కోరుచున్నారు. లూకా 9:57-62లో యేసు చెప్పిన మాటలను ఆలోచించుము:

"వారు మార్గమున వెళ్లుచుండగా ఒకడు- నీవెక్కడికి వెళ్లినను నీ వెంట వచ్చెదనని ఆయనతో చెప్పెను. అంతట యేసు, నక్కలకు బొరియలును ఆకాశపక్షులకు నివాసములును కలవు. గాని మనుష్య కుమారునికి తలవాల్చు కొనుటకైనను స్థలము లేదని అతనితో చెప్పెను. ఆయన మరియొకనితో నా వెంట రమ్మని చెప్పెను. అతడు నేను వెళ్ళి మొదట నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవిమ్మని మనవి చేసెను. అందు కాయన, మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము; నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను. మరియొకడు ప్రభువా, నీ వెంట వచ్చెదను గాని నా యింట నున్న వారి యొద్ద సెలవు తీసికొనివచ్చుటకు మొదట నాకు సెలవిమ్మని అడుగగా - యేసు నాగటి మీద చెయ్యి పెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడని వానితో చెప్పెను".

మరల ఎఫెసీ 4:1-3లో పౌలు చెప్పిన దానిని ఆలోచించుము. "కాబట్టి మీరు సమాధానమను బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుట యందు శ్రద్ధ కలిగినవారై ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్టుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను, సాత్వికముతోను నడుచుకొనవలెనని ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను". యేసు ఈ లోకము నుండి నిత్య జీవమునకు మనలను నడిపించును. ఆ మార్గము ఇరుకైనది, కష్టమైనది (మత్తయి 7:13,14). అయినను యేసు మనకు సహాయకునిగా యుండునని వాగ్దానము చేయబడినది (మత్తయి 28:20). అంతము వరకు సహించిన యెడల పరలోకము మన బహుమానమగును (ప్రకటన 2:10).


- వేయిన్ బేరియర్



# ఒకడు యేసు ప్రభువును ఎట్లు స్వీకరించును?

## (How does One Receive Jesus?)

***- Marvin Rickett***



"యేసు ప్రభువును నీ స్వంత రక్షకునిగా స్వీకరించుము అప్పుడు నీవు రక్షింపబడుదువు" అని చాల మంది బోధిస్తారు. నిజానికి ఈ మాటలు బైబిలులో ఎక్కడా లేవు. ప్రభువును నీ హృదయములోనికి ఆహ్వానించు అని వారంటారు. గాని అదెట్లు జరుగునో వారికి తెలియదు గనుక తెలియపరచరు. అందువలననే ఒకడు రక్షింపబడవలె నంటే యేమి చేయవలెనో లేఖనములు ప్రత్యేకముగా మనకు తెలియజేయు చున్నవి. బైబిలు చెప్పు ఈ రక్షణ మెట్లు వారెందుకు చెప్పరు? అందువలన భక్తిపరులైన అనేకులకు ప్రభువును అంగీకరించుట యనగా యేమి చేయాలో వారికి తెలియదు.

ప్రభువును స్వంత రక్షకునిగా అంగీకరించాలంటే నీ మనసులో ఈ ప్రార్థన చేసికో అని వారు చెబుతారు. "యేసు ప్రభువా నిన్ను నా స్వంత రక్షకునిగా అంగీకరించుచున్నాను. నా హృదయములోనికి రమ్ము" అని ప్రార్థించుమని వారు చెబుతారు. ఈ మానవ కల్పిత ప్రార్థనను విశ్వాసులచే ప్రార్థింపజేస్తారు. రక్షింపబడని పాపి ఇట్లు ప్రార్థించాలని బైబిలు ఎక్కడా చెప్పుట లేదు. నిజానికి ఒక పాపి రక్షింపబడా లంటే అతడు ప్రార్థించాలని దేవుడు ఎక్కడా చెప్పలేదు. రక్షింపబడని పాపికి అట్టి తరుణము లేనే లేదు. దేవుని బిడ్డలకే ప్రార్థించే తరుణ మొకటి యున్నది (రోమా 8:14-17). ప్రార్థన ద్వారా నీవు క్రీస్తును ఆహ్వానించలేవు.

"ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను, ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు. తన్ను ఎందరంగీక రించిరో వారందరికీ దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" అని బైబిలులో వ్రాయబడియున్నది


(యోహాను 1:11,12). అయితే ఈ హెచ్చరిక ఒక్కటి మాత్రమే సరిపోదు. యేసు ప్రభువును ఎట్లు అంగీకరించాలో బైబిలు తెలియజేయుచున్నది. బైబిలు యిచ్చు షరతులను మనం వారికి తెలియ జేయాలి. అది ఒక మర్మముగా యేమీ లేదు.

యేసును ఎట్లు అంగీకరించాలో దానికి ముఖ్య సూత్రము యోహాను 1:11,12లో యున్నది. ఒకడు దేవుని కుమారుడగుటకు యేమి చేయాలో అందులోనే ఆయన నంగీకరించే విధాన మున్నది. ఒకడు విశ్వాసము ద్వారా దేవుని బిడ్డ అవుతాడు. ఆ విశ్వాసము విధేయత చూపించే విశ్వాసమైయుండాలి. బాప్తిస్మము ద్వారా విధేయత చూపించే విశ్వాసము అది. "యేసు క్రీస్తు నందు మీరందరు దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గలతీ 3:26-27).

యేసుక్రీస్తు సువార్తను వినిన అనేకులు, దాని ఫలములను పొందా లంటే యేసుక్రీస్తును స్వీకరించాలని ఎరుగుదురు. అటు తరువాత వారేమి చేయాలో వారి బోధకులు తెలియజెప్పరు. డినామినేషన్ల బోధకులు ప్రజలను తమ పాపములను గూర్చి ఒప్పించి రక్షణ మార్గమును వారికి పూర్తిగా బోధించక పోవడం ఒక విషాదం. లేదా వారి స్వంత అభిప్రాయములను వారికి తెలియ జేస్తారు. బైబిలు చెప్పు దానిని పూర్తిగ వారికి బోధించరు. అయితే క్రొత్త నిబంధన బోధకుల కట్టి సమస్య యేదీ లేదు. అయ్యలారా మేమేమి చేతుము? అని పాపులు అడిగినప్పుడు వారు "మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీకు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు'' అని చెప్పబడింది (అపో.కా. 2:38). "మీరు ప్రభువును మీ స్వంత రక్షకునిగా అంగీకరించుడి" యని వారికి చెప్పబడ లేదు. గాని బాప్తిస్మము పొంది రక్షింప బడాలని చెప్పబడింది. వారు బాప్తిస్మము పొంది విధేయత చూపారు. వారి విశ్వాసమును బట్టి మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందారు. ప్రభువులోను ఆయన రక్షణలోను ప్రవేశించారు. దేవుని కుమారులయ్యారు.

అపొస్తలులు బోధించినట్లు దేవుని రక్షణ షరతులను నేటి మత శాఖల బోధకులు ఎందుకు బోధించరు? వారు కూడ బైబిలు బోధించు రక్షణ ప్రణాళికను తెలిసికొనాలి.


– మార్విన్ రికెట్



# మొదటి క్రీస్తు సంఘము

# (The First Church of Christ)

*- Joshua Gootam*



అపొ.కా. 2:42-47లో మొదటి క్రీస్తు సంఘమును గూర్చి యిట్లు వ్రాయబడినది. మొదటి దినమున అపొ. పేతురు చెప్పిన వాక్యము నంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి. "ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి. వీరు అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును, ప్రార్థన చేయుట యందును, ఎడతెగక యుండిరి. అప్పుడు ప్రతివానికి భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములును సూచక క్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను. విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చర స్థిరాస్థులను అమ్మి అందరికిని వారి వారి అక్కరకొలది పంచిపెట్టిరి. మరియు వారేకమనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు దేవుని స్తుతించుచు ప్రజలందరి వలన దయ పొందినవారై ఆనందముతోను, నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను".

అపొస్తులుల కార్యముల గ్రంథములో

బయలుపరచబడిన సంఘమును గూర్చి లోకము ఆశ్చర్యపడుచున్నది. యుగముల తరబడి దానిని చూడవలెనని మానవులు ఆపేక్షించిరి. ఈనాడు మేమయితే దానిని పునరుద్ధరించుటకు పూనుకొని యున్నాము. మనము ఇంతకు ముందు చదువుకొనిన కొన్ని వచనములలో మొట్టమొదటి క్రీస్తు సంఘము యొక్క గుణలక్షణములు మనకు వర్ణించబడినవి. వాటిని మనము జాగ్రత్తగా గమనించిన యెడల ఈ రోజు వాటి నుండి కొన్ని మంచి పాఠములను నేర్చుకొనగలము.


**మొదటి క్రీస్తు సంఘము నేర్చుకొను సంఘమై యుండెను :** వారు అపొస్తులులు బోధ యందు నిలకడగా యుండిరి. మొదటి శతాబ్దములో స్థాపించబడిన సంఘమే మేమని ఈనాడు ఏ సంఘమయినా చెప్పుకొనుచున్న యెడల అది బైబిలును పఠించునట్టియు, బైబిలును బోధించునట్టియు, పాటించు నట్టియు సంఘమై యుండవలెను.

**మొదటి క్రీస్తు సంఘము సహవాసము గల సంఘమై యుండెను :** వారు సహవాసమందు నిలకడగా యుండిరి. వారందరూ ఒకే కుటుంబమునకు, దేవుని కుటుంబమునకు చెందిన సభ్యులు. క్రీస్తు నందు వారందరు సోదర సోదరీలు. "ఒక్కడే మీ తండ్రి, ఆయన పరమందు న్నాడు. మీరందరూ సహోదరులు అని యేసు బోధించెను" (మత్తయి 23:8).

**మొదటి క్రీస్తు సంఘము ప్రార్థించు సంఘమై యుండెను :** వారు ప్రార్థన యందు యెడతెగక నిలకడగా యుండిరి. వారు ప్రార్థించునప్పుడు దేవుని యందున్న విశ్వాసమును ఒప్పుకొను చుండిరి. ఆయనపై వారు ఆధారపడి యున్నట్లు ప్రార్థించిరి. మరియు వారి ప్రార్థనలకు ఆయన జవాబిచ్చునని కూడా విశ్వసించి ప్రార్థించుచుండిరి.

యూదుల అధికారులును, పెద్దలును, శాస్త్రులును, పేతురు, యోహానులను పట్టుకుని మీరు యేసు నామమును బట్టి యెంత మాత్రమును మాటలాడకూడదు, బోధింపకూడదని వారికాజ్ఞాపించిరి. అయితే వారు తమ స్వజనులతో కలసికొని యేక మనస్సుతో దేవుని నామము మహిమపరచబడునట్లును, వారు బహు ధైర్యముగా వాక్యము బోధించగల్గునట్లును సహాయము చేయుమని ప్రార్థించిరి (అపొ.కా. 4:5-31).

**మొదటి క్రీస్తు సంఘము భయభక్తులు కలిగిన సంఘము :** అప్పుడు ప్రతివానికిని భయము కలిగెను అని వ్రాయబడి యున్నది. వారు సజీవుడైన దేవుని సేవించువారు. ఆయన తన కుమారుని పంపి వారిని తమ పాపముల నుండి విమోచించెను. వారాయన రాజ్యమైన సంఘములో యుండిరి. కావున అపొ.పౌలు వారిని ఇట్లు హెచ్చరించెను. "అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది దైవ కృప కలిగి



యుందము. ఆ కృప కలిగి వినయ, భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవ చేయుదము, ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు" (హెబ్రీ 12:28, 29).

**మొదటి క్రీస్తు సంఘము క్రియా జనాత్మక సంఘమై యుండెను :** అనేక మహత్కార్యములును, సూచక క్రియలును అపొస్తలుల ద్వారా జరిగించ బడెను. ఈనాడు అట్టి మహత్కార్యములు, సూచక క్రియలు ఏమియు జరిగించబడక పోయినను, క్రీస్తు సంఘమున్నచోట పని జరుగుట కనపడును. నిజ క్రైస్తవులు ఎక్కడ ఉన్నను వారు ఆత్మలు సంపాదించుటలోను, పరిచర్య చేయుటలోను, కృషి చేయుటలోను, బోధించుటలోను, విశ్వాస సంబంధమైన మంచి పోరాటమును పోరాడుటలోను నిమగ్నులై యుందురు. క్రీస్తు సంఘము ఎక్కడ ఉన్నను అది క్రియాజనాత్మక సంఘమై యుండును.

**మొదటి క్రీస్తు సంఘము పంచుకొను సంఘమై యుండెను :** విశ్వసించిన వారందరూ ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చర స్థిరాస్థులను అమ్మి అందరికి వారి వారి అక్కర కొలది పంచిపెట్టిరి.

మొదటి క్రీస్తు సంఘములు ఇచ్చే వారుగాని పుచ్చుకొనే వారు కాదు. పుచ్చుకొనుట కంటె ఇచ్చుట మేలని క్రీస్తు వారు చేసిన బోధను వారెరిగియుండిరి. మొదటి క్రైస్తవులు స్వార్ధపరులు కారు. స్వార్ధపరుడు క్రైస్తవుడు కాజాలడు, తనకు వలె తన పొరుగువానిని ప్రేమించలేడు. మొదటి క్రీస్తు సంఘము స్వార్ధము గల సంఘము కాదు. వారు పంచిపెట్టేవారు, తమకు కలిగినవాటిని పంచుకొనేవారు.

**మొదటి సంఘము ఆరాధించే సంఘమై యుండెను :** వారేక మనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుట దేవుని స్తుతించుచుండిరి. వారు రొట్టె విరుచుటలో అనగా ప్రభు రాత్రి భోజనము నాచరించుటలో యెడతెగక నిలకడగా యుండిరి. ప్రభు రాత్రి భోజనము వారు ప్రతి ఆదివారమున జరిగించుచుండిరి (అపొ.కా. 20:7).

క్రీస్తు చేసిన బలియాగమును జ్ఞాపకముంచుకొనుటకు గాను వారు దాని

నాచరించుచుండిరి (I కొరింథి 11: 27-29). వారి ఆరాధన సత్యారాధనయై యుండెను. దానిని వారు ఆత్మతో జరిగించుచుండిరి. ఆరాధనలో వారు పాటలు పాడిరి, ప్రార్థన చేసిరి, అపొస్తలులు బోధను వినిరి, ప్రభు రాత్రి భోజనము నాచరించిరి, కానుకలిచ్చిరి. వారి ఆరాధన దేవునికంగీకారయోగ్య మైనదై యుండెను.

**మొదటి క్రీస్తు సంఘము ఆనందముతో కూడిన సంఘమై యుండెను :** వారు ఆనందముతోను, నిష్కపటమైన హృదయముతోను ఇంటింటా ఆహారము పుచ్చుకొను చుండిరి. క్రీస్తు సంఘము స్థాపింపబడక కొన్ని వందల సంవత్సరములకు ముందే యెషయా ప్రవక్త దానిని గూర్చి యిట్లు ప్రవచించెను : "కావున మీరు ఆనందపడి రక్షణాధారములైన బావులలో నీళ్ళు చేదు కొందురు. ఆ దినమున మీరీలాగందురు, యెహోవాను స్తుతించుడి, ఆయన నామమును ప్రకటించుడి" (యెషయా 12:3,4).

**మొదటి క్రీస్తు సంఘము ప్రజలందరి యిష్టమును చూరగొన్నట్టిది :** వారు ప్రజలందరి వలన దయను పొందిరి, నిజ క్రైస్తవ్యము ప్రేమను జనింపజేయు నట్టిది. వారి రక్షకుడైన యేసుక్రీస్తు మనుష్యుల దయ యందును, దేవుని దయ యందును ఎట్లు పెరిగెనో, అట్లే మొదటి క్రైస్తవులు కూడాను (లూకా 2:52). వారు దేవుని దయను, మనుష్యుల దయను కూడా చూరగొనిరి. నిజ క్రైస్తవులున్న చోట ప్రేమ, విశ్వాసము, దయ తప్ప మరొకటి యుండదు.

**మొదటి క్రీస్తు సంఘము దినదినాభివృద్ధి జెందుచున్నట్టి సంఘమై యుండెను :** మరియు రక్షణ పొందుచున్న వారిని ప్రభువు అనుదినము వారితో చేర్చుచుండెను. గనుక వారి సంఖ్య దినదినము విస్తరించుచుండెను. అయితే ఈ రక్షణ పొందుచున్న వారెవరు? వారు యేసుక్రీస్తు నందు విశ్వసించినవారు, తమ పాపముల విషయమై మారుమనస్సు పొందినవారు, యేసు ప్రభువని తమ నోటితో ఒప్పుకొన్నవారు, పాప క్షమాపణ నిమిత్తము క్రీస్తు నామమున బాప్తిస్మము పొందినవారు.

మొదటి క్రీస్తు సంఘమే ఈనాడు మన మధ్య ఉన్నది. మొదటి శతాబ్దములో వారివలెనే నీవు కూడా యేసుప్రభువును నమ్ముకొని బాప్తిస్మము పొందిన యెడల, ఆ ప్రభువే నిన్ను తన సంఘముతో చేర్చుకొనును. మొదటి క్రీస్తు సంఘస్తుని వలెనే నీవు కూడా దేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించవచ్చును. ఈ రోజే మీ గ్రామములో యున్న క్రీస్తు సంఘమును దర్శించండి. లేదా మాకు ఒక జాబు వ్రాయండి.

**- జాషువా గూటం**

# సంఘ చరిత్రావలోకనము
## (A Survey of Church History)

*- Rod Rutherford*

**పరిచయము :**

పాత నిబంధనలో దేవుని ప్రజల యొక్క చరిత్ర నమ్మకత్వము, విశ్వాస భ్రష్టత్వము, మారు మనస్సు, పునరుద్ధరణయైయున్నది.

సంఘ చరిత్ర విషయములో కూడ యిది సత్యము. బైబిలును చదివిన తరువాత సంఘ చరిత్రను చదివితే క్రైస్తవునికి అది విలువైన పఠనమగును.

**1) ఆదిలో సంఘము పవిత్రముగా యుండెను :**

అది క్రీస్తుచే నిర్మించబడెను (మత్తయి 16:18).

అది యెరూషలేములో పెంతెకొస్తు దినమున ఆరంభించబడెను (అపొ.కా. 2)

రాజ్యమైన సంఘము యొక్క విత్తనము దేవుని వాక్యము (లూకా 8:11)

**2) ఆదిమ మాదిరి నుండి తొలగి పోవుదురని ప్రవచింపబడెను:**

అబద్ధ ప్రవక్తలను గూర్చి యేసు హెచ్చరించారు (మత్తయి 7:15).

పౌలు అబద్ధ బోధకులను గూర్చి హెచ్చరించాడు (అపొ.కా. 20:28-32).

విశ్వాస భ్రష్టత్వము సంభవించునని ముందుగనే చెప్పబడెను (2 థెస్స 2:1-10).

కొందరు విశ్వాసము నుండి తొలగి పోవుదురని ఆత్మ తేటగా చెప్పియున్నాడు (I తిమో 4:1-3).

**3) క్రొత్త నిబంధన మాదిరి నుండి ప్రారంభములో దిగువ రీతిగా తొలగిపోయిరి :**

**ఎ) పోపు అనే సంస్థ మొలకెత్తెను :**

రెండవ శతాబ్దములో స్థానిక సంఘములో అధ్యక్షత వహించు పెద్ద 'బిషప్పుగా' మార్పు జెందెను.

త్వరలో పలుకుబడి గల సంఘము యొక్క బిషప్పు మిగతా సంఘములపై ఏలుబడి ప్రారంభించెను.

నాల్గవ శతాబ్దము వచ్చుసరికి రోమ్, కాన్‌స్టాంటినోపిల్, అంతియొకయ, అలెగ్జాండ్రియ, యెరూషలేములో యున్న పెద్దలు (Patriarchs) ఏలుబడి చేయనారంభించిరి.

క్రీ॥శ॥ 606లో బోనిఫేస్ III అనువాడు 'సార్వజనిక బిషప్పు' అనే బిరుదును ధరించి మొదటి పోప్ ఆయెను.

**బి) మత గురువులు ఉద్భవించుట :**

యూదుల యొక్కయు, అన్యమతస్థుల యొక్కయు మాదిరిగా సంఘములో ప్రత్యేక మత గురువులు ఉద్భవించిరి.

గురువులు మాత్రమే బోధించాలి, ప్రభు రాత్రి భోజనమీయాలి, బాప్తిస్మ మియ్యాలి, పెండ్లిండ్లు చేయాలి, అంతిమ క్రియలు చేయాలి అనే దుర్బోధ మొదలిడిరి.

క్రీ॥శ॥ 1075 నాటికి పోప్ గ్రెగరీ VIII అనువాడు ఈ మత గురువులు బ్రహ్మచర్యము పాటించాలని శాసించాడు.

**సి) విశ్వాస ప్రమాణములు, కౌన్సిళ్లు :**

వివాద పరిష్కారము కొరకు రెండవ శతాబ్దము నాటికే కౌన్సిళ్లు ఏర్పడెను.

మొట్టమొదటి విశ్వాస ప్రమాణము క్రీ॥శ॥ 325లో నైసియాలో వ్రాయబడెను.

**డి) శిశు బాప్తిస్మము :**

ఆదిమ పాపము అనే అబద్ధ సిద్ధాంతము రెండవ శతాబ్దములోనే ఆరంభమాయెను. దానిని అగస్టీన్ అనేవాడు గొప్పగా వ్యాప్తి చేసెను.

ఆదిమ పాపము అనే సిద్ధాంతము శిశు బాప్తిస్మమునకు దారి తీసినది.

**ఇ) చిలకరింపు, కుమ్మరింపు :**

క్రీ॥శ॥ 251లో నోవోషియన్ అనే రోగి తన మంచము పైనే నీటితో చల్లించ బడెను. అది కుమ్మరింపాయెను. బాప్తిస్మమని చెప్పబడెను.

క్రీ॥శ॥ 1311లో రావెన్నలో జరిగిన కౌన్సిల్‌లో చిలకరింపు కుమ్మరింపులు ముంచడము వలె బాప్తిస్మమేయని ఆమోదించబడెను.

**ఎఫ్) వాద్య సంగీతము, క్వాయర్‌లు ప్రవేశము :**

క్రీ॥శ॥ 660లో పోపు వైటాలియన్ అనునతడు క్రైస్తవారాధనలో మొట్ట మొదటిగా వాద్య సంగీతము ప్రవేశ పెట్టెను.

1250వ సంవత్సరము వరకు కేథలిక్కు సంఘము దానిని తిరస్కరిం చుచు వచ్చెను.

నాల్గవ శతాబ్దములో ప్రత్యేకముగా పాటలు పాడే గుంపులు (Choirs) ఏర్పడెను.

**జి) మాస్ (Mass) అనబడే కేథలిక్కు ఆరాధన :**

రెండవ శతాబ్దములో కొద్దిమందికే ప్రభు రాత్రి భోజనం (Closed Comm-union) అను ఆచారము మొదలిడెను.

ఒకే అంశము (Communion of One Kind) 12వ శతాబ్దములో ఆరంభమాయెను.

క్రీ॥శ॥ 1215లో లేటరన్ కౌన్సిల్‌లో రొట్టె ద్రాక్షారసములు నిజముగా క్రీస్తు శరీర, రక్తములుగా మారుననే సిద్ధాంతము ప్రవేశపెట్టబడెను.

**హెచ్) మరియను ఆరాధించుట :**

క్రీ॥శ॥ 431లో ఎఫెసులో జరిగిన కౌన్సిల్ తరువాత "దేవుని తల్లియైన మరియం'' అను పదజాలము వాడుకలోనికి వచ్చెను.

1854లో మరియ "పాపరహిత గర్భధారిణి" (Immaculate Conception) అనే సిద్ధాంతము ప్రవేశ పెట్టబడెను.

**ఐ) ప్రతిమలను పూజించుట :**

ప్రతిమలను పూజించే దురాచారము కేథలిక్కులు సంఘములోనికి ప్రవేశ పెట్టిరి.

మృతులైన పరిశుద్ధుల యొక్క నీతి జీవించువారికి ఆపాదించవచ్చునని వారు బోధింప మొదలిడిరి.

అందువలన ''పాప క్షమాపణ పత్రముల" విక్రయములు ప్రారంభించ బడెను.

**జె) మత సంబంధ పండుగలు, సెలవు దినములు :**

యూదుల యొక్కయు, అన్యమతస్థుల యొక్కయు పండుగలు క్రైస్తవ్యములోనికి తేబడెను.

నైసియాలో జరిగిన కౌన్సిల్ క్రీ॥శ॥ 325లో ఈస్టర్ పండుగ చేయవలెనని ఉత్తర్వు జారీ చేసిరి.

**4) రోమన్ కేథలిక్కులకు పలుమార్లు ప్రతిపక్షము ఎదురాయెను :**

క్రీ॥శ॥ 1054లో గ్రీక్ ఆర్థోడాక్స్ సంఘము కేథలిక్కుల నుండి విడిపోయెను.

1150లో పీటర్ వాల్డో అనునతడు క్రొత్త నిబంధనను ప్రజల భాషలోనికి తర్జుమా చేసెను. దానిని కేథలిక్కులు వ్యతిరేకించిరి.

బొహెమియాకు చెందిన జాన్‌హస్ అనునతడు అందరు బైబిలు నొద్దకు మరలాలని హెచ్చరించాడు; అయితే 1415లో కేథలిక్కులు అతనిని ప్రమానుకు కట్టి కాల్చివేసిరి.

1382లో జాన్ విక్లిఫ్ అనునతడు బైబిలును ఇంగ్లీషులోనికి తర్జుమా చేసెను. అతడు సవరణోద్యమము యొక్క ఉదయ నక్షత్రము అని పిలువబడెను.

**5) ప్రొటెస్టాంటు సవరణోద్యమము రోమన్ కేథలిక్కుల నడ్డి చాలమట్టుకు విరిచెను :**

1517లో కేథలిక్కుల స్వామియైన మార్టిన్ లూథరు పాప క్షమాపణ పత్రముల విక్రయమును సవాలు చేసెను.

1530లో లూథరన్లు "ఆగ్స్ బర్గ్ కన్‌ఫెషన్ ఆఫ్ ఫెయిత్" అనే ప్రమాణ పుస్తకమును రచించి, అంగీకరించి మొట్టమొదటి ప్రొటెస్టాంట్ డినామినేషన్ అయ్యిరి.

1534లో ఇంగ్లాండ్ చక్రవర్తియైన హెన్రీ VIII అనునతడు కేథలిక్కుల నుండి

విడిపోయి చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు శిరస్సాయెను.

అల్‌రిక్ జ్వింగ్లీ అను స్విస్ సంస్కరణ కర్త క్రొత్త నిబంధనకు దగ్గరగా యుండెను.

జెనీవాలో జాన్ కేల్విన్ అనునతడు ఈ సవరణోద్యమమునకు సారధ్యము వహించెను. 'క్రైస్తవ మతము యొక్క విధులు' (Institues of Christian Religion) అను దానిని అతడు ప్రచుర పరచెను.

స్కాట్‌లాండ్‌లో జాన్ నాక్స్ అనునతడు సవరణోద్యమమును నడిపించెను. తత్ఫలితముగా ప్రెస్బిటేరియన్ సంఘము ఆరంభించబడెను.

జాన్ స్మిత్ అనునతడు 1600 సం॥లో బాప్టిస్ట సంఘము స్థాపించెను.

1739లో చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు చెందిన జాన్ వెస్లీ మెథడిస్టు సంఘమును స్థాపించెను.

**6) పునరుద్ధరణ ఉద్యమము విశ్వాసులను తిరిగి బైబిలునొద్దకు సంపూర్తిగా చేర్చెను :**

క్రీ॥శ॥ 1800 సంవత్సరములలో బైబిలు నొద్దకు తిరిగి వెళ్లుదము అని ప్రజలు విజ్ఞాపనలు ప్రారంభించిరి.

అప్పుడున్న కేథలిక్కు, ప్రొటెస్టాంటు సంఘములను సవరించుట కంటే క్రీస్తు సంఘమును పునరుద్ధరించుదాం అని వారు తలంచిరి.

అమెరికాలో ఈ పునరుద్ధరణ ఉద్యమమునకు థామస్ కేంబెల్, అలెగ్జాండరు కేంబెల్, వాల్టర్ స్కాట్, బార్డన్ W. స్కాట్ అను వారలు ముఖ్య నాయకులు.

**ముగింపు :**

చరిత్ర యొక్క పాఠములు నేర్చుకొనని వారు దాని పొరబాట్లను తిరగి చేసే ప్రమాదమున్నది.

అన్ని కాలములలోను బైబిలు మాత్రమే ప్రామాణికము. ప్రతి ఉద్యమము దానిని బట్టియే కొలువబడ వలెను.


– రాడ్ రూథర్‌ఫర్డ్



# సంఘములన్నీ మంచివేనా?

## (Is One Church as good as another?)

*- Dalton Key*



యేసు ఈ లోకములో జీవించి యుండగా, "నా సంఘమును నేను కట్టుదును" అని వాగ్దానము చేసారు (మత్తయి 16:18). ఆయన యేమి నిర్మింపదలచుకొన్నారు?

మన ప్రభువు ఒక డినామినేషన్‌ను స్థాపించ బూనుకొన్నారా? కాదు. డినామినేషన్ అనగా మొత్తములో నుండి విడిపోయిన, నామకార్థము చేయబడిన భాగము. మన చుట్టూ వందలాది డినామినేషన్లున్నవి. వారు క్రీస్తుకు చెందిన వారమని కొంతమట్టుకు చెప్పుకొంటారు. ఆదిమ సంఘం మొత్తములో తాము కొంత భాగమైనట్టు చెప్పుకొంటారు. సార్వజనిక సంఘ మొత్తములో తామొక భాగమై యున్నామని తలంతురు.

వారు తమ ప్రత్యేకమైన పేర్ల వలనను

బోధల వలనను ఒకరి నుండి మరొకరు వేరుగా యుందురు. వారి అలవాట్లు భిన్నమైనవి. యేసు తన సంఘమును కట్టుదునని చెప్పినప్పుడు ఆయన మనస్సులో ఒక డినామినేషన్ లేదు. తాను నిర్మించదలచుకొన్నది మొత్తములో ఒక భాగము కాదు గాని అదే సంపూర్ణముగా మొత్తమైయున్నది. పెంతెకొస్తు నాడు సంఘము స్థాపించబడినప్పుడు, రక్షింపబడిన వారు ప్రభువుచే సంఘముతో చేర్చబడిరి (అపొ.కా. 2:47). రక్షింపబడినవారు సంఘములో యుంటే, రక్షింపబడినవారే సంఘమైతే, సంఘము మొత్తములో ఒక భాగమని గుర్తింపబడనేరదు.

యేసు స్థాపింతునని వాగ్దానము చేసిన సంఘము ఆయన రక్తముచే రక్షింపబడినవారై యున్నారు. అది ఆయన శరీరము అని చెప్పబడినది (కొలస్స 1:18). దానికి ఆయనే శిరస్సు. సువార్తకు లోబడినవారందరు రక్షింపబడి ఆయన శరీరమైన సంఘముతో చేర్చబడుచున్నందున ఒకే ఒక్క శరీరమున్నది (ఎఫెసీ 4:4). ఎక్కడైనా ఎప్పుడైనా నమ్మకమైన క్రైస్తవులున్నప్పుడు, వారు దేవుని కృప వలన తమ పాప క్షమాపణ పొందియున్నారు. క్రీస్తు శరీరముగా, ఆయన నాయకత్వము చొప్పున చలించుచు ఆయనను ఆరాధించుచు, కృషి సల్పుచుయుందురు (ఎఫెసీ 5:24; కొలస్స 3:17). యేసు స్థాపించిన సంఘము ఒకే ఒక్కటి. అది ఆయనకే చెందును. ఆయన నామము ధరించును, ఆయన చిత్తము చొప్పున కృషి చేయును.

డినామినేషన్లు క్రీస్తు స్థాపించినవి కావు. క్రీస్తు స్థాపించిన సంఘము వేరు, డినామినేషన్లు వేరు. అందువలన అన్ని సంఘములు మంచివేయని తలంచుట క్రీస్తు అభిమతమునకు విరుద్ధము (మత్తయి 15:13-14).

– డాల్టన్ కీ



**Marcus Cicero (43 BC) of the Roman Empire wrote this amazing wisdom.**


1. The poor - work & work
2. The rich - exploit the poor
3. The soldier - protects both
4. The taxpayer - pays for all three
5. The banker - robs all four
6. The lawyer - misleads all five
7. The doctor - bills all six
8. The goons - scare all seven
9. The politician - lives happily on account of all eight.

**Written in 43 BC, valid even today!**

# భేదమును వివేచించుట


## (Discerning the Difference)

*- Frank Chesser*



క్రీస్తు సంఘ ఆరంభము దైవికము, దాని తత్వము ఆత్మీయము, దాని ఉనికి నిత్యము. దేవుని జ్ఞానమునకు అది ఒక గొప్ప చిహ్నము. అది సూక్ష్మమైనది, అందమైనది.

దేవునికి మానవునికి మధ్య పాపము అగాధము సృష్టించెను. వారిద్దరిని సమాధానపరచునది సంఘము. మానవులందరినీ ఒకే శరీరముగా ఏకపరచవలెననునది దేవుని నిత్య సంకల్పము (ఎఫెసీ 2:16). ఆ శరీరమే సంఘము (ఎఫెసీ 1:22-23). సంఘమును మాత్రమే యేసు రక్షించును (ఎఫెసీ 5:23). అది సువార్తకు లోబడి రక్షింపబడిన వారందరితో సమకూర్చబడి యున్నది (అపొ.కా. 2). రక్షించుటకు సువార్త ఒక్కటి మాత్రమే దేవుని శక్తియై యున్నది (రోమా 1:16). నోవహు ఓడకు వెలుపల ఎంత మంది రక్షింప బడిరో, సంఘమునకు వెలుపల యున్న వారు



సయితము అంతే యున్నారు.

ఇశ్రాయేలు ఆయన జనమై యుండిరి (ద్వితీ 32:10). సంఘము కూడ ఆయన హృదయానందకరమైనదిగా యుండ వలెను. సంఘము తన వరుడైన యేసు క్రీస్తుతో నిత్యత్వములో ఏకమగు కాలము కొరకు దేవుడు ఎదురు చూచుచున్నారు.

మతశాఖలు మానవ కల్పితములు. అవి భౌతికమైనవి. వాటి ఉనికి తాత్కాలికము. దేవుడు చెప్పిన దాని కంటే మానవుడు తన స్వేచ్ఛానుసారముగ జీవించుచున్నాడు. అందువలన అంతా గందరగోళము. "దేవుని స్వరూపియై యున్న క్రీస్తు మహిమ కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను" (2 కొరింథీ 4:4).


డినామినేషన్లను యేసు నాటలేదు. అందువలన అవి "పెల్లగింపబడును" (మత్తయి 15:13). వారి ఆరాధన డంబమైనది, యాంత్రికమైనది. దాని రాజ్య నిరీక్షణ భూసంబంధమైనది. వాటి నియమములు ఆచారకర్మమైనవి, సాంప్రదాయకమైనవి. "అబద్ధమార్గము లన్నియు నాకసహ్యములు" అని దావీదు చెప్పాడు (కీర్తన 119:128). అయితే వారిని ప్రేమించుదాం, వారి అసత్య మార్గమును ద్వేషించుదాము. పవిత్ర మేదో, అపవిత్రమేదో ఇశ్రాయేలీయులు తెలిసికొనవలెను (యెహెజ్కే 22:26). క్రైస్తవులు క్రీస్తు స్థాపించిన సంఘముకు, మానవులు స్థాపించిన మతశాఖలకు మధ్య యున్న భేదమును గ్రహించుకొన వలసియున్నది. ఆ తేడా చాలా గొప్పది!

**- ఫ్రేంక్ చెస్సెర్**

# ద్రాక్షావల్లి, తీగలు

## (The Vine and The Branches)

*- O.P. Baird*



"నేను నిజమైన ద్రాక్షావల్లిని. నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలించని ప్రతి తీగెను ఆయన తీసిపారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసిపారవేయును. నేను మీతో చెప్పిన మాటను బట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు. నా యందు నిలిచియుండుడి, మీ యందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో ఆలాగే నా యందు నిలిచియుంటేనే గాని మీరును ఫలింపరు.

"ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నా యందు నిలిచియుండునో నేను ఎవని యందు నిలిచియుండునో

వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా యుండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నా యందు నిలిచియుండని యెడల వాడు తీగె వలె బయట పారవేయబడి యెండిపోవును. మనుష్యులు అట్టి వాటిని పోగు చేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును. నా యందు మీరును మీ యందు నా మాటలను నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి; అది మీకు అనుగ్రహింపబడును. మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమ పరచబడును; అందువలన మీరు నాకు శిష్యులగుదురు" (యోహాను 15:1-8).

ఈ లేఖన భాగములో యేసు వాడిన దృష్టాంతము పాత నిబంధన లేఖనములలో కూడ పలుమార్లు కనబడును. ఐగుప్తులో నుండి ఆయన తోడుకొని వచ్చిన ప్రజలు ఆయన ద్రాక్షవల్లియని చెప్పబడినది. ఆయన వారిని తోడుకొని వచ్చి ఆయా జనాంగములను పారద్రోలి కానానులో నాటెను (కీర్తన 80:8-11). "ఇశ్రాయేలు వంశము సైన్యముల కధిపతియగు యెహోవా ద్రాక్షతోట, యూదా మనుష్యులు ఆయనకిష్టమైన వనము" (యెష 5:7), ఇదే విధమైన దృష్టాంతము యిర్మియాలోను యెహెజ్కేలులోను కనబడును, అయినను ఆ ప్రజలు ఆయనకు అవిధేయులైరి.

"శ్రేష్టమైన ద్రాక్షావల్లి వంటి దానిగా నేను నిన్ను నాటితిని. కేవలము నిక్కమైన విత్తనము వలని చెట్టు వంటి దానిగా నిన్ను నాటితిని; నాకు జాతిహీనపు ద్రాక్షావల్లి వలె నీవెట్లు భ్రష్ట సంతాన మైతివి?" (యిర్మి 2:21). ఫలములు ఫలించుటయే ద్రాక్షావల్లి యొక్క ప్రయోజనము. అది ఫలించని యెడల అది అగ్నిలో పారవేయబడి కాల్చివేయ బడును. యెహెజ్కేలు 15:1-8లో యున్న తలంపు కూడ అదియే.

పాత నిబంధనలో దేవుని ప్రజలు ఆయన ద్రాక్షతోటయై యున్నారు. యేసు వాక్యమైన దేవుడై ఆది నుండి యున్నవాడు (యోహాను 1:1). దేవుడు గనుక ఆయన ద్రాక్షావల్లి యొక్క యజమాని. ఆయన శరీరధారియైనప్పుడు "నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు అని చెప్పెను (యోహాను 15:1). "నేను ద్రాక్షావల్లిని మీరు నా తీగెలు" అని కూడా ఆయన చెప్పెను (యోహాను 15:5). క్రైస్తవులు ద్రాక్షావల్లిలో యున్నారు. ఏలయనగా వారు క్రీస్తులో యున్నారు (గలతీ 3:26-27; రోమా 6:3-4).

తీగెల యొక్క జీవము ద్రాక్షావల్లి నుండి వచ్చును. తీగె ఫలములు ఫలించాలంటే ద్రాక్షావల్లిలోనే యుండాలి. మనము దేవుని మహిమ కొరకు ఫలములు ఫలించాలంటే క్రీస్తులో నిలిచి యుండాలి. అందువలననే "ఎవడు నా యందు నిలిచియుండునో నేను ఎవని


యందు నిలిచియుండునో వాడు బహుగా ఫలించును. నాకు వేరుగా యుండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నా యందు నిలిచియుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి యెండి పోవును. మనుష్యులు అట్టి వాటిని పోగు చేసి అగ్నిలో పారవేతురు" అని యేసు చెప్పెను (యోహాను 15:5-6).

ఫలములు ఫలించుటే ద్రాక్షావల్లి యొక్క ప్రయోజనము. అది సహజముగా ఫలములు ఫలించును. క్రీస్తు నందున్న వారు ఒక క్రొత్త జన్మను అనుభవించారు. వారు క్రొత్తవారు, గతంలో కంటే ఇప్పుడు క్రొత్త తత్వము గలవారు. "అందువలన ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను'' అని చెప్పబడినది (2 కొరింథీ 5:17). క్రైస్తవుడు దేవ స్వభావమందు పాలి భాగస్థుడు (2 పేతురు 1:3-4).

ఆయన ఆజ్ఞాపించిన వాటన్నిటికీ విధేయత చూపుటయే ఆయునకు ఫలములు ఫలించుట యగును. యిది అనేక లేఖన భాగములలో మనకు వివరించబడినది. "అయితే ఆత్మఫల మేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము. ఇట్టి వాటికి విరోధమైన నియుమమేదియు లేదు'' (గలతీ 5:22-23). కొలస్సయులో యున్న క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు: "మీరు సంపూర్ణ జ్ఞానమును, ఆత్మ సంబంధమైన వివేకము గలవారును, ఆయన చిత్తమును సంపూర్ణముగా గ్రహించినవారై ప్రతి సత్కార్యములలో సఫలులగుచు అన్ని విషయములలో ప్రభువును సంతోష పెట్టునట్లు ఆయునకు తగినట్లుగా నడుచుకొనవలెనని......... తండ్రికి మీరు కృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలెననియు దేవుని బతిమలాడుచున్నాము" (కొలస్స 1:9-10).

సువార్త ప్రకటించుట ద్వారా ఆత్మలను సంపాదించుట ఫలములు ఫలించుటలో ముఖ్య భాగము. రోమాలో యున్న క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు: "సహోదరులారా, నేను ఇతరులైన అన్యజనములలో ఫలము పొందినట్లు మీలో కూడ ఫలమేదైనను పొందవలెనని అనేక పర్యాయములు మీ యొద్దకు రానుద్దేశించితిని" (రోమా 1:13). పౌలు తన జీవితమును సువార్త ప్రకటించుటకు అప్పగించుట ద్వారా ఎక్కువ ఫలించెను. అట్లే ప్రతి క్రైస్తవుడు దేవుని వాక్య జ్ఞానము నందు అభివృద్ధి జెందుచు, ఆ జ్ఞానమును దేవుని మహిమార్థము ఆచరణలోనికి తేవలెను.

- ఓ.పి. బైర్డ్



# క్రైస్తవుడెవరు?
# (Who is a Christian?)

*- Ronnie Gootam*

**అపొ.కా. 11:26; 26:28; 1 పేతురు 4:16; యెష 62:2**



**పరిచయము :**

"క్రైస్తవుడను పేరును గూర్చి లోకం గందరగోళంగా యుంది".

"ఆ పేరు ఒక వ్యక్తిదే గాని ఒక దేశానిది గాని, సంఘానిది గాని కాదు".

"సంఘం క్రీస్తుది గాని క్రైస్తవ సంఘం కాదు".

**క్రైస్తవులు కానివారు :**

**ఎ) సత్పురుషులందరు క్రైస్తవులు కారు:**

నైతిక సద్వర్తన క్రైస్తవుని లక్షణమే గాని, దాని వలన మాత్రమే ఒకడు క్రైస్తవుడు కాజాలడు.

కొర్నేలి సద్వర్తనుడే అయినను, అతడు రక్షణ పొందవలసి వచ్చింది. అపొ.కా. 10,11 అధ్యా.

మంచివాడనబడే వానికి కూడ రక్షణ అవసరం.

**బి) భక్తిపరులందరు క్రైస్తవులు కారు :**

ఏథెన్సు పుర ప్రజలు బహు భక్తిగల వారు. అపొ.కా. 17:22.

అన్ని మతాల్లోను భక్తిపరులున్నారు

గాని వారి భక్తి సద్భక్తి కాదు. యాకోబు 1:27.

**సి) మతశాఖలవారు క్రైస్తవులు కారు :**

ఏదో ఒక సంఘంలో (శాఖలో) చేరిపోతే క్రైస్తవులమైపోలేము. క్రీస్తు తన స్వరక్తం యిచ్చి తన సంఘాన్ని కొన్నాడు గాని ఒక శాఖను కాదు. అపొ.కా. 20:28.

**క్రైస్తవుడనగా :**

**ఎ) ఒక నూతన సృష్టి. 2 కొరింథి 5:17:**

అతడు క్రొత్తగా జన్మించినవాడు. యోహాను 3:3-5

క్రొత్త జీవితాన్ని జీవించేవాడు. కొలస్స 3:1-9.

క్రీస్తు రాజ్యపౌరుడు. కొలస్స 1:13.

**బి)** క్రీస్తు శరీరంలో ఒక అవయవము. 1 కొరింథి 12:20. ఒకని కొకరు అవయువముల వంటివారు. రోమా 12:5. శరీరమే సంఘము గనుక క్రైస్తవుడు క్రీస్తు సంఘ సభ్యుడు. ఎఫెసీ 1:23. మతశాఖలతో పొత్తులేనివాడు. 2 కొరింథి 6:18.

**సి) క్రీస్తులో యున్నవాడు :**

క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినవాడు. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి". (రోమా 6:3-4).

"క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గలతీ 3-27)


"దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" (1 పేతురు 3:21).

ఆయనతో పాతిపెట్టబడి ఆయనతో లేపబడినవాడు.

"మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి" (కొలస్స 2:12).

క్రైస్తవుడు మరణ పర్యంతము క్రీస్తులో నిలిచియుండువాడు. యోహాను 15:4; ప్రకటన 2:10.

**- రోనీ గూటం**



# ఇవి ఎవనికి లేకపోవునో....

## (He who lacks these Things....)

*- Therman Hodge*



"ఇవి మీకు కలిగి విస్తరించిన యెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవ జ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను, నిష్ఫలులైనను కాకుండ చేయును. ఇవి ఎవనికి లేక పోవునో వాడు తన పూర్వ పాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచిపోయి గ్రుడ్డివాడును, దూరదృష్టి లేనివాడు నగును" (2 పేతురు 1:8-9).

ఇక్కడ రెండు రకములైన క్రైస్తవులను మనము చూచుచున్నాము : క్రైస్తవ సద్గుణములను కలిగియున్నవాడు, వాటిలో అభివృద్ధి జెందుచున్నవాడు ఒకడైతే మరియొకడు ఈ క్రైస్తవ లక్షణములను లేనివాడు. ఈ సత్ క్రైస్తవ లక్షణములలో కొందరు ఎందుకు పెరగరు?

వారు తమ గత పాపముల నుండి కడుగబడిన వారమని మరచిపోయారు. కొందరు క్రైస్తవులు ఎందుకు

పడిపోతారంటే వారు తమ గత పాపముల నుండి విడుదల చేయబడిన వారమని మరచిపోయారు. దిగువ సంగతులను వారు మరచిపోయారు :

దేవుడు వారిని ఎంతో ప్రేమించారు (యోహాను 3:16).

రక్షించడానికి సువార్త దేవుని శక్తియై యున్నది (రోమా 1:16).

లేఖనముల ప్రకారము క్రీస్తు వారి పాపముల నిమిత్తము మృతి బొందెను (I కొరింథీ 15:3-4).

వారిని ప్రేమించి వారి కొరకు మరణించిన దేవుని కుమారుని మరిచారు (I యోహాను 1:7).

వారు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడ్డారు (ఎఫెసీ 2:8).

ఆయన తన కనికరము చొప్పున మనలను రక్షించారు (తీతు 1:5).

మరచిపోవుట అంటే ఆత్మీయముగా మరణించుటే.

కొందరు క్రైస్తవులు గ్రుడ్డివారు, దూరదృష్టి లేనివారు. క్రైస్తవ సద్గుణము లను మనం కలిగియుండకపోతే, మనం దూరదృష్టి లేనివారము, ఆత్మీయముగా గ్రుడ్డివారము. అవును మనం గ్రుడ్డివారమే.

ఆత్మీయాశీర్వాదములన్నీ (ఎఫెసీ 1:3).

శోధనలు వచ్చినప్పుడు తప్పించు కొను మార్గమును ఆయన కలుగ జేయును (I కొరింథీ 10:13).

దుష్ట సాంగత్యము మంచి నడవడిని చెరుపును (I కొరింథీ 15:13).

పాపభోగము స్వల్పకాలమే (హెబ్రీ 11:25).

పరలోకంలో నిజంగా అనేక నివాసములు కలవు (యోహాను 14:1-3).

లవొదికయలో యున్న సంఘము ఆత్మీయ అంధత్వమునకు మాదిరియై యున్నది (ప్రక 3:14-17).

మనం గత పాపముల నుండి శుద్ధి నొందిన వారమని మరువకుండునట్లు దేవుడు మనకు సహాయం చేయును గాక. మనం ఈ జీవితానంతరం చూడగలిగితే, పరలోక నివాసములను చూడగలిగితే ఈ క్రైస్తవ సద్గుణములను కలిగియుండాలి: "ఈ హేతువు చేతనే మీ మట్టుకు మీరు పూర్ణ జాగ్రత్తగలవారై మీ విశ్వాసము నందు సద్గుణమును, సద్గుణము నందు జ్ఞానమును, జ్ఞానము నందు ఆశా నిగ్రహమును, ఆశా నిగ్రహము నందు సహనమును, సహనము నందు భక్తిని, భక్తి యందు సహోదర ప్రేమను, సహోదర ప్రేమ యందు దయను అమర్చుకొనుడి" (2 పేతురు 1:5-7).

**– థెర్మన్ హాడ్జ్**

# చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను

# (I will dwell in the House of the Lord Forever)

*- Kabita Gootam*



ఇశ్రాయేలీయుల మధుర గాయకుడు నగు రాజైన దావీదు, 3000 సం॥ల క్రిందట ఇశ్రాయేలును 40 సం॥లు పాలించెను. దావీదు అనగా ప్రియమైన వాడు అని అర్థము. బెత్లెహేమీయుడైన యెష్షయి యొక్క ఎనిమిదవ కుమారుడు, దేవునికి యిష్టానుసారుడైన మనుష్యుడు. అతడు బహు శూరుడును రూపసియై యుండి తన తండ్రి గొఱ్ఱెలను మేపు చుండెను. దావీదు మహా శూరుడైన గొల్యాతును వడిసెలతోను రాతితోను కొట్టి చంపి ఇశ్రాయేలీయులకు జయము కలుగజేసెను (I సమయేలు 17).

రాజైన దావీదు యొక్క జీవితము మరియు పాలన పరిశుద్ధ గ్రంథములో I సమూయేలు, II సమూయేలు, I రాజులు, I దిన వృత్తాంతములు నందు మనము చూడగలము. అతడు ప్రేమ కలిగిన వ్యక్తి. రాజైన సౌలు నుండి తప్పించుకొని పోయిన కాలమందు అతని తల్లిదండ్రుల యొక్క సంరక్షణ చూచుకొనెను (I సమూయేలు 22:3). అతడు ప్రేమించే భర్తగా నుండెను (II సమూయేలు 12:15-23). అతని కుమారుడైన అబ్షాలోము కొరకు ఎలుగెత్తి ఏడ్చెను (II సమూయేలు 13:31, 14:1, 18:33). ఒక మంచి తండ్రిగా గొప్పవాడైన సొలోమోనుకు సలహాదారుడై యుండెను.

రాజైన దావీదు యొక్క మంచి లక్షణం ఏమిటంటే అతడు ప్రతి విషయములోను దేవునికి కృతజ్ఞత కలిగియుండెను. కీర్తనల గ్రంథము దావీదు రచించిన స్తోత్ర గీతములు. దేవుని మందిరములో నివసించుటకు అపారమైన ఆసక్తి కలిగియుండెను.

దేవుని యొక్క ఆలయం అనగా ప్రత్యక్ష గుడారము లేదా మందిరము.

దేవుడు మోషేకు యిలాగు ఆజ్ఞాపించెను : "నేను వారిలో నివసించు నట్లు వారు నాకు పరిశుద్ధ స్థలమును నిర్మింపవలెను" (నిర్గమ కాండము 25:8).

దేవుడు ఆ మందిరము నిర్మింప బడుటకు కావలసిన అన్ని వివరములు వారికి యిచ్చెను. ఆ మందిరము వారితో కూడా అరణ్య మార్గమంతటిలో ఉండెను. "ఇశ్రాయేలీయులు కానాను దేశము స్వాధీనపరచుకొనిన తరువాత వారందరు షిలోహునకు కూడి వచ్చి అక్కడ ప్రత్యక్ష గుడారము వేసిరి" (యెహోషువ 18:1). ప్రవక్త సమూయేలు యొక్క కాలము వరకు అక్కడే అది ఉన్నది (క్రీ॥శ॥ 50-500 సం॥). ఇశ్రాయేలీయులకును ఫిలిష్తీయులకు జరిగిన యుద్ధకాలమందు దేవుని యొక్క నిబంధన మందసము గుడారమునకు తీసుకొని రాబడినది (I సమూయేలు 4:34). యెహోవా మందిరము ఏడు నెలలు షిలిష్తీయుల దేశము అష్టోదు నందు ఉండెను. "అంతట కిర్యత్యారీము వారు వచ్చి యెహోవా మందసమును తీసుకొనిపోయి కొండయందుండే అబీనాదాబు ఇంట చేర్చెను" (I సముయేలు 7:1,2). దావీదు యెహోవా మందసమును తీసికొనివచ్చి గుడారము మధ్యను దాని కొరకు ఏర్పరచిన స్థలమున నుంచగా, దావీదు దహన బలులను సమాధాన బలులను యెహోవా సన్నిధిని అర్పించెను (II సమూయేలు 6:17). రాజైన సోలోమోను యెరుషలేములో దేవుని యొక్క గొప్ప ఆలయమును నిర్మించినంత వరకు అక్కడే అది ఉన్నది. దేవుని ఆలయం రాజైన సోలోమోను నిర్మించినప్పటికి దానికి అవసరమైన బంగారం, వెండి మొదలగు వాటిని మరియు నమూనాను దావీదు సమకూర్చెను.

మరియు దావీదు యిలా చెప్పెను "మరియు నా దేవుని మందిరము మీద నాకు కలిగియున్న మక్కువ చేత నేను ఆ ప్రతిష్ఠితమైన మందిరము నిమిత్తము సంపాదించియుంచిన వస్తువులు గాక, నా స్వంతమైన బంగారమును, వెండిని నా దేవుని మందిరము నిమిత్తము నేనిచ్చెదను" (I దినవృత్తాంతములు 29:3).

కీర్తనాకారుడు ఈవిధంగా పాడెను : "యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవిత కాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను" (కీర్తనలు 27:4). "యెహోవా, నీ నివాస మందిరమును నీ తేజో మహిమ నిలుచు స్థలమును నేను ప్రేమించుచున్నాను" (కీర్తనలు 26:8). "దుప్పి నీటివాగుల కొరకు ఆశపడునట్లు దేవా, నీ కొరకు నా ప్రాణము ఆశపడుచున్నది" (కీర్తనలు 42:1).

రాజైన దావీదు వేకువనే దేవుని

ఉనికిని కోరుకున్నాడు, "దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదకుదును. నీళ్లు లేక యెండియున్న దేశమందు నా ప్రాణము నీ కొరకు తృష్ణగొనియున్నది" (కీర్తనలు 63:1-2). "సాయంకాలమున ఉదయమున మధ్యాహ్నమున నేను ధ్యానించుచు మొఱపెట్టుకొందును" (కీర్తనలు 55:17). "అయినను పగటివేళ యెహోవా తన కృప కలుగ నాజ్ఞాపిం చును. రాత్రివేళ ఆయనను గూర్చిన కీర్తనయు నా జీవదాతయైన దేవుని గూర్చిన ప్రార్థనయు నాకు తోడుగా ఉండును" (కీర్తనలు 42:8). "నీ యింటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించియున్నది. నిన్ను నిందించిన వారి నిందలు నా మీద పడియున్నవి" (కీర్తనలు 69:9).

దావీదు దేవుని ఆలయములో నివసించుటకు గొప్ప ఆసక్తి కలిగియుండెడివాడు. "యెహోవా మందిరమునకు వెళ్లుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని" (కీర్తనలు 122:1). "యెహోవా, నీ నివాసములు ఎంత రమ్యములు. యెహోవా మందిరావరణములను చూడవలెనని నా ప్రాణము ఎంతో ఆశపడుచున్నది. అది సొమ్మసిల్లుచున్నది. జీవముగల దేవుని దర్శించుటకు నా హృదయమును నా శరీరమును ఆనందముతో కేకలు వేయుచున్నవి. నీ బలిపీఠము నొద్దనే పిచ్చుకలకు నివాసము దొరికెను. పిల్లలు పెట్టుటకు వాన కోవెలకు గూటి స్థలము దొరికెను. నీ మందిరము నందు నివసించువారు ధన్యులు. వారు నిత్యము నిన్ను స్తుతించుదురు. నీ వలన బలము నొందు మనుష్యులు ధన్యులు. యాత్ర చేయు మార్గములు వారికి అతి ప్రియములు. వారు బాకా లోయలో బడి వెళ్లుచు దానిని జలమయముగా చేయుదురు. తొలకరి వాన దానిని దీవెనలతో కప్పును. వారు నానాటికి బలాభివృద్ధి నొందుచు ప్రయాణము చేయుదురు. వారిలో ప్రతివాడును సీయోనులో దేవుని సన్నిధిని కనబడును. దేవా, మాకేడెమా, దృష్టించుము. నీవు అభిషేకించినవాని ముఖమును లక్షింపుము. నీ ఆవరణములో ఒక దినము గడుపుట వెయ్యి దినముల కంటె శ్రేష్ఠము. భక్తిహీనుల గుడారములో నివసించుట కంటె నా దేవుని మందిర ద్వారము నొద్ద నుండుట నాకిష్టము" (కీర్తనలు 84:1-10).

ప్రవక్త సమూయేలు తల్లియైన హన్నా అతడు పుట్టక మునుపే వాని బ్రదుకు దినములన్నిటను యెహోవాకు ప్రతిష్ఠించెను (I సమూయేలు 1:11,28). లూకా సువార్తలో కొంతమంది ప్రవక్తలైన ప్రవక్త్రిలు స్త్రీలను మనము చూడగలము. అన్నా, మిరియాము, దెబోరా, హుల్దా మొదలగువారు.

"మరియు ఆషేరు గోత్రికురాలును

పనుయేలు కుమార్తెయునైన అన్న అను ఒక ప్రవక్త్రి యుండెను. ఆమె కన్యాత్వము మొదలు ఏడేండ్లు పెనిమిటితో సంసారము చేసి బహుకాలము గడిచినదై, యెనుబది నాలుగు సంవత్సరములు విధవరాలైయుండి, దేవాలయము విడువక ఉపవాస ప్రార్థనలతో రేయింబగళ్లు సేవ చేయుచుండెను (లూకా 2:36,37).


భక్తిపరురాలైన ప్రవక్త్రియగు అన్నా కూడా దావీదు వలె దేవుని మందిరములో నివసించుటకు అపారమైన ఆశక్తి కలిగి యుండెను. దావీదు వలె అన్నా కూడా దేవుని మందిరములో నివసించుటకు ఇష్టపడెను. 1) ఆమె ఉపవాసముతో దేవునికి సేవ చేసెను. ఆమె ఏ రకమైన సేవ చేసేదో ఖచ్చితముగా వ్రాయబడ లేదు గాని ఆమె చేసిన పని చాలా ప్రేమపూర్వకముగా చేసెడిది అని సూచించబడియున్నది. అది చాలా ఘనతగా ఎంచబడినది. సంఘ పరిచారకు రాలగు ఫీబే రోమా (16:1-2) యుహొదియను, సుంటుకేసు వలె దేవుని మందిరములో సేవ చేయుచుండెను. 2) ఉపవానము 3) ప్రార్థనతో రేయింబగళ్లు సేవ చేయుచుండెను. 4) ఆమె ప్రభువుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచుండెను. "నీ మందిరమందు నివసించువారు ధన్యులు. వారు నిత్యము నిన్ను స్తుతించుదురు" (కీర్తనలు 84:4). 5) ఆమె విమోచన కొరకు కనిపెట్టుచున్న వారందరితో ఆయనను గూర్చి మాట్లాడు చుండెను. ప్రతి తొలుచూలు మగపిల్ల ప్రభువుకు ప్రతిష్ఠ చేయబడవలెనని ధర్మశాస్త్రమందు వ్రాయబడినట్లు తల్లిదండ్రులు శిశువైన యేసును దేవాలయములోనికి తీసుకొనివచ్చెను (లూకా 2:23). అప్పుడు అన్నా శిశువైన యేసును చూచి యితడే మన రక్షకుడని ఆయన కొరకు కనిపెట్టుచున్న వారందరితో చెప్పెను.

ప్రవక్త్రి ఆమె జీవితం అంతా దేవుని సేవకు అంకితం చేసెను. ఆమె బ్రదుకు దినములన్నియు దేవుని మందిరములో నివసించినది. మనమందరము కూడా దేవుని మందిరములో నివసించుటకు అపారమైన ఆశక్తి గలవారిగా వుండవలెను.

సజీవుడైన దేవుని సంఘములో మనము బ్రదుకు దినములన్నియు దేవుని సేవ చేయుచు, ప్రార్థనలలోను విమోచకుని ప్రకటించుచు జీవించవలెను.

మనము ఎల్లప్పుడు దేవుని మందిరములో నివాసము చేయుటకు ప్రయత్నము చేసెదము గాక! (కీర్తనలు 23:6).

**- కబితా గూటం**



# ఆరాధన అనగాయేమి?
# (What is Worship?)

*- Jerry Bates*

క్రైస్తవులు చేయు ప్రాముఖ్య విధులలో ఆరాధన ఒకటియై యున్నది. ఆధునిక ఆరాధనలో మానవులు దేవుని వాక్యాధారము లేని అనేక సంగతులను కల్పించారు. అందువలన మాట చేత గాని, క్రియ చేత గాని, మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు సమస్తమును ఆయన పేరట చేయుడి" యని అపో.పౌలు చెప్పాడు (కొలస్స 3:17).

యేసు పేరట ఏదైనా చేయడం అంటే ఆయన అధికారము చొప్పున చేయుట. బైబిలు ఆధారమే లేని ఆరాధన వ్యర్థము అనగా నిష్ప్రయోజనము (మత్తయి 15:9). గనుక బైబిలు సంబంధమైన ఆరాధనలో యేమేమి ఉన్నదో తెలిసికొని మనము చేయు ఆరాధన దేవునికి అంగీకారయోగ్యముగా యుండునట్లు చూచుకొనవలెను.

## ఆరాధన అనగాయేమి?

క్రొత్త నిబంధనలో వాడబడిన ఆరాధన అను పదమునకు వంగి నమస్కరించుట సాగిలపడుట లేక అమితమైన భక్తి గౌరవములను చూపుట యని అర్థము. అది భక్తిని, గౌరవమును, విధేయతను చూపుట. యోహాను 4:23-24 ఆరాధనను గూర్చి ఇట్లు చెప్పుచున్నది : "యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యము తోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చే యున్నది. తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచు న్నాడు; దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యము తోను ఆరాధింపవలెను". యథార్థముగా ఆరాధించువారిని గూర్చి యేసు చెప్పినందున యథార్థముగా ఆరాధింపని వారుందురని మనకు గ్రాహ్యమగు చున్నది.

**మనము తండ్రియైన దేవుని ఆరాధించాలి.** యిది ప్రేమను సన్నిహిత త్వాన్ని సూచించుచున్నది (ఎఫెసీ 1:3; లూకా 11:2-4). అయినను దేవుని యెడల మన కుండవలసిన భక్తి భావములు, సంభ్రమాశ్చర్యములు కొనసాగుచు యుండాలి. ఆయన యెడల ఇట్టి భావములకు ఆయన అర్హుడు. ఆరాధన ఆత్మతోను, సత్యముతోను

యుండాలి. ఆత్మతో కూడిన ఆరాధన హృదయ పూర్వకముగా నిష్కపటముగా యుండును. మరియు దేవుడు తన వాక్యములో చెప్పిన రీతిగా చేయుట సత్యారాధనయై యుండును. "నీ వాక్యమే సత్యము'' అని యేసు చెప్పారు (యోహాను 17:17). గనుక సత్యముతో ఆరాధించుట యనగా ఆయన చెప్పినట్లు చేయుటయే.

**దేవుని ఘనపరచు క్రియ ఆరాధనయై యున్నది.** ఆరాధింపబడవలసినవారు దేవుడే గాని మానవుడు కాదని మనము గ్రహించుకోవాలి. దేవుడెవరోయని తెలుసుకొని ఆయనను గుర్తించుట నీవెవరోయని గుర్తించుట; తదను గుణంగా స్పందించుటయే ఆరాధనయని ఒకాయన అన్నారు. యిది ఒక సూక్ష్మ నిర్వచనం. ఈ పాఠంలో దానిని మూలముగా వినియోగించుటకు ప్రయత్నించుదాం.

**ఆరాధనలో దేవుడెవరో తెలుసుకొని గుర్తించుట ముఖ్యము :** దేవుడు సృష్టికర్త. ఆయన భూమ్యాకాశములను అందలి సమస్తమును సృజించినాడు (ఆది.కా. 1:1; కొలస్స 1:16). ఆయన ఒక్కడే నిజమైన దేవుడు (నిర్గ 20:2-3). ఆయన సంపూర్తిగా యదార్థవంతుడు, నీతిమంతుడు, న్యాయవంతుడు (మార్కు 10:18). ఆయన ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుడు అని యెషయా చెప్పినప్పుడు ఈ సత్యాన్ని వక్కాణించు చున్నాడు (యెషయా 1:4; 43:15). ఇది ఒక విపరీత విరుద్ధము. పరిశుద్ధుడు మన మధ్య యున్నాడు. "సీయోను నివాసీ ఉత్సాహధ్వని బిగ్గరగా చేయుము. నీ మధ్య నున్న ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుడు ఘనుడైయున్నాడు" (యెషయా 12:6).

ప్రవక్తయైన యెషయా దైవ దర్శనమును పొందిన తరువాత "అయ్యో అపవిత్రమైన పెదవులు గలవాడను" అని అరిచాడు (యెషయా 6:5). మనము తరచు నీతిమంతులుగా సద్వర్తనులుగా ఎంచుకొనుచున్నను దేవునితో పోల్చి నపుడు మనము పాపతుల్యులము. దేవుని పరిపూర్ణ స్థాయి అది. మానవుని మంచితనము కంటే ఎంతో ఉన్నత మైనది. గనుక ఆరాధనలో ఒకడు తన పాపపు తత్వాన్ని అనర్హతను గుర్తిస్తాడు. దేవుని సమీపించుటకు అతని అయోగ్య తను గుర్తిస్తాడు (లూకా 5:8; యెష 6:5). యిది ఆరాధించువాని హృదయములో కృతజ్ఞతను వినయమును ప్రోత్సహి స్తుంది.

మూడవదిగా మనము సరియైన విధముగా స్పందించాలి. సరియైన స్పందన అనగా ఏమిటి? ఇందులో అనేక సంగతులు ఇమిడియున్నాయి. 1) మనము వినయ విధేయతలు కలిగి దేవునిపై ఆధారపడాలి. 2) కృతజ్ఞతా భావము కలిగియుండాలి. మానవుడు కృతజ్ఞత కలిగియుండాలని బైబిలు

ప్రోత్సహించుచున్నది. మన ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి ఎల్లప్పుడు కృతజ్ఞత చెల్లించుచు యుండాలి (ఎఫెసీ 5:20). 3) అట్లే మనము సంతోషముతో నిండియుండాలి. "ప్రభువు నందు ఎల్లప్పుడును ఆనందిం చుడి మరల చెప్పుదును ఆనందించుడి" (ఫిలిప్పీ 4:4). "కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు దేవుడు విశ్వాసము ద్వారా సమస్త ఆనందముతోను సహనముతోను మిమ్మును నింపును గాక" (రోమా 15:13). 4) ఆయన చిత్తముకు మనము సంపూర్తిగా సమర్పించుకొన వలెను. "కాబట్టి సహోదరులారా, పరిశు ద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్య మును బట్టి మిమ్మును బతిమాలుకొను చున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది".

అన్నీ కరెక్టుగా ఆరాధించితే సరిపోదు. అది పవిత్ర జీవితమునకు నడిపించాలి. మన జీవిత విధానము నుండి మన ఆరాధనను వేరు చేయలేము. పరిశుద్ధ జీవితం మన ఆరాధన యనంతరం కనపడని యెడల దేవుడు మన ఆరాధనను ద్వేషిస్తారు.

"మీ పండుగ దినములు నేను అసహ్యించుకొనుచున్నాను. వాటిని నీచముగా ఎంచుచున్నాను. మీ వ్రత దినములలో కలుగు వాసనను నేను ఆఘ్రాణించనొల్లను. నాకు దహన బలులును; సమాధాన బలులుగా మీరర్పించు క్రొవ్విన పశువులను నేను చూడను'' (ఆమోసు 5:21-22). ఆమోసు కాలములో ఇశ్రాయేలీయులు దేవుని సరిగానే ఆరాధించుచున్నారు. గాని వారి జీవితములో పరిశుద్ధత లేదు. గనుక దేవుడు వారి ఆరాధనను తిరస్కరించారు.

**ఆరాధన యొక్క ప్రయోజనములు ఆరాధన యొక్క రెండవ ఉద్దేశ్యము సహోదరులను హెచ్చరించుటయే :**

"కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక ఒకనినొకడు హెచ్చరించుచు ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరియెక్కువగా ఆలాగు చేయుచు ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుట కును ఒకనినొకడు పురికొల్పవలెను" (హెబ్రీ 10:25). సమాజముగా (సంఘముగా) కూడుకొనుటను ఇది వక్కాణించుచున్నది. సంఘముగా కూడుకొనకుండా ఒకరినొకరు హెచ్చరించలేము.

"సమస్తమును క్షేమాభివృద్ధి కలుగుటకై జరుగనియ్యుడి" యని కొరింథులోని సంఘమునకు అపొ.పౌలు సలహా యిచ్చాడు. (1కొరింథీ 14:26). క్షేమాభివృద్ధి పెరుగుదలను సూచించు పదము 1 కొరింథీ 1లో 7సార్లు

వినియోగించబడెను. ఆరాధనలో యున్న ఆత్మీయం వరములను గూర్చిన లోపములను సరిదిద్దుటకు పౌలు కొరింథీయులకు పత్రికలు వ్రాసాడు. అయినను సంఘము యొక్కయు క్రైస్తవుల యొక్కయు క్షేమాభివృద్ధియే ముఖ్య ఉద్దేశ్యము.

ఆరాధన యొక్క మరియొక ఉద్దేశ్యము మన రక్షణను ప్రకటించుట కును క్రీస్తులో మన ఐక్యతను చాటుటకును అయియున్నది. "మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకొనుటయే గదా. మనము విరచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలు పుచ్చుకొనుటయే గదా. మనమందరము ఆ ఒక్కటే రొట్టెలో పాలు పుచ్చుకొను చున్నాము. రొట్టె ఒక్కటే గనుక అనేకులైన మనము ఒక్కటే శరీరమైయున్నాము". (1 కొరింథీ 10:16-17). దాని తదుపరి అధ్యాయములో "మీరు ఈ రొట్టెను తిని, ఈ పాత్రలోనిది త్రాగునప్పుడల్లా ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రసరించుదురు" అని చెప్పాడు (1 కొరింథీ 11:26). గనుక మనము ప్రభు రాత్రి భోజనములో పాలుపొందునప్పు డల్లా క్రైస్తవేతరులు క్రైస్తవులుకు కూడా క్రీస్తు యొక్క గొప్పతనమును గూర్చి బలియాగమును గూర్చి ప్రకటించుదుము. తోటి క్రైస్తవులకు మన రక్షణను గూర్చి క్రీస్తు శరీరములో యున్న గొప్ప సహవాసమును గూర్చి ప్రచురించుదుము.

**ముగింపు :**

ఆరాధన అనగా యేమిటో దాని ప్రయోజనములేమిటో ఈ పాఠములో గమనించినాము. ఆధునిక ఆరాధనలలో అనేక అపశ్రుతులు ప్రవేశించాయి. ఆరాధన యొక్క ఉద్దేశ్యమును మరచి దానిని మన వినోద కార్యక్రమముగా ఎంచుట వలన అట్లు జరిగినది.

– జెర్రీ బేట్స్




**సత్యవాణి**

**టి.వి. కార్యక్రమములను**

**ఇప్పుడు 24 గంటలు**

**యూ ట్యూబ్‌లోను,**

**ఫేస్‌బుక్‌లోను చూడవచ్చును.**

**Satyavani**

**Church of Christ**

**అని క్లిక్ చేయండి.**

# పరలోక రాజ్యపౌరులు

# (Citizens of the Kingdom)

***- Joe Row***



మన ప్రభువు లోతైన పాఠములను బోధించుటకు చాలా సామాన్యమైన ఉదాహరణలను ఉపయోగించారు.

యేసు ఆయన రాజ్యమును గూర్చి చెప్పెను. ఆయన శిష్యులు పరలోక రాజ్యమును గూర్చి అవగాహన లేనివారు మరియు పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడో తెలుసుకొనవలెననెడి ఆతృత కలగియుండిరి. ఆయన ఒక చిన్న పిల్లవాని పిలిచి పరలోక రాజ్య పౌరులు కాగోరువారు చిన్న పిల్లవాని గుణగణా లను కల్గియుండాలని జవాబిచ్చెను.

**1. వినయము (Humility) :** చిన్న పిల్లవాడు వినయమునకు వారసుడు. పరలోక రాజ్యవారసులు కాగోరువారివలె అతని స్వభావము యావత్తు నమ్మిక, నమ్రత లేక వినయము, ఆధారపడుటయై యున్నది. పరలోక రాజ్యములో ప్రవేశించ వలెనన్న మన పెద్దల స్వభావమైన గర్వపు స్వభావము నుండి మార్పు చెందాలని ఈ చిన్న ఉదాహరణ ద్వారా యేసు బోధించారు. మన యొక్క స్వంత చిత్తాన్ని ప్రక్కన పెట్టి ఆయన వాగ్దానముల ఎడల నమ్మికయుంచాలి మరియు మనము చేయు పనులన్ని యందు ఆయనపై సంపూర్తిగా ఆధారపడాలి. ఆయన మన ప్రభువై యున్నారు. ఆయన మనలను నడిపించుటకు గాను ఆయన ఎడల నమ్రత కలిగియుండాలి.

**2. నమ్మిక కలిగియుండాలి (Trust)** : చిన్న పిల్లవాడు తన తల్లి లేక తండ్రి యొక్క చేతిని పట్టుకొని ఏ భయమును ఏ సంశయమును లేకుండా యుంటాడు. తన యొక్క కాపుదల కొరకు, సౌఖ్యము కొరకు, అతని నమ్మిక కొరకు మరియు నడిపింపు కొరకు వారివైపు చూస్తాడు. రాజులకు రాజు ప్రభువులకు ప్రభువైన యేసుతో కూడా క్రీస్తు రాజ్యపౌరులు అట్టి సంబంధాన్ని కలిగియుండాలి.

**3. సాధారణత్వము (Simplicity):** పెద్దవారివలె ఒక చిన్న పిల్లవాడు తన మేలే చూచుకొనవలెనను కోరిక కలవాడు కాడు. అతి ఖరీదైన ఆట వస్తువుకు

బదులు చిన్న అట్టపెట్టెతో ఆనందంగా ఆడుకొనగలడు. అతి సాధారణమైన విషయములలో ఆనందాన్ని మరియు స్వయం సమృద్ధిని పొందగలడు. అవసరతలో నున్నవారికి సేవ చేయడం ద్వారా, మన తోటి సహోదరులు శారీరక, ఆత్మ సంబంధమైన అవసరతలను తీర్చుట ద్వారా పరలోక రాజ్య సంబంధులు ఆనందాన్ని పొందవచ్చు. ఏ స్థితిలో ఉన్నప్పటికి ఎక్కడ యున్నప్పటికి స్వయం సమృద్ధిని కల్గియుండుటలో శాంతి కలదని అతడు తెలిసికొనవలెను.

**4. ఉపదేశమును అంగీకరించుట (Accepts Instructions) :** చిన్నపిల్ల వాడు అడుగుటయే కాక ఉపదేశమును అంగీకరించును. నేర్చుకొనుటకు ఆశ కల్గియుంటాడు. కొన్నిసార్లు ఏదో ఒక విషయమై తన దృష్టిని కేంద్రీకరించి దానిలో ప్రావీణ్యాన్ని పొందువరకు ప్రయత్నం చేస్తాడు. ఎందుకనగా అతడు వేగముగా నేర్చుకొను గుణమును కల్గియుంటాడు. అందుచేత 3 సంవత్సరములలో అతడు తన తల్లిదండ్రులు మాట్లాడు భాషా పరిజ్ఞానమునంతటిని పెంపొందించు కుంటాడు. కాని పెద్దలు పరలోక రాజ్యమును గూర్చినటువంటి నిబంధన లను, జ్ఞానమును తమ జీవిత కాలమంతటిలో అభివృద్ధిపరచు కొనుటలో కృతార్థులు కాలేకపోవు చున్నారు. అందుచేత పరలోక పౌరులు చిన్నపిల్లవాని యొక్క గుణాలను తప్పనిసరిగా అభివృద్ధి పరచుకొనవలెను.

**5. ప్రేమ (Love) :** చిన్నపిల్లవాడు ప్రేమించుటకు ప్రేమించబడుటకు సంసిద్ధంగా యుంటాడు. ఇతరులను ప్రేమించుటకు వెనుకాడడు. కాని ఇతరులు ఎంత ప్రేమను పొంద గోరుదురో అంత ప్రేమను పంచి ఇచ్చుటకు సంసిద్ధముగా ఉంటారు. ప్రేమించుటకు ప్రేమించబడుటకు పెద్దలకు అవరోధముగా యున్న జాతి, కులము మొదలగువానిని గూర్చి అతడు ఆలోచించడు. ఇవన్నియు పరలోక రాజ్య పౌరుల యొక్క గొప్ప గుణాలు.

యేసు ఈ విషయములనన్నిటిని విశదీకరించలేదు గాని ఆయన శిష్యులకు బోధించుటకు వీటిని ఉపయోగించారు. యేసు ఒక చిన్న బిడ్డను తన యొద్దకు పిలిచి వారి మధ్యను నిలువబట్టి ఇట్లనెను: “మీరు మార్పునొంది బిడ్డల వంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను” (మత్తయి 18:2,3). వారు దానిని గ్రహించారు. మనము గ్రహించామా?

**– జో రో**



# ఒక సమరయ స్త్రీ యొక్క ప్రభావము
# (A Samaritan Woman's Influence)

***- Susie Fredericks***

**యోహాను 4:1-42**

భూమి మీదనున్న ప్రతివారు మరియొకరిపై ప్రభావము కలిగి యుందురు. కొందరు తమ పేరు ప్రఖ్యాతులను బట్టి, తమ నాయకత్వ మును బట్టి అనేకులపై ప్రభావము కలిగియుందురు. కొందరు పరోక్షము గాను మరికొందరు ప్రత్యక్షముగా ఈ ప్రభావము కలిగియుందురు.

యేసు ప్రభువు గలిలయలోని యూదయకు ప్రయాణము చేయు చుండగా ఆయన సమరయ గుండా వెళ్లవలసివచ్చెను. ఒక బావి యొద్ద విశ్రాంతి కొరకు ఆయన నిలిచెను. ఆహారము కొనితెచ్చుటకాయన శిష్యులు పట్టణములోనికి వెళ్లిరి. ఆయన వారి కొరకు కనిపెట్టుచుండగా, పట్టణము నుండి సమరయ స్త్రీ యొకతె నీళ్లు చేదుకొనుటకా బావి యొద్దకు వచ్చెను. యేసు ఆమెను దాహమున కిమ్మని అడిగెను. ఆమె ఆశ్చర్యపోయింది. ఏలయనగా యూదులు సమరయులతో సాంగత్యము చేయరు. యేసు ఆమెతో క్లుప్తముగా సంభాషించిన తరువాత "అయ్యా నీవు ప్రవక్తవని గ్రహించు చున్నానని" ఆయనతో చెప్పెను.

ఒకానొక దినము వచ్చుచున్నది. ఆ కాల మందు ఆరాధించే స్థలము ప్రాముఖ్యము కాదు. "దేవుడు ఆత్మ గనుక ఆయన నారాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెనని" చెప్పెను (యోహాను 4:24). ఆయనే వారెదురు చూచుచున్న మెస్సీయయని ఆమెకు ఆయన చెప్పెను.

ఆయన మాటల వలన ఆమె గొప్పగా ప్రభావితురాలై, తన కుండను బావి యొద్దనే విడిచిపెట్టి, పట్టణములోనికి వెళ్లి ఆయనను గూర్చిన వార్త వారికి తెలియ జేసెను. ఆమె యేసుతో చేసిన సంభాషణను గూర్చి వారికి చెప్పగా, అనేకులు విశ్వసించి యేసును చూడవచ్చిరి. వారితో కొన్ని దినములు గడపవలెనని వారు కోరగా ఆయన రెండు దినములు అక్కడ వుండి వారికి బోధించెను. "ఆయన మాటలు విని నందున ఇంకను అనేకులు నమ్మి ఆ స్త్రీని చూచి ఇక మీదట నీవు చెప్పిన మాటను బట్టి గాక మా మట్టుకు మేమే విని యీయన నిజముగా లోక రక్షకుడని తెలిసికొని నమ్ముచున్నామనిరి" (యోహాను 4:41-42).

## సమరయ స్త్రీ యొక్క ప్రభావము

సమరయ స్త్రీ యెట్టి ప్రభావము కలిగియుండెను? ఆమె యేసును కలియక ముందు తాను పట్టణములో ఏమంత మంచి పేరు కలిగినది కాదు. ఆమె అక్రమ సంబంధములతో జీవించుచున్న స్త్రీ. దానిని గూర్చి పట్టణమంతా ఎరిగియే యుండిరి. అప్పటికే ఆమెకు 5గురు పెనిమిట్లుండిరి. గాని ప్రస్తుతమున్న వాడు తన భర్త కాదు. గాని ఈ రోజైతే ఆమె యొక్క ప్రభావము మంచి కొరకే ప్రభావించెను.

తనకున్న చెడ్డ పేరును బట్టి ఆమె మౌనముగా యుండలేదు. ఆమె యొద్ద యేసును గూర్చిన గొప్ప వర్తమాన మున్నది. దానిని యితరులకు తెలియజేయుటకు నిశ్చయించుకొన్నది. ఆమె మాట విని కొందరు వెంటనే యేసు నందు విశ్వాసముంచిరి. మరికొందరు ఆమె చెప్పిన దాని కంటె ఎక్కువ తెలిసికొని స్వయముగా యేసు నందు విశ్వాసముంచిరి.

ఆమె వలన యేసు తమతో కొన్ని దినములు గడపవలెనని ఆ పట్టణస్థులు యేసును ఆహ్వానించిరి. ఆయన అక్కడ ఉండగా మొదట ఆయన యందు విశ్వాసముంచని వారికి బోధించెను. ఆ సమరయ స్త్రీ యేసును గూర్చి వారికి చెప్పకయుంటే వారాయన యందు విశ్వాసముంచి యుండక పోదురు.

## ఈ సమరయ స్త్రీ నుండి మనం యేమి నేర్చుకొనగలము?


రక్షకుని గూర్చి నీవు ఎన్నడు మౌనముగా యుండకుము. యేసును గూర్చి నీకు తెలిసినది యితరులకు చెప్పుము. వారికి బైబిలును బోధించుము. దేవుని వాక్యమును బట్టి వారు విశ్వాసు లగునట్లు చేయుము.

అనుకొన్న దానికంటే మన ప్రభావము చాల చోట్ల యుండును. మనం ప్రభావితులను చేసినవారు యితరులను ప్రభావితులు చేస్తారు.

జీవితంలో అవుసరమైన మార్పులు చేసికొనుటకు యిదియే మంచి సమయము. గతంలో మనం ఎంత పాపము జీవితమును జీవించినా, మన ప్రవర్తనను మనం మార్చుకోగలము. ఈ లోకంలో మంచిని ప్రభావితం చేయగలము.

ఈ సమరయ స్త్రీ నుండి మనం నేర్చుకొనగల్గినదంతా నేర్చుకొందాము. యేసును గూర్చిన మంచి వార్తను యితరులకు అందించుటకు ప్రయత్నం చేయుదము గాక !


– సూజీ ఫ్రెడరిక్



# సమరయులు సువార్తకు లోబడుట

## (Samaritans Obey the Gospel)

*- Royce Frederick*



స్తెఫనును రాళ్లు రువ్వి చంపుటకు సౌలు తన సమ్మతిని తెలియజేసాడు. న్యాయ విచారణ యేమీ లేకుండా ఆ సువార్తికుడు హత్య గావించబడెను. సౌలు ఆ అదను చూచుకొని యెరూషలేములో యున్న క్రైస్తవులపై దాడులు ప్రారంభించాడు. అతడు వారి యిండ్లలోనికి జొచ్చి పురుషులను, స్త్రీలను బంధించి చెరసాలలో వేయించు చున్నాడు.

అప్పటికి యెరూషలేములో 5 వేలకు మందికి పైగా యున్న వారు అటు యిటు చెదరిపోయిరి. ఫిలిప్పు యెరూషలేము సంఘములో పరిచారకులలో ఒకనిగా పని చేసాడు (అపొ.కా. 6:1-7; 1 తిమో 3:8-13). సంఘము చెదరిపోయి నందున పరిచారకుని పని ఇప్పుడతనికి యేమీ లేదు.

గాని ఫిలిప్పును ఇతరులును తమ విశ్వాసమును విడనాడలేదు, ప్రభువును

సేవించుట మానలేదు. "కాబట్టి చెదరిపోయిన వారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి" (అపొ.కా. 8:4; ఫిలిప్పీ 1:12). సువార్త వాక్యము ద్వారా రక్షణ పొందిన ప్రతివాడు అదే వర్తమానాన్ని యితరులకు బోధింప బాధ్యుడైయున్నాడు (మత్తయి 28:18-20; మార్కు 16:15-16). "అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్లి క్రీస్తు సువార్తను వారికి ప్రకటించుచుండెను. జన సమూహములు ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటల యందు ఏక మనస్సుతో లక్ష్యముంచగా అనేకులకు పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలు వేసి వారిని వదలిపోయెను. పక్షవాయువు గల వారును, కుంటి వారును అనేకులు స్వస్థత పొందిరి. అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను" (అపొ.కా. 8:4-8).

సమరయ పట్టణస్థులు గారడీ చేయుచున్న ఒక మనుష్యుని యందు గొప్పగా లక్ష్యముంచిరి. అయితే వారు ఫిలిప్పు చెప్పిన మాటలను, చేసిన సూచక క్రియలను చూచి గారడీవాడైన సీమోను దగ్గర నుండి తొలగిపోయిరి. "అయితే వారు ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులును, స్త్రీలును బాప్తిస్మము పొందిరి" (అపొ.కా. 8:12). యేసుతో బావి యొద్ద సంభాషించిన స్త్రీ కూడ వారిలో ఉండి యుండవచ్చును.

ఫిలిప్పు క్రీస్తును గూర్చియు, ఆయన నామమును గూర్చియు దేవుని రాజ్యమును గూర్చియు బోధించినప్పుడు బాప్తిస్మమును గూర్చి కూడా బోధించాడు. అందువలన ప్రజలు బాప్తిస్మము పొందిరి. అపొ.కా. 2వ అధ్యాయములో యూదులు ఎట్లు బాప్తిస్మము పొందారో వారును అట్లే చేసిరి. వారు పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తు నామమున నీటిలో ముంచబడగా దేవుడు వారి పాపములు క్షమించి వారిని రక్షించెను (అపొ.కా. 2:38; 8:35-39; 22:16; రోమా 6:3-4). "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరును క్రీస్తును ధరించు కొనియున్నారు; యేసుక్రీస్తు నందు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారని" పౌలు గలతీయులకు తెలియజెప్పెను (గలతీ 3:26-27).

ఈ రోజుల్లో సువార్త బోధించుచుండగా పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలనే ప్రభువు హెచ్చరికలను, సువార్తికుని ద్వారా వినుచున్నావా? ఫిలిప్పు సమరయులకు ఏ సువర్తమానము బోధించెనో దానినే నేడు మనమును బోధించాలి. అప్పుడు అదే రకమైన ఫలితము లభించును. "ఏల యనగా నమ్ము ప్రతివానిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది" (రోమా 1:16).

**- రోయస్ ఫ్రెడరిక్**

# గారడీవాడైన సీమోను

# (Simon, The Sorcerer)

***- Royce Frederick***



సమరయ పట్టణములోని ప్రజలు సీమోను అను మనుష్యునిపై ఎక్కువ లక్ష్యముంచిరి. క్రీస్తు రాజ్య సువార్త వారికి బోధింపబడగా, వారు దేవునిపై లక్ష్యముంచిరి. గాని తరువాత బైబిలు సీమోనుపై ఎక్కువ లక్ష్యము పెట్టినది.

### సీమోను యొక్క గారడీ

"సీమోనను ఒక మనుష్యుడు లోగడ ఆ పట్టణములో గారడీ చేయుచు తానెవడో యొక గొప్పవాడనని చెప్పుకొ నుచు సమరయ ప్రజలను విభ్రాంతి పరచుచుండెను. కొద్దివాడు మొదలుకొని గొప్పవాని మట్టుకు అందరును – దేవుని మహాశక్తి యనబడిన వాడితడే అని చెప్పుకొనుచు అతని లక్ష్య పెట్టిరి. అతడు బహుకాలము గారడీ చేయుచు వారిని విభ్రాంతి పరచినందున వారతని లక్ష్యపెట్టిరి" (అపొ.కా. 8:9-11).

ఇతడు గారడీ ఎట్లు చేయుచున్నాడో బైబిలు మనకు చెప్పుట లేదు. అతడు చేయుచున్న మేజిక్ జిమ్మిక్కులు యేమిటో కూడ మనకు తెలియదు. నేడు కూడ

కనికట్టు విద్య వలన అనేక మంది మేజిక్కులు చేస్తు ప్రజలను రంజింప చేస్తారు. గాని సీమోను ప్రజల హృదయములను మోసపరిచాడు. "అబద్ధపు క్రీస్తులును, అబద్ధ ప్రవక్తలును వచ్చి సాధ్యమైతే ఏర్పరచబడినవారిని సయితము మోసపరచుటకై గొప్ప సూచకక్రియలు మహత్కార్యములు కనుబరచెదరు. ఇదిగో నేను మీకు ముందుగా చెప్పియున్నానని" యేసు క్రీస్తు హెచ్చరించారు (మత్తయి 24:24-25).

## సీమోను యొక్క ప్రసంగము

"తానెవడో ఒక గొప్పవాడనని సీమోను చెప్పుకొనుచుండెను" (అపో.కా. 8:9). ఈ రోజుల్లో కూడ మనం ఆ ప్రసంగాన్ని తరుచు వింటుయున్నాము. కొందరు బోధకులు తామెంత గొప్పవారో తమ్మును గూర్చి చెప్పుకొంటారు, ఇతరులచే చెప్పించుకొంటారు. వారు క్రీస్తు యొక్క గొప్పతనాన్ని కాదు గాని వారి గొప్పనే చెప్పుకొంటారు. అపో.పౌలు తన్ను గూర్చి ఇట్లు చెప్పుకొన్నాడు : "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నా యందు జీవించు చున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించు చున్నాను" (గలతీ 2:20-21). "అయితే మన ప్రభువైన క్రీస్తు సిలువ యందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక!" (గలతీ 6:14).

సీమోను యొక్క గారడీ విభ్రాంతి పరచినది గాని అది ప్రజలకేమీ సహాయకరముగా లేదు. మరియు దేవుని వెంబడించుట ఎట్లో అతడు ప్రజలకు బోధించలేదు. వారతని వెంబడించాలని మాత్రమే అతడు కోరుకొన్నాడు.

నీ వర్తమానమేమిటి? దేవుని గూర్చి గాక నిన్ను గూర్చియే ఎక్కువ చెప్పుకొంటావా? యేసును గూర్చి, ఆయన సత్యవాక్యమును గూర్చి నీవు చెబుతావా?

సీమోను యొక్క బోధ ఫలించినది. కొద్దివాని మొదలుకొని గొప్పవాని మట్టుకు అందరు దేవుని మహాశక్తి యనబడిన వాడితడే అని చెప్పుకొనుచు అతని లక్ష్యపెట్టిరి (అపో.కా. 8:10). ఈనాడు కూడ ఏ బోధ చెప్పినను దానిని వెంబడించే వారుంటారు. నేడు కూడ ఆయా గుంపుల నాయకులు తమ్ము వెంబడించే వారిని అసత్యములోనికి నడుపుచున్నారు. దాని అంతము నిత్య మరణమే.

## సీమోను రక్షింపబడుట

సీమోను జీవితంలో గొప్ప మార్పు సంభవించినది. "సీమోను కూడ నమ్మి బాప్తిస్మమొంది ఫిలిప్పును ఎడబాయ

కుండి, సూచక క్రియలు గొప్ప అద్భుతములు (ఫిలిప్పు ద్వారా) జరుగుట చూచి విభ్రాంతి నొందెను" (అపో.కా. 8:13). ఇప్పటి వరకు సీమోనువారి గారడీ నాయకుడు గాని ఇప్పుడైతే అతడు సువార్త విని విశ్వసించి, బాప్తిస్మము పొంది క్రైస్తవుడయ్యాడు. క్రీస్తులో వారి సహోదరుడయ్యాడు.

గారడీ విద్యలో యున్న అతని అనుభవాన్ని బట్టి అతడు అనేక రకములైన కనికట్టు విద్యలో నేర్పరియై యుండెను. గాని ఫిలిప్పు గొప్ప అద్భుతములు చేయుట చూచి అతడు విభ్రాంతినొందాడు! అతడు ఫిలిప్పును దగ్గరగా వెంబడించి అతడు గారడీ యేమీ చేయుట లేదని గమనించాడు. ఫిలిప్పు చేయుచున్న అద్భుతములు, స్వస్థతలు ఫక్కాగా యధార్థమే గాని కనికట్టు కాదని ఋజువైనది.

## సీమోను యొక్క పాపము

అపొస్తలులు విశ్వాసుల మీద చేతులుంచి, పరిశుద్ధాత్మ అద్భుతశక్తిని వారికియ్యగలిగేవారు. అపొస్తలులకు మాత్రమే అట్టి శక్తియుండెను. పేతురు, యోహాను అను ఇద్దరు అపొస్తలులు సమరయకు వచ్చినప్పుడు, వారి శిష్యులపై చేతులుంచి ఈ అద్భుతములు చేసే శక్తిని వానికియ్యగలిగిరి యని సీమోను చూచాడు. తాను కూడ ఈ యద్భుతములు చేసే శక్తి తనకు కావాలనుకొన్నాడు. అందు నిమిత్తమై అతడు అపొస్తలులకు డబ్బులివ్వ జూచాడు. అయితే ద్రవ్యమిచ్చి దేవుని వరమును సంపాదించు కొనజూచి నందున అపో. పేతురు సీమోనును గద్దించాడు. అతని దుష్టత్వాన్ని గూర్చి, దుర్నీతిని గూర్చి సీమోను మారుమనస్సు పొంది దేవునికి ప్రార్థించాలని హెచ్చరించాడు (అపో.కా. 8:14-21).

## సీమోను యొక్క విజ్ఞాపన

సీమోను తన పాపము విషయమై మారుమనస్సు పొందాడు. "అందుకు సీమోను మీరు చెప్పిన వాటిలో ఏదియు నా మీదికి రాకుండ మీరే నా కొరకు ప్రభువుని వేడుకొనుడని" వారికి చెప్పాడు (అపో.కా. 8:24). మనము కూడ క్రైస్తవులమైన తరువాత అనేక విషయాల్లో పాపము చేస్తుంటాము (I యోహాను 1:8-10). మన పాపములను దేవుని యొద్ద ఒప్పుకొని, ఒండొరుల యొద్ద ఒప్పుకొని ఒకరికొకరము ప్రార్థించ బద్ధులమై యున్నాము (I యోహాను 1:9; యాకోబు 5:16).


మనము దేవునికి విధేయత చూపించే కొలదీ, ఆయన మనలను క్షమించుచునే యుంటారు. "అయితే ఆయన వెలుగులో యున్న ప్రకారము మనమును వెలుగులో నడచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులను చేయును" (I యోహాను 1:7).

– రోయస్ ఫ్రెడరిక్

# సమరయులు

# (The Samaritans)

*- J.L. Leifeste*



సమరయులను గూర్చి వినగానే యేసు చెప్పిన మంచి సమరయుని ఉపమానమును మనం తలంచుదుము. లేదా ఒక బావి దగ్గర యేసు కూర్చుండి సమరయ స్త్రీతో చేసిన సంభాషణ గుర్తు తెచ్చుకొంటాము.

## రెండు రాజ్యములు

దావీదు ఏలుబడిలో యెరూషలేము యూదుల రాజ్యము యొక్క ముఖ్య పట్టణముగా యుండేది. దావీదు కుమారుడైన సొలొమోను యెరూషలేములో ఆరాధన నిమిత్తము దేవాలయమును నిర్మించెను. అయితే ఈ యూదుల రాజ్యము సొలొమోను కుమారుడైన రెహబాము యొక్క కఠిన పాలన వలన క్రీ॥పూ॥ 922లో రెండుగా చీలిపోయెను. అతని విజ్ఞత లేని మాటల వలన ఇశ్రాయేలులోని 10 గోత్రముల వారు తిరుగుబాటు చేసి యరోబాము నాయకత్వమున వేరొక రాజ్యము పోయిరి. తత్ఫలితముగా యూదులు రెండు రాజ్యములయ్యిరి. రెహబాము పాలించిన రెండు గోత్రములవారు దక్షిణ

దేశమై యూదా రాజ్యమని పిలువబడిరి. ఉత్తర భాగమునకున్న పది గోత్రముల రాజ్యము ఇశ్రాయేలు రాజ్యమని పిలువ బడేవి. సమరయులను గూర్చి తెలిసికోవాలంటే మనం మొదట ఉత్తర దేశమైన ఇశ్రాయేలుపై మన దృష్టిని కేంద్రీకరించాలి.

## సమరయ యొక్క ఆరంభము

ఉత్తర దేశమైన ఇశ్రాయేలు దేశము సాధారణముగా కొండలతో నిండి యుండేది. అది యెజ్రెయేలుకును, అయ్యాలోనుకును మధ్య నున్న ప్రదేశము. కొంతకాలము మట్టుకు, షెకెము దాని ముఖ్య పట్టణముగా నుండెను (I రాజులు 12:25). తదుపరి అది తిర్సా పట్టణమునకు మార్చబడెను (I రాజులు 14:17). అక్కడ నుండి ఒమ్రీయను, ఇశ్రాయేలు యొక్క ఆరవ రాజు ఆరు సంవత్సరముల మట్టుకు పాలించెను (I రాజులు 16:15-23). తదుపరి అతడు సమరయ పట్టణమును నిర్మించెను. అది ఉత్తర దేశమునకు ముఖ్య పట్టణమయ్యెను (I రాజులు 16:21). అది ఒక కొండపై నిర్మించబడెను. "ఒమ్రీ షెమెరు నొద్ద షోమ్రోను కొండను నాలుగు మణుగుల వెండికి కొనుక్కొని ఆ కొండ యజమానుడైన షెమెరు అనునతని పేరును బట్టి తాను కట్టించిన పట్టణమునకు షోమ్రోను (సమరయ) అను పేరు పెట్టెను" (I రాజులు 16:24).

ఈ రెండు దేశములు పరస్పర వైరుధ్యము కలిగియుండేవి. దేవుని ఆరాధించాలంటే యెరూషలేములో (యూదా దేశములో) యున్న పట్టణమునకు తప్పక వెళ్లవలెను. గనుక ఇశ్రాయేలు వారు యెరూషలేముకు వెళ్లనవుసరం లేకుండా ఉత్తర భాగమైన ఇశ్రాయేలు దేశము దానులోను, బేతేలులోను బంగారు దూడలను చేయించి అక్కడ వాటికి ఆరాధన ప్రోత్సహించెను. ఆహాబు రాజును యెజెబెలు రాణియును ఈ విగ్రహారాధనను బహుగా ప్రోత్సహించిరి (I రాజులు 16:12). అట్టి అసత్య దేవుళ్లను, విగ్రహారాధనను బట్టి వాటి ఆరాధన ఖండించుటకు గాను దేవుడు ప్రవక్తలను వారి మధ్యకు పంపేవారు. ఏలియా, ఎలీషా, ఆమోసు, హోషేయ అను ప్రవక్తలు ఇశ్రాయేలులో ప్రకటించిరి. అయినను వారు విగ్రహారాధనలో కొనసాగుచున్నందున ఉత్తర ఇశ్రాయేలు దేశమును దేవుడు పడిపో జేసెను.

## ఒండొరులు మిళితమవుట

క్రీస్తు పూర్వము 7వ, 8వ శతాబ్ధము లలో అష్షూరు సామ్రాజ్యము గొప్పగా వెలుగుచుండెను. అది విశాలమైనది, శక్తివంతమైనది. అది మెసపొతొమియ ఉత్తర భాగములో యుండెను. మొదట్లో దాని ముఖ్య పట్టణమైన అష్షూరు తదుపరి నీనెవగా మార్చబడెను. క్రీ॥పూ॥ 841లో ఇశ్రాయేలు దేశము అష్షూరుకు కప్పము

చెల్లించు దేశమాయెను. తదుపరి అష్షూరు దేశము సమరయ పట్టణమును మూడు సంవత్సరముల మట్టుకు ముట్టడి వేయగా అది క్రీ॥పూ॥ 722లో వారి చేతికి పూర్ణముగా చిక్కెను. అష్షూరీయులు ఇశ్రాయేలు దేశములో యున్న యూదులనందరిని ఇంచుమించుగా హిద్దికెలు (టైగ్రిస్), యూఫ్రటీసు నదీ ప్రాంతములకు తరలించిరి. యిది పది గోత్రములతో కూడియున్న ఇశ్రాయేలు దేశము యొక్క ఉనికికి అంతము పలికెను.

అష్షూరు దేశము అదే ప్రాంతములో నివసించుటకు గాను వారు జయించిన యితర జనాంగములను కూడ స్థిరపరచిరి. అది ఒకప్పటి ఉత్తర దేశమైన ఇశ్రాయేలు దేశము (2 రాజులు 17:24; ఎజ్రా 4:8-10; నెహెమ్యా 4:7). ఈ అన్య జనాంగముల వారు ఇశ్రాయేలు జనాంగములో యున్న వారితో పరస్పర వివాహ సంబంధములు కొనసాగించు కొనిరి. అందువలన యూదా దేశములో యున్నవారు ఈ మిశ్రమ జాతివారిని అపవిత్రులుగా ఎంచేవారు. ఈ మిశ్రమ జాతియే సమరయులు.

సమరయులు పలు మత సంబంధ నమ్మకములతో మిళితమైయున్న ప్రజలని బైబిలు మనకు తెలియజేయుచున్నది. దేవుని ఎట్లు ఆరాధించాలో ఈ సమరయులకు తెలియజేయుటకు ఒక యాజకుడు వారి మధ్యకు పంపబడినట్లు మనము 2 రాజులు 17:24-41లో చూడగలము. అయినను వారు దేవుని సంతోషపెట్టునట్లు ఆయన వైపు తిరుగలేదు.

## నిర్లక్ష్యము

క్రీ॥పూ॥ 586లో బబులోను దేశము యూదా దేశమును దండెత్తి విజయము సాధించే వరకు యూదా దేశము స్వతంత్రముగానే యుండెను. బబులోను సామ్రాజ్యము మారిన తరువాత కోరెషు అనువాడు పారసీక (పర్శ్యా) దేశమును స్థాపించెను. క్రీ॥పూ॥ 536 ప్రాంతములో యిది వరకు యూదా దేశస్థులైన యూదులు యెరూషలేముకు తిరిగి వెళ్లిపోవచ్చునని శాసనము చేసెను. యెరూషలేము దేవాలయమును పునర్ నిర్మించుటకు యెరుబ్బాబెలు నాయకత్వము వహించెను. అది క్రీ॥పూ॥ 515లో సంపూర్తి యాయెను. దేవాలయ నిర్మాణములో సహకరించెదమని సమరయులు ముందుకు వచ్చినా, వారు అపవిత్రులని యూదులు ఎంచి వారిని నిరాకరించిరి. అందువలన యూదులు దేవాలయమును తిరిగి నిర్మించుచుండగా సమరయులు యూదులను హేళన చేసిరి, దానిని వ్యతిరేకించిరి (ఎజ్రా 4; నెహెమ్యా 4-6 అధ్యా). ఇరుపక్షముల వారి ప్రవర్తన వలన యూదులకు, సమరయులకు మధ్య సాంగత్యము లేకుండా పోయినది.

క్రీ॥పూ॥ 331లో అలెగ్జాండరు చక్రవర్తి ఆ ప్రాంతమును జయించి స్వాధీనము చేసికొనెను. అతడు కూడ అక్కడి ప్రజల నివాసములను అటు ఇటు మార్చివేసెను. తదుపరి రోమా దేశ చక్రవర్తి కైసరు ఔగుస్తు ఆ ప్రాంతమునకు హేరోదును రాజుగా నియమించెను. క్రీ॥పూ॥ 37వ సంవత్సరము నాటికి హేరోదు గలిలయ, సమరయ, యూదయ ప్రాంతములను పాలించుచుండెను. అతడు సమరయ పట్టణమును తిరిగి నిర్మించి దానికి సెబుస్టె అని నామకరణము చేసెను. ఈ నాడు అది సెబాస్తియ అని పిలువబడుచున్నది.

యోర్దాను నదికి పశ్చిమంగా యున్న నబ్యులస్ అను ప్రాంతములో సమరయులలో కొద్ది మంది నేటికిని యున్నారు.

యేసు ప్రభువు జీవించు కాలములో కొందరు సమరయులు గెరిజీము కొండ మీద దేవుని ఆరాధించేవారు. అప్పటికిని వారికి యూదులంటే కిట్టదు. మరియు సమరయకు ఉత్తరమైన గలిలయలోని యూదులు, దక్షిణమైన యూదాలోని యూదులు సమరయులను ద్వేషించే వారు, ఉత్తరమున నున్న యూదులు యెరూషలేముకు వెళ్లుటకు సమరయ చుట్టూ తిరుగుచు పెరెయ గుండా చేరుకునేవారు. యూదులు ఎవరినైనా సమరయుడవు అని పిలిస్తే అదొక ఘోర అవమానవమే. అట్టివాడు దెయ్యము పట్టినవాడని వారు కించపరచేవారు.

మొదట్లో యేసు తన అపొస్తలులను సమరయుల యొద్దకు, అన్యజనుల యొద్దకు గాక యూదుల యొద్దకే సువార్త ప్రకటించుటకు పంపారు (మత్తయి 10:5-6). వారు సమరయులకు బోధించుటకు ఇంకా సమయము రాలేదు, గాని సమరయులకు, నిజానికి సమస్త జనుల యెడల యున్న దేవుని ప్రేమను పాత నిబంధనలోని ప్రవచనములు వ్యక్తపరచుచున్నవి (ఆది.కా. 12:3; కీర్తన 22:27 మొ॥నవి). క్రొత్త నిబంధన కూడ దానినే బోధించు చున్నది (రోమా 1:16). యేసు సమరయులతో సంభాషించుట, వారిని సమానముగా ఎంచుటలో ఈ ప్రేమ మరింతగా ప్రస్ఫుటమగుచున్నది (లూకా 9:51-56; 17:11-19; యోహాను 4:4-42). ఆయన మంచి సమరయుని గూర్చి చెప్పిన ఉపమానములో వారిలో యున్న మంచిని గూర్చి బోధించారు (లూకా 10:10-37). తదుపరి సంఘము స్థాపించబడిన తరువాత ఫిలిప్పును, అపొస్తలులును సమరయులకు సువార్తను బోధించిరి (అపొ.కా. 8:5-25). సమస్త జనులకు సువార్త ప్రకటించుడియని యేసు చెప్పిన దానిని వారు నెరవేర్చారు (మార్కు 16:15; అపొ.కా. 1:8).

**- జె.యల్. లెఫెస్టె**

# యేసు చనిపోగా యేమి జరిగెను?

## (What happened when Jesus Died?)

***- Tom Baxley***

యేసు చనిపోగా ఆయన శరీరము సమాధిలో పాతిపెట్టబడెనని మనం ఎరుగుదుము. ఆయన ఆత్మయైతే పాతాళమునకు వెళ్లెను. మూడవ దినమున ఆయన మరణమును జయించి తిరిగి లేచెను. పాతాళము, నరకము ఒక్కటే యని తలంచరాదు. యిది ప్రాముఖ్యము. నరకము, పాతాళము వేర్వేరు ప్రదేశములు (లూకా 16:9-31 చదువండి).

యేసు పాతాళములో యుండగా యేమి జరిగెను? ఆయన అక్కడ వున్నప్పుడు యేమి చేసారో మనకు యేమీ తెలియదు. అయితే ఒకటి మాత్రం యదార్ధము. ప్రవచనముల నెరవేర్పు కొరకై ఆయన అక్కడికి వెళ్లెను (కీర్తన 16:10). మరియు ఆయన మరణమును జయించి, దానిని చెరగా కట్టుకొని మరణము యొక్కయు, పాతాళము యొక్కయు తాళపు చెవులను స్వాధీనము చేసికొనెను. "అందుచేత ఆయన ఆరోహణమైనప్పుడు చెరను చెరగా పట్టుకొనిపోయి మనుష్యులకు ఈవుల ననుగ్రహించెను" (ఎఫెసీ 4:8). ఆయన మరణమును జయించెను, దానిని చెరగా కొనిపోయెను.

యుద్ధభూమిలో జయించిన సైన్యాధిపతి తాను జయించిన వారిని చెరగా ఎట్లు కొనిపోవునో, అట్లే ఆయన మరణమును చెరగా కొనిపోయెను. అందువలన ఆయన ఇట్లు చెప్పుచున్నారు: "భయపడకుము, నేను మొదటివాడను కడపటివాడను, జీవించువాడను, మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను. మరియు మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో యున్నవి" (ప్రకటన 1:17-18).

అందువలననే క్రీస్తు యొక్క పునరుత్థాన దినము ఈ లోక చరిత్రను మార్చివేసిన దినము ! !

**- టామ్ బక్సలే**



# దేవుని నేనెందుకు నమ్ముదును?

## (Why I Believe in God?)

***- Roy Palmer***



వాస్తవానికి అనేకులు దేవుని నమ్ముదురు. వారు బ్రతికియుండుట ఎంత వాస్తవమో దేవుడున్నాడనుట కూడ వారికి అంతే వాస్తవం. "దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు" అని బైబిలు చెప్పుచున్నది (కీర్తన 53:1). అయితే దేవుని యందు నమ్ముటకు బలమైన కారణాలున్నాయా? దేవుడు లేడనుకొనుటకు కూడ వాస్తవాలు లేవా?

మొదటిగా, దేవుని గూర్చి మాట్లాడు కొనునప్పుడు మన అభిప్రాయమేమిటి? "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను'' అని బైబిలు చెప్పుచున్నది (ఆది.కా. 1:1). అందు వలన దేవుడు మన సృష్టికర్త. "యుగ యుగములు నీవే దేవుడవు'' అని కీర్తనాకారుడు వ్రాసాడు (కీర్తన 90:2). ఆయన నీతి యుగ యుగములు నిలుచును. ఆయన మన తీర్పరి, మనకు ధర్మ శాస్త్రము నిచ్చినవాడు కూడ. "యెహోవా అనంత జ్ఞానియగు దేవుడు. ఆయనే క్రియలను పరీక్షించువాడు" (1 సమూ 2:3).

"యెహోవా మనకు న్యాయాధిపతి, యెహోవా మన శాసనకర్త, యెహోవా మన రాజు. ఆయన మనలను రక్షించును'' (యెషయా 33:22). "దేవుడు ఆత్మయైయున్నాడు" (యోహాను 4:24). "దేవుడు వెలుగైయున్నాడు" (1 యోహాను 1:5). "దేవుడు ప్రేమయై యున్నాడు" (1 యోహాను 4:16).

అయితే సర్వశక్తియు, సృష్టికర్తయు, నీతిమంతుడును, నిత్యము వుండు దేవుని యందు నమ్ముటకు గల కారణాలేమిటి? ఈ విశ్వము, భూమి, మానవుని ఉనికి మొదలగునవియే వాటి సృష్టికర్తను తెలియజేయుచున్నవి. గనుక ఆద్యంత



ములు లేని ఎవరో ఒకరు ఎల్లవేళలా యున్నారు. ఏలయనగా ఏదీ లేని ఒకానొక కాలమున్నది. అటు తరువాతనే సృష్టి అంతయు కలిగింది. ఏమీ లేకుండా యేదీరాదు. అట్లనుట సమంజసం. అందువలన కారణ సంభూతుని ఉనికి అత్యవసరం. ఆయనే దేవుడు.

రెండో కారణం యేమంటే, ఈ విశ్వంలోను, ఈ లోకంలోను యున్న క్రమపద్ధతియే. క్రమపద్ధతి యొక్క ఉనికిని ఎవరు కాదన లేరు. ఈ విశ్వంలో సూర్యుడు, చంద్రుడు, భూమి, నక్షత్రములు, కోటానుకోట్ల అట్టి గ్రహములు, వాటి క్రమ ప్రకారమైన చలనం ఆశ్చర్యం. సమయ ప్రకారమైన వాటి చలనంతో ఏ గడియారము సరిపోదు. ఒక గడియారములోని వివిధ భాగములన్నియు వాటంతట అవే కలిగి అవి ఖచ్చితంగా సమయాన్ని సూచించే యంత్రము వలె ఏర్పడెననుట ఎంత అసమంజసమో అట్లే ఈ విశ్వము, దానిలోని సంగతులన్నీ సృష్టికర్త లేకుండా కలిగెననుట కూడా.

మానవుని నైతిక జ్ఞానమే దేవుని యందు విశ్వాసముంచుటకు మరొక కారణం. తప్పు ఒప్పుల పరిజ్ఞానం పశువులకు లేదు. మానసిక వికాసం, సంస్కృతుల ప్రభావం ఇందులో యున్నను, అది సార్వజనికం.

ఈ బ్రహ్మాండమైన భౌతిక ప్రపంచాన్ని కలిగించగల శక్తి లేక వ్యక్తి ఎవరో ఒకరు ఉండి యుండాలి. పరిజ్ఞానం వున్నది గనుక దాన్ని యిచ్చిన సర్వజ్ఞాని ఒకరు ఉండి యుండాలి. క్రమము, పద్ధతి, జ్ఞానము, అంతరాత్మ మొదలగునవి యున్నాయి గనుక వాటిని కలుగజేసిన వారెవరో యున్నారు. ఆయనే దేవుడు. ఇందు విషయమై బైబిలు యిచ్చు జవాబు ఖచ్చితం !

**– రోయ్ పామర్**



# దేవుని ఉనికి యొక్క ప్రత్యేకత

# (God, The Persistence of His Presence)

*- Betty Choate*

నేనొక మానవురాలను, నేనెంత ప్రాముఖ్యమైన దాననో! నా లోకానికి కేంద్రం నేను, ప్రతివారిని, ప్రతిదానిని వారితో నాకు గల సంబంధముతో చూస్తాను. నేను వాస్తవం. నా ఆలోచనలు వాస్తవం. నా అనుభవాలు వాస్తవం.

నేనొక మానవురాలను, నేనెంత సూక్ష్మమైనదాననో! నా చుట్టు నలుదిశల వ్యాపించియున్న మైళ్ల కొలది విస్తీర్ణమును చూస్తాను. గంభీర పర్వతములను తిలకిస్తాను. మహా సముద్రములను పరికిస్తాను. నిశీధరాత్రిలో ఆకాశ వైశాల్యమును అంతరిక్షమును చూచి ఆశ్చర్యపోతాను. నా చుట్టూ యున్న ఈ విశ్వాన్ని గమనించి దీనియంతటిలోను నేనొక నలుసు వంటి దానిననే వాస్తవం అంగీకరిస్తాను. అంతేకాదు దీనినంతటినీ సృష్టించి చలిపం జేయుచున్న ఆ గంభీర మూర్తి యొక్క ఉనికిని నా ఆత్మ కాదన లేక పోవుచున్నది. "నీవు కలుగజేసిన చంద్ర నక్షత్రములను నేను చూడగా నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు?" (కీర్తన 8:4).

దేవుని యందు విశ్వాసముంచు మానవులనేకులున్నారు. ఆయన లేడనుట కంటే ఆయన యున్నాడనుటకు తమ ప్రాణములను సయితము వారు అర్పిస్తారు. అలాగే దేవుడు లేడని గట్టిగా ఎదిరించి వాదించే వారి సంఖ్య స్వల్పమే.

అయితే దేవుని ముఖాన్ని చూచిన మానవులెవరు లేకపోయినను, భూమి మీద సంభవించే ప్రతి సంఘటనలోను, చరిత్రలోను, ప్రజలలోను అన్ని యుగాలలోను ఆవరించియున్న మూర్తి ఆయన ఒక్కడే! భూమిపై ఉద్భవించిన ప్రతి మానవుడు ఆయన ఉనికిని గూర్చిన ప్రశ్నను ఎదుర్కొనవలసినదే. ఈ వాస్తవం ఆశ్చర్యం!

దీనిని ఆలోచించుము. నేడు ప్రపంచంలో యున్న కోట్లాది ప్రజలు, సంస్కృతులు, భాషలు, సవాళ్ళు మొదలైన వాటన్నిటిలో ఉద్భవించే ప్రశ్న- దేవుడున్నాడా? యనునది.

మానవుల మనసులలో ఆయన ఉనికిని గూర్చిన ప్రత్యక్షత ఎల్లప్పుడు యుంటాది. అదే ఆయన ఉన్నాడనుట కొక గొప్ప నిదర్శనము. ఆయన యందలి విశ్వాసము మూఢనమ్మకమే అయి వుంటే, మానవ జాతి దానినెప్పుడో పారద్రోలి యుందురు.

గాని ఆయన ప్రతీ మానవ హృదయ ద్వారము యొద్ద ఉన్నారు. ఆయన ఉనికిని గూర్చిన ప్రశ్నను మనం ఎదుర్కోవాలని కోరుచు నిలుచున్నారు ! - బెట్టీ ఛోట్

# సువార్త
# (The Gospel)

***- Dalton Key***

సువార్త దైవావేశము వలన కలిగినది. జీవనాధారమైన శుభవార్త మానవుని యోచన వలన గాక యేసుక్రీస్తు బయలు పరచుట వలన కలిగినది (గలతీ 1:11, 12). దీన్ని గూర్చి పౌలు తిమోతికి ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగినదని చెప్పాడు (2 తిమో 3:16). I కొరింథీ 2:13 ప్రకారము సువార్తలోని ప్రతి మాట ఆత్మ యొక్క మాటయై యున్నది.

సువార్త దేవుని శక్తియైయున్నది. మానవులు అణువులో కనుగొనిన శక్తి కాదది, లేదా ఆధునిక మానవుడు కనుగొనిన ఎలక్ట్రానిక్ శక్తి కూడా కాదది. సువార్త దేవుని యొక్క శక్తియై ఉన్నది. అంధకారములో యున్న వానిని వెలుగులోనికి నడిపించే శక్తి సువార్తలో యున్నది (రోమా 1:16).

సువార్త వలన దేవుని కుమారులు జనింపజేయబడుదురు. విత్తువాని ఉపమానము యొక్క భావాన్ని చెబుతు విత్తువాడు దేవుని వాక్యాన్ని విత్తునని, విత్తనము దేవుని వాక్యమని వివరించారు (మార్కు 4:14; లూకా 8:11). పౌలు కొరింథీయులకు వ్రాస్తూ "క్రీస్తుయేసు నందు సువార్త ద్వారా నేను మిమ్మును కంటిని" యని చెప్పాడు (I కొరింథీ 4:15).

సువార్త నిత్య సువార్తయై యున్నది. "ఆకాశమును, భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రము గతింపవు" అని క్రీస్తు చెప్పారు (మత్తయి 24:35). శతాబ్దముల తరబడి క్రీస్తు యొక్క సువార్తను కోట్లాది ప్రజలు అంగీకరించుచునేయున్నారు.

తన దాసుడైన పేతురు ద్వారా దేవుడిట్లనుచున్నారు "సర్వ శరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డిపువ్వు వలెయున్నది; గడ్డి ఎండును దాని పువ్వు రాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును" (I పేతురు 1:25).

**- డాల్టన్ కీ**



# క్రీస్తు బోధనలో నిలిచియుందము

# (Let us abide in the Doctrine of Christ)

***- G.F. Raines***

యేసుక్రీస్తు, ఆయన సంఘము ఘనపరచబడవలెననియు, మానవ కల్పిత సిద్ధాంతములకు బదులు క్రీస్తు యొక్క సువార్త అభివృద్ధి జెందవలె ననియు నా హృదయాభిలాషయు దేవునికి నేను చేయు ప్రార్థనయునై యున్నది. క్రీస్తు సంఘమును గాక మతశాఖలను, వాక్య సత్యమును గాక మానవ విశ్వాస ప్రమాణ పుస్తకములను హెచ్చించే కొలది క్రైస్తవ లోకము విపరీతముగా విభజింపబడి యుండును.

"హృదయాన్ని మార్చి, మనస్సాక్షిని శుద్ధి చేసి, ఆత్మను రక్షించే ఏకైక వర్తమానము క్రొత్త నిబంధన క్రైస్తవ్యము మాత్రమే. దానిని పవిత్రముగా, సూక్ష్మంగా బోధించాలి. క్రైస్తవులు బైబిలు మాట్లాడుచోట మాట్లాడాలి. బైబిలు మౌనియైన చోట మౌనియై యుండాలి. యెహోవా ... మీకాజ్ఞాపించిన మాటతో దేనిని కలుపకూడదు, దానిలో నుండి యేమీ తీసివేయకూడదని" ఇశ్రాయేలీ యుల కాజ్ఞాపింపబడెను (ద్వితీ 4:2).

పౌలు ఇట్లనుచున్నాడు "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమో 3:16-17).

రక్షింపబడుట కేమి చేయాలో నీవు తెలిసికొనగోరుచున్నయెడల మీ బైబిలులో దిగువ లేఖన భాగములను చదువండి: మార్కు 16:16; యోహాను 3:5; అపొ.కా. 2:38; 8:26-40; 2 పేతురు 1:5-11.

యేసు ఇట్లు చెప్పెను : "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు. నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును. ఏలయనగా నా అంతట నేనే మాటలాడలేదు, నేను ఏమనవలెనో యేమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞ ఇచ్చియున్నాడు, మరియు ఆయన ఆజ్ఞ నిత్యజీవమని నేనెరుగుదును గనుక నేను చెప్పు సంగతులను తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాను" (యోహా 12:48-50).

**- జి.యఫ్. రెయిన్స్**

# వాక్యమును ప్రకటించుట
## (Preaching the Word)

***- Hans I. Dedercheck***

సువార్తను వ్యాపింపజేయుటకు క్రైస్తవులు తమ సమయాన్ని వెచ్చించాలనేది దేవుని చిత్తము (మత్త 28:18-20). మన అనేక దైనందిన చర్యల మధ్య క్రీస్తు శుభవార్తను ప్రోత్సహించాలి (రోమా 12:7-8; 13:11). సమయాన్ని సద్వినియోగం చేయాలని పౌలు వక్కాణించుచున్నాడు (కొలస్స 4:5).

దేవుని వాక్యము నూతన జీవము నిచ్చును. మొదటి శతాబ్దపు సామాన్య క్రైస్తవులు సంచారము చేయుచూ రోమా సామ్రాజ్యమంతటికీ క్రొత్త నిబంధన క్రైస్తవ్యాన్ని ఉపదేశించారు. నేటి క్రైస్తవులు కూడ అట్లే చేసిన యెడల ఊహించనంత ఫలితములు లభించును. పాపము శపించును. గాని క్రీస్తు మానవులను పాపశాపము నుండి మరణము నుండి స్వాతంత్ర్యము నిచ్చును. మానవులను రక్షించే విధానము ఇదొక్కటియే. దేవుని వాక్యము వినుట వలన క్రీస్తులో విశ్వాసము కలుగును (రోమా10:14). వాక్యము వినుట వలన క్రీస్తులో విశ్వాసము కలుగును (రోమా 10:17; మార్కు 16:15-16).

సువార్త సంపూర్ణముగా ప్రకటింపబడాలి (అపో.కా. 20:26-27). దానికేమియు కలుపకూడదు, దాని నుండి యేమియు తీసివేయరాదు (ప్రకట 22:18-19). అనేకులు రకరకాల సువార్తలు బోధించిరి. ఒకే ఒక్క సత్య సువార్తయున్నది (గలతీ 1:6-9).

క్రైస్తవుడు ప్రకటించే వర్తమానము దేవుని మహిమ పరచునట్టిదై యుండాలి. ఎవరికీ నొప్పి కలిగించకుండా, రాజీ పడుతూ చెప్పే వర్తమానము కాదది. ప్రజలను మభ్యపరచి ఆయా గుడులను నింపేయవచ్చును గాని వారు దేవుని నిత్య రాజ్యమును నింపలేరు. క్రైస్తవులు ప్రేమను గూర్చి, ఆత్మనిగ్రహమును గూర్చి రాబోవు తీర్పును గూర్చి బోధించుదురు. నిష్పక్షపాతముగ బోధింతురు (కొలస్స 3:23, I థెస్స 5:6-11). ప్రేమతో సత్య వాక్యమును ఆయన షరతులను బట్టియే ప్రకటించుదురు.

సంపూర్ణ సువార్తను బోధించుటకు క్రైస్తవులు పరిశుద్ధ లేఖనములను వినియోగించాలి. దేవుని వాక్యము దైవజనుని ప్రతి సత్కార్యము చేయుటకు సన్నద్ధునిగా చేయును (2 తిమో 3:

11-17). సంపూర్ణ సువార్తయే మానవుని జీవముకు భక్తికి కావలసిన వన్నీ దయ చేయును (2 పేతురు 1:3). అబద్ధ బోధకులు చెప్పు పాక్షిక సువార్త సువార్తే కాదు. ఏలయనగా అది నాశనమునకు నడిపించును.

క్రైస్తవులు సువార్త ప్రకటించుచుండగా వారు క్రైస్తవ జీవితాన్ని జీవించాలి. దేవునికి విధేయత చూపించుట కొరకు సువార్త బోధించాలి. మనుష్యులను సంతోషపెట్టుట కొరకు ఎన్నడు సువార్త చాటరాదు; లేఖనముల యధికారము చొప్పున ప్రేమ కలిగి సత్యమును ప్రకటించాలి. ఈ లోకాశలు సువార్త వలన కలుగు ఆత్మీయ జీవితాన్ని నాశనం చేస్తాయి. "అంత్యదినములలో అపాయ కరమైన కాలములు వచ్చునని తెలిసి కొనుము. ఏలాగనగా మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షలు బింకము లాడువారు, అహంకారులు, దూషకులు, తల్లిదండ్రుల కవిధేయులు కృతజ్ఞత లేనివారు అపవిత్రులు, అనురాగ రహితులు..... (2 తిమో 3:1-5). "జనులు హితబోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని కల్పనా కథల వైపు తిరుగుదురు" (2 తిమో 4:3-4). మనం క్రీస్తు సువార్తను ప్రకటించాలి లేని యెడల ఆయనకు విరోధముగా పనిచేయువారమగుదుము.

– హేన్స్ డెడర్‌షక్

## మంచి సలహా

## Good Advice

హానోకు వలె నడువుము
హేబెలు వలె ఆరాధించుము
నెహెమ్యా వలె పని చేయుము
యిర్మియా వలె విలాపించుము
యోబు వలె విధేయుడవగుము
మోషే వలె నడిపించుము
దానియేలు వలె ప్రార్థించుము
పౌలు వలె జయించుము
**క్రీస్తు వలె జీవించుము !!**

# సువార్తతో వెళ్లు
# (Go with the Gospel)

***- Max Patterson***

ఈ లోకం దేవుని పొలము. అందువలన ప్రతి చోట సువార్త బోధింపబడాలి. బైబిలులో స్వదేశ పని, విదేశ పని అంటూ యేమీ లేదు.

గొప్ప మిషనరీలుగా కనబడుచున్న యిద్దరు వ్యక్తులు వివిధ రీతులుగా పని చేసారు. యేసు ప్రభువు తన స్వదేశము లోనే యుండి పని చేసారు. ఆయన 140 మైళ్లు పొడవు 40 మైళ్ల వెడల్పు యున్న విస్తీర్ణంలోనే పని చేసారు. అపొ.పౌలు టర్కీ, గ్రీసు దేశములలోను, అనేక దేశములలోను పయనించి సువార్త చాటాడు. మొదటి శతాబ్దములో పని చేసిన పౌలు, యితరులు కూడ సువార్త ప్రకటించుటకు మంచి ఉద్దేశ్యమును కలిగియుండిరి (రోమా 1:14-16). సువార్త బోధించాలనే ఆసక్తి బోధకులకే కాదు, సంఘమంతటికీ యుండాలి.

సువార్త బోధించాలనే నిశ్చయత, ఆసక్తి లేకపోవడం వలన దేవుని పని ప్రతిచోట కుంటుబడుచున్నది. ప్రజలకు కావలసినంత ఉత్సాహము లేకున్నది. ప్రపంచంలో యున్న అతి శ్రేష్ఠమైన పనికి సామాన్య సభ్యుడు తన ఆదాయంలో మూడవ వంతు మాత్రమే దేవునికి సమర్పించుచున్నాడు.

ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు బైబిలు ఒక మిషనరీ గ్రంథముగా యున్నది. పాత క్రొత్త నిబంధనలలో మనకు కనబడుచున్న గొప్ప వ్యక్తులు బోధకులే, దేవుని పనివారే. సువార్తకుడు లేకుండా ప్రజలు వాక్యమును వినలేరు గనుక సువార్తకుని పని చాల ప్రాముఖ్యము.

ఆసక్తి స్థావరం బైబిలు. ఈ లోక చరిత్ర అంతా మానవులు తమ పాపముల నుండి మారుమనస్సు పొంది దేవుని వైపు తిరిగే చరిత్రయై యున్నది.

"మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించుడి" యని యేసు ఆజ్ఞాపించినందున మనం సువార్త ప్రకటించాలి (మార్కు 16:15). అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవు చున్నందునను, పాపము వలన వచ్చు జీతము మరణమైనందువలనను ప్రతి వానికి సువార్త అవుసరం (రోమా 3:23; 6:23). నిత్య నాశనము నుండి మనుష్యులను రక్షించునది సువార్త మాత్రమే (రోమా1:16; 2 థెస్స 1:7-9).

**- మేక్స్ పేటర్సన్**

# పెద్ద పేరు
# (A Big Name)

***- John Gipson***

వాల్టర్ పేపికె అనునతడు అట్టపెట్టెలు తయారుచేసే కంపెనీ ఆరంభించినప్పుడు దానికి "కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ అమెరికా" అని పేరు పెట్టాడు; అయితే అతని లాయరు అది ఇంత చిన్న కంపెనీకి పెద్ద పేరు అని అభ్యంతరం చెప్పాడు గాని పేపికెగారు "మనం ఆ పేరు పెట్టుకొని దానిలోనికి ఎదుగుదము" అని చెప్పాడు.

మన యెదుట నున్న పని అదియే. మనం ఒక క్రొత్త పేరు ధరించుకొన్నాము, అది క్రీస్తు పేరు. గనుక మనం ఆ నామములోనికి ఎదగాలి.

యెషయా 62:2లో ఒక చక్కటి వాగ్దానము చేయబడియున్నది : "యెహోవా నియమింపబోవు క్రొత్త పేరు నీకు పెట్టబడును''. దీనిని గూర్చి ఆలోచించుము. ఒక క్రొత్త పేరు! దేవుని వలన ఇయ్యబడిన నామము!! ఆ వాగ్దానము యొక్క నెరవేర్పును అపొ.కా. 11:26లో మనం చూడగలము : ''మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి".

క్రైస్తవుడను పేరుతోనే మనం దేవుని ఘనపరచాలి. "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను" (I పేతురు 4:16). ఆ పేరు చాల పెద్దదని మనకు తెలుసు. మనం క్రమముగా ఆ నామము లోనికి ఎదుగుచున్న ముడిపదార్థమై యున్నాము. మనము క్రీస్తు యొక్క సారూప్యములోనికి ఎదగాలని బైబిలు గ్రంథము తరుచు మనకు జ్ఞాపకం చేయుచున్నది. "ప్రేమ గలిగి సత్యము చెప్పుచు క్రీస్తు వలె యుండుటకు మన మన్ని విషయములలోను ఎదుగుదము" (ఎఫెసీ 4:15).

మనము పెరుగుచున్నామా? నాలో యితరులు క్రీస్తును చూడగలుగుచున్నారా? వారు నన్ను కలసినప్పుడు నాలో ఏమైన మంచి తలంపులను కనుగొనగలరా? నా చుట్టు యుండు వారి యొక్క యోగక్షేమములను నేను చూడగల్గుచున్నానా! నిష్పక్షపాతముగా అందరినీ నేను ప్రేమించగలుగుచున్నానా? నేను యితరుల యెడల జాలి, కనికరము చూపగలుగుచున్నానా? స్వార్థము నుండి నిస్వార్థపరునిగా ఎదుగు టకు ఇష్టపడుచున్నానా? ఆపదలలో యున్న వారిని ఆదుకోగలుగుచున్నానా? క్రీస్తు నామమునకు తగినట్టున్నానా? **- జాన్ గిప్సన్**

# 119వ దావీదు కీర్తన

## (Psalm 119)

*- Cecil May Jr.*



బైబిలులో 119వ కీర్తన చాల పొడవైన కీర్తన. బైబిలు అంతటిలో అది అతి పెద్ద అధ్యాయము కూడాను. ఆదిమ హెబ్రీ భాషలో యున్న 22 అక్షర క్రమమును బట్టి ప్రతి 8 వచనములు వ్రాయబడియున్నవి. అనగా మొదటి 8 వచనములలోని ప్రతి వచనము హెబ్రీ భాషలోని మొదటి అక్షరముతో ఆరంభ మగును. అట్లే తదుపరి 8 వచనములు రెండవ అక్షరముతోను మిగతా అన్ని వచనములు మిగతా అక్షరములతోను వ్రాయబడినవి. యిది ఒక ఆశ్చర్యకరమైన సాహిత్యం. అంతే కాకుండా దానిలోని 176 వచనములలోను ధర్మశాస్త్రము, శాసనములు, మార్గములు, కట్టడలు, ఆజ్ఞలు, నియమములు మొ॥గు పదములు కనబడును.

**దేవుని వాక్యము మనకు సంతోషము, హర్ష కారణము :** "నీ శాసనములను బట్టి నేను సంతోషించుచున్నాను" (14వ). "నీ కట్టడలను బట్టి నేను హర్షించెదను, నీ వాక్యమును నేను మరువకయుందును"

(18వ). "నీ శాసనములు నాకు సంతోషకరములు, అవి నాకు ఆలోచన కర్తలై యున్నవి" (24వ). "వేల కొలది వెండి బంగారు నాణెముల కంటె నీవిచ్చిన ధర్మశాస్త్రము నాకు మేలు" (72వ). "నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను" (97వ).

**దేవుని వాక్యము పాపము నుండి మనలను కాపాడును :** "యౌవనస్థులు దేనిని బట్టి తమ నడత శుద్ధిపరచు కొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?" (9వ). "నీ యెదుట నేను పాపము చేయ కుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొనియున్నాను" (11వ).

**దేవుని వాక్యము నిత్యమైనది, స్థిరమైనది :** "యెహోవా నీ వాక్యము ఆకాశమందు నిత్యము నిలకడగా నున్నది" (89వ). "నీ నీతి శాశ్వతమైనది. నీ ధర్మశాస్త్రము కేవలము సత్యము" (142వ). "నీ శాసనములు శాశ్వతమైన నీతి గలవి. నేను బ్రదుకునట్లు నాకు తెలివి దయ చేయుము" (144వ). "నీ వాక్య సారాంశము సత్యము. నీవు నియమించిన న్యాయవిధులన్నియు నిత్యము నిలుచును" (160వ).

**దేవుని వాక్యము శ్రమలలో మనకు సహాయము చేయును :** "నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది" (50వ). "శ్రమ కలుగక మునుపు నేను త్రోవ విడిచితిని, ఇప్పుడు నీ వాక్యము ననుసరించి నడుచుకొనుచున్నాను" (67వ).

**దేవుని వాక్యము తప్పు మార్గము నుండి మనలను కాపాడును :** "నీ ఉపదేశము వలన నాకు వివేకము కలిగెను. తప్పు మార్గములన్నియు నాకసహ్యము లాయెను" (104వ). "నీ ఉపదేశములన్నియు యదార్థములని నేను వాటిని మన్నించుచున్నాను. అబద్ధ మార్గములన్నియు నాకసహ్యములు" (124వ).


**దేవుని వాక్యము మన సహవాసమును నిర్వచించును :** "నీ యందు భయభక్తులు గలవారందరికిని, నీ ఉపదేశముల నను సరించు వారందరికిని నేను చెలికాడను" (63వ). "నీ యందు భయ భక్తులుగల వారును, నీ శాసనములను తెలిసికొనిన వారును నా పక్షమున నుందురుగాక" (79వ).

**దేవుని వాక్యము మనలను క్షేమముగా నడిపించును :** "నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునైయున్నది" (105వ). "నీ ధర్మశాస్త్రమును ప్రేమించువారికి ఎంతో నెమ్మది కలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియు లేదు" (165వ).

**– సీసెల్ మే జూ॥**

# క్రైస్తవుడను పేరును బట్టి ఏకమవుదము
# (Let us Unite under the Name Christian)

*- H to H*



హెన్రీ వార్డ్ బీచర్ అనునతడు ప్రభు రాత్రి భోజన సందర్భములో "పరలోక భాషలో మిమ్ములనందరినీ క్రైస్తవులు అని పిలుచుచున్నాను" అన్నాడు.

క్రీ॥శ॥ 1517లో జాన్ ఎక్‌తో మార్టిన్ లూథర్ వాదించుచు ఇట్లు చెప్పాడు : "మీరు దయచేసి నా పేరును ఒక ప్రక్కన పెట్టండి. మిమ్మును క్రైస్తవులనే పిలువబడండి గాని లూథరున్లని కాదు. లూథరు ఎవడు? నా బోధనాది కాదు. నేను ఎవని కొరకును సిలువ వేయబడలేదు. అపొ.పౌలు ఎవడైనను నేను పౌలువాడను లేక పేతురు వాడనని పిలువబడుట ఖండించెను. అట్లు గాక క్రైస్తవుడని మాత్రమే పిలిచెను.

పురుగు వంటి వాడనైన నేను నా పేరును దేవుని బిడ్డలకు పెట్టుటకు ఎట్లు సమ్మతింతును? దానినెట్లు సమర్థింతును? గనుక నా మిత్రులారా, పార్టీ పేరులను, మనుష్యుల పేరులను విసర్జించుడి, వాటన్నిటిని త్రోసిపుచ్చుడి. అందరము క్రైస్తవులమని మాత్రమే పిలువబడదాము. మన బోధ ఆయన నుండి కలుగుచున్నది గనుక ఆయన నామముననే పిలువబడదాము" (Stock, The Life of Luther, Page 289).

మెథడిస్టు సంఘమును స్థాపించిన జాన్ వెస్లీ అనునతడు క్రొత్త నిబంధన మీద తన వ్యాఖ్యాన పుస్తక పరిచయములో "క్రైస్తవులను విభజించుచున్న శాఖల పేర్లు, లేఖన వ్యతిరేక పదములు మరచిపోవుట మంచిది. తద్వారా మనందరము యేసుప్రభువు యొక్క దీన శిష్యుల వలె ఆయన యెదుట కూర్చొనుటకు అంగీకరించి ఆయన వాక్యమును

వినుచు, ఆయన ఆత్మనను కరించుచు మన జీవితాలను ఆయన జీవితములోనికి మార్చుకొందుము గాక" (1754, పేజీ 5) అని చెప్పాడు.

షికాగోలో ఎపిస్కో పేలియన్ సంఘ బిషప్పు ఏండర్సన్ అనునతడు ఇట్లు చెప్పాడు : "దేవుడు కేథలిక్కులను, ప్రొటెస్టాంటులను ఎన్నడు చేయలేదు. ఎపిస్కో పేలియన్లను, ప్రెస్బిటేరియన్లను, లూథరులను, బాప్టిస్టులను ఎన్నడు చేయలేదు. అట్టి పేర్లు పెట్టుకొనిన మరింకెవరినీ ఆయన చేయలేదు. ఆయన క్రైస్తవులను మాత్రమే చేసాడు. అంతకు మించిన ప్రీతికరమైన నామము ఇంకొకటి యేమీ లేదు".

అత్యంత ప్రసిద్ధి గాంచిన బాప్టిస్టు బోధకుడగు చార్ల్స్ స్పర్జన్ అనునతడిట్లు చెప్పాడు : "బాప్టిస్టు అను నామమును గూర్చి యిది చెబుతాను, అది నశించును గాక. క్రైస్తవుడను పేరు నిత్యము నిలుచును గాక. బాప్టిస్టు వాడనేవాడు ఎవడు లేని దినము కొరకు నేను సంతోషముతో ఎదురు చూచుచుందును. వారందరు త్వరలో ఇక లేకపోవుదురని నా నిరీక్షణ. బాప్టిస్టు అనే పేరు త్వరలో నశించును గాక. గాని క్రీస్తునామము నిత్యము నిలుచును గాక"! (Spurgeon's Memorial Library Vol-1, Page 168).

బాప్టిస్టు సంఘము యొక్క జనరల్ కన్వెన్షన్‌లో పి.యస్. హెన్‌సన్ అనునతడిట్లు చెప్పాడు : "బాప్టిస్టు అను పేరును మా శత్రువులు మాకు ఆపాదించినా అది మాత్రము నిలిచిపోయినది. అందువలన విచారించుచున్నాను. అయినను ఒకానొక దినమందు క్రైస్తవుడు అను పేరుకు తిరిగి వెళ్లుదుమనే నిరీక్షణ యున్నది".

మెథడిస్టు సంఘ వ్యాఖ్యానకర్తయగు ఆల్బర్ట్ బార్న్సు అనునతడిట్లు చెప్పాడు: "ఈ విభజనలన్నియు పరిశుద్ధమైన క్రైస్తవ నామములోనికి కలిసిపోవలెను".

అపో.పౌలు ఇట్లు చెప్పాడు : "మీలో ఒకడు నేను పౌలువాడను, ఒకడు నేను అపొల్లోవాడను, మరియొకడు నేను కేఫా వాడను, ఇంకొకడు నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము. క్రీస్తు విభజింపబడియున్నాడా? పౌలు మీ కొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొంది తిరా?" (I కొరింథీ 1:12-13).

లూకా, "అంతియొకయలో శిష్యులు మొట్టమొదట క్రైస్తవులనబడిరియని" వ్రాసాడు (అపొ.కా. 11:26).

"ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచ వలెను" అని వ్రాసాడు (I పేతురు 4:16).

మతశాఖల పేర్లు విభజిస్తాయి. క్రీస్తు, క్రైస్తవుడు అను నామము ఏకము చేస్తాయి.

– హెచ్ టు హెచ్

# ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము?

# How Shall we escape if we neglect so great Salvation

***-Leroy Brownlow***

*"ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? (హెబ్రీ 2:3).*

**దేవుని వాక్యమును విని విడిచి పెట్టకూడదని మనకు హెచ్చరిక చేయబడినది:**

"కావున మనము వినిన సంగతులను విడిచి పెట్టికొట్టుకొని పోకుండునట్లు వాటియందు మరి విశేష జాగ్రత్త కలిగియుండవలెను" (హెబ్రీ 2:1). మనము వినిన సంగతులు మన మనస్సులో నుంచుకోవాలిగాని కొట్టుకొని పోనీయకూడదు. ప్రతిచోట ప్రతి సందర్భములో దేవుని వాక్యమును గట్టిగా పట్టుకొనియుండాలి. కొట్టుకొనిపోనీయ కూడదు. దేవుని రాజ్యమును వెదకుటే మానవుని ప్రాధమిక విధి (మత్తయి 6:33; ప్రసంగి 12:13). క్రీస్తును సంపాదించుకొనుటకు మనం సమస్తాన్ని నష్టముగా ఎంచుకోవాలి. (ఫిలిప్పీ 3:7-8).

దేవుని వాక్యమును విడిచిపెట్టుటకు గల కారణములు అనేక స్థావరముల నుండి వచ్చును: గ్రహింపకపోవడం ఒక కారణం (మత్త 13:19); ఐహిక విచారములు మరొక కారణం. భూమి కొనుగోలు ఎడ్లు కొనుగోలు, పెండ్లాడుట మొదలగునవి (లూకా 14:16-20); ధన భోగములు (మత్త 13:22; I తిమో 6:9-10), శ్రమలు లేక శోధనలు (మత్త 13:20-21), దురభిమానము (మత్త 13:15); ఈ లోకాశలు, వాటి ప్రేమ (I యోహా 2:15-17), సుఖ భోగములు (2 తిమో 3:4;I తిమో 5:6); మనుష్యులను సంతోషపెట్ట వలెననే కోరిక (గలతీ 1:10); మరియు సత్యము యెడల ప్రేమ లేకపోవుట మొదలగునవి (2 థెస్స 2:10-12).

**నిర్లక్ష్యము వలన కలుగు ప్రమాదముల హెచ్చరికలో రెండు సత్యములు:**

1. దేవదూతల ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడి యున్నది. అది అటుయిటు కొట్టుకొని పోవునది కాదు. స్థిరముగా యుండేది. అది ఖచ్చితం.

2. ప్రతి అతిక్రమమును, అవిధేయతయు న్యాయమైన ప్రతి ఫలము పొందియున్నది. అతిక్రమము అనగా



హద్దుదాటి వెళ్లుట, క్రియాజనక పాపము (I యోహాను 3:4), అవిధేయత అనగా ఆజ్ఞాపింపబడిన దానికి లోబడకుండుట, అశ్రద్ధ వలన పాపము (యాకోబు 4:17). ఈ రెండు రకాల పాపములకు న్యాయమైన ప్రతిఫలము దొరికింది. న్యాయపరంగా వారు శిక్షింపబడ్డారు. "దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక పాతాళలోకమందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను. మరియు ఆయన పూర్వకాలమందున్న లోకమును విడిచిపెట్టక భక్తిహీనుల సమూహము మీదికి జల ప్రళయమును రప్పించినప్పుడు, నీతిని ప్రకటించిన నోవహును మరి యేడుగురిని కాపాడెను. మరియు ఆయన సొదొను, గొమొఱ్ఱాలను పట్టణములను భస్మము చేసి, ముందుకు భక్తిహీనులగువారికి వాటిని దృష్టాంతము లుగా నుంచెను" (2 పేతురు 2:4-6). గనుక మనకనుగ్రహించిన రక్షణను నిర్లక్ష్యము చేస్తు, శిక్షను తప్పించుకొందుమని మనం భావించరాదు.

**ఈ రక్షణ గొప్పదైనను, మానవుడు వింటేనే గాని అది అతనికి లభించదు: (హెబ్రీ 2:3)**

ఆశీర్వాదములననుభవించాలంటే వాటిని మనం సొంతము చేసికోవాలి. గ్రంథము మంచిదే కావచ్చునుగాని ఏమైనా మేలు పొందాలంటే దాన్ని మనం చదువాలి. సూర్యుని వెలుగు చీకటిని దూరపరుస్తోంది. దాన్ని చూడాలంటే మన కళ్లు తెరవాలి. తోటలో కూరగాయలు మంచివే, గాని వాటిని తింటేనే గాని మనకు బలం రాదు. రోగానికి మందు బిళ్లలు మంచివే, గాని వాటిని మ్రింగితేనే రోగం నయమవుతాది.

క్రైస్తవ్యములో యున్న సత్యములు కూడ అంతే, అవి క్రీస్తునుండి కలిగాయి, స్థిరపరచబడ్డాయి (హెబ్రీ 2:3). గాని వాటిని మనం నిర్లక్ష్యం చేస్తే అవి రక్షించవు. వాక్యము నిచ్చుటలో క్రీస్తు తన వంతు నెరవేర్చారు, దానికి లోబడుచు, మానవుడు తన వంతు నెరవేర్చాలి (హెబ్రీ 5:8-9).

**రక్షణను నిర్లక్ష్యము చేయువారు తప్పించుకొనలేరు:**

ఘోరనేరస్థులు మాత్రమే శిక్షింప

బడుటయేగాక రక్షణను నిర్లక్ష్యము చేసిన వారందరు శిక్షింపబడుదురు. దొంగలు దోపిడీదారులు, నరహంతకులు, వ్యభిచారులు మాత్రమేగాదు, రక్షణను నిర్లక్ష్యము చేసిన వారందరు శిక్ష పాలగుదురు. నిర్లక్ష్యము మాత్రవే మానవుని నాశనం చేయును. రోగియైన వాడు ఔషధమును సేవించుటకు నిర్లక్ష్యము చేస్తే మరణిస్తాడు. పాప విరుగుడును నిర్లక్ష్యము చేస్తే నిత్య మరణము తప్పదు.

భౌతికంగా విలువైన ప్రతి దానిని నిర్లక్ష్యము నాశనం చేస్తాది. అది పళ్లను నాశనం చేస్తాది, ఆరోగ్యాన్ని కూల దోస్తాది, స్నేహములను విడగొడ్తాది, మంచిపొలాన్ని బీడుభూమిగా చేస్తాది, వ్యాపారాన్ని కూలగొడ్తాది, అందమైన యిల్లు పాడు చేస్తాది.

**నిర్లక్ష్యము తీర్పుదినాన్న అనేకులను నాశనం చేస్తాది:**

1. నిర్లక్ష్యము వహించిన వాడు యిసుక మీద తన యిల్లు కట్టుకొనును (మత్త 7:24-27).

2. సువార్తకు అవిధేయులైన వారి గతి యేమవును? అని పేతురు ప్రశ్నించు చున్నాడు (I పేతురు 4:17). 2 థెస్స 1:7-9లో దాని జవాబున్నది: "ప్రభువైన యేసు తన ప్రభావమును కనపరచు దూతలతో కూడ పరలోకమునుండి అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగని వారికిని మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయును".

3) ఒకే తలాంతును పొందినవాడు నిర్లక్ష్యము వలన శపించబడ్డాడు (మత్త 25:41-46).

**క్రైస్తవుడు తన పిలుపును, ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు జాగ్రత్తపడాలి (2 పేతురు 1:10).**

1. అతడు తన స్వంత రక్షణను కొనసాగించు కొనాలి (ఫిలిప్పీ 2:12). అతడు గురియొద్దకే పరుగిడాలి (ఫిలిప్పీ 3:13-14). మంచి నిర్ణయాలుగైకొంటేనే చాలదు. కృషి చేయాలి.

2. అపొస్తలులు గైకొనిన నిర్ణయాలను గూర్చి మనం పెద్ద చదువముగాని వారి క్రియలను గూర్చి ఎక్కువ చదువుతాము.

3. ఫేలిక్సువలె అనేకులు మరొక తరుణము కొరకు కనిపెడ్తారు (అపొ. కా. 24:24-25). అది ఎన్నడు రాదు. ఇదిగో ఇదియే రక్షణ దినము, ఇదియే అనుకూల సమయము. "నేడు మీరు ఆయన మాట వినిన యెడల మీ హృదయములను కఠిన పరచుకొనకుడి" (హెబ్రీ 4:7).

**-లీరోయ్ బ్రౌనో**

# THEY BURNED TRUTH

They burned Truth in the marketplace,
And thought their work complete;
But next day, with a smiling face,
They met it on the street.

They threw it in a dungeon damp,
And thought it was no more;
But lo, it walked with lighted lamp
Among them as before.

They scorned and ostracized it.
And ordered it to depart;
But still it dwelt in all the land
And challenged every heart.

-Author Unknown

*"The word of the Lord endureth for ever,"*
1 PETER 1;25

# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

**Telugu** : Subhavartha Channel Sunday 6.00 p.m
MAHA NEWS Channel every Friday 6.30 a.m
Aradhana Channel every Saturday 6:30 a.m.
Kanthi Channel : Everyday at 6:30 a.m. & 3:30 p.m.
YouTube & Facebook : 24 hrs. daily
click on: Satyavani Church of Christ
Speakers : Ricky, Ronnie & Joshua Gootam

**Hindi** : Shubhasandesh Channel Sunday & Tuesday 7.00-7.30 pm
Every Friday night 8:00 to 8:30 p.m.
Speakers : Francis, Vinay, & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

**Malayalam**: Jai Hind Channel Saturday 6.00-6.30 a.m
Speaker : P.K. Varghese

**Tamil** : Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6.45 - 7.00 p.m.
Holy Cross T.V. Sunday 6.30-6.45 a.m (Only in Puducherry)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m (in Tirunelveli Dist)
Speakers : Philemon & Kingsley

Tamilan T.V. Monday 7.00 - 7.15 a.m
Thursday 9.30 - 10 p.m.
Saturday 7.15 - 7.30 a.m.
Speaker : Rajanayagam

Tamilan T.V. Monday 6.00 - 6.15 a.m.
Saturday 6.15 - 6.30 p.m.
Speaker : Arjunan

**TAMIL RADIO PROGRAMS FROM SRI LANKA RADIO**
Sunday to Wednesday 5.30 - 5.45 p.m.
Speakers : Douglas & P.R. Swamy
Saturday 5.30 - 5.45 p.m., speakers : Arjunan

Please write to these addresses for
Bible correspondence courses, Magzines,
and other Christian Literature in your language.

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**